



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 171 శనివారం 14 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్









## సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికే సేవా తీర్థ్, కర్తవ్య భవన్
- సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదు
- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## 2026 నాటికి రెవెన్యూ రికార్డుల

# ప్రక్షాళన



**దేవాలయాల పవిత్రతను కాపాడతామని స్పష్టీకరణ**

**నాలాగే ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు... ప్రజలు అన్నీ గమనించి తీర్పు ఇచ్చారు**

**గత పాలనలో భూ వివాదాలపైనే ఎక్కువ ఫిర్యాదులు అందాయన్న సీఎం**

**తిరుపతి లడ్డూ వివాదంలోకి హెరిటేజ్‌ను లాగి బ్రాండ్ దెబ్బతీశారని ఆగ్రహం**

**ప్రత్యర్థిని ఆర్థికంగా దెబ్బతీయడమే ఫ్యాక్షనిస్టుల లక్ష్యమని వ్యాఖ్యలు**

**అమరావతి, ప్రత్యేక ప్రతినిధి**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయి-ిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, పాలకులు అసెంబ్లీలో తనను అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే 2019-24 మధ్య ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రజలు అన్నింటినీ గమనించి సరైన సమయంలో తీర్పు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి రాగానే 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తుచేశారు. "మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాకు అందిన ఫిర్యాదుల్లో అత్యధికం భూ వివాదాలకు సంబంధించినవే. గత పాలకులు అడిగిన భూములు ఎవరైనా ఇవ్వకపోతే, వాటిని వెంటనే 22ఏ జాబితాలో పెట్టేసి వేధించారు. స్వయంగా చట్టాలు చేసిన ముఖ్యమంత్రే ఇలా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తాడేపల్లి ప్యాలస్ సమీపంలో హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం ఓ భూమి అడిగారు. అది ఇవ్వలేదని బలవంతంగా 22ఏలో చేర్చేశారు. రూ.33 లక్షలతో నిర్మాణం కోసం జీవో కూడా ఇచ్చేశారు. గత పాలకులు చేసిన పాపాలు కడగడానికే మాకు ఏడాది సమయం పట్టింది. మదనపల్లిలోని ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను తగులబెట్టడం వాళ్ల అరాచకాలకు నిదర్శనం. అందుకే, 2026 నాటికి ఈ రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి, ప్రతి ఒక్కరి భూమికి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయాలని నిర్ణయించాం. భూములే కాదు, ఇసుకను కూడా వదలకుండా - మిగతా3లో



## లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

- మళ్లీ మార్చి 9న ప్రారంభం
- వాయిదా పడిన పార్లమెంట్ ఉభయ సభలు
- మార్చి 9న మళ్లీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

## 'అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?

- విపక్షనేతపై నిశికాంత్ దూబే ఫైర్
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే
- రాహుల్‌ను తుక్డే తుక్డే గ్యాంగ్‌కు నాయకుడిగా అభివర్ణించిన ఎంపీ



# రైతులందరూ ధైర్యంగా ఉండండి

**మీ కోసం ప్రభుత్వం పని చేస్తుంది: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్న పవన్**

**వైఎస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ విధానాలతో రాష్ట్రం నష్టపోయిందన్న పవన్**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ విధానాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అందుకే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని ఆయన అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం అంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధికి అద్దం పట్టిందన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అన్నం పెట్టే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన విషయం గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం - మిగతా3లో





## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

- కానీ ఓటు మాత్రం మాకే వేయండి
- టీవీకే చీఫ్ విజయ్.. సేలం సభలో విజయ్ ఫైర్
- మహిళల భద్రత, శాంతిభద్రతలపై డీఎంకే ప్రభుత్వానికి సవాల్ టీవీకే అధికారంలోకి వస్తుందని స్పష్టం
- తమిళనాడులో అధికార మార్పు ఖాయం

# ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు



- వైసీపీ హయాంలో 4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు
- వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం
- వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్ గా మారింది
- శాసనమండలిలో వైసీపీని నిలదీసిన నిలదీసిన మంత్రి లోకేష్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్ గా మారిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలదీశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. విపక్ష నేత బొత్స - మిగతా3లో



## టిబెట్ చైనాదే

- 1954లోనే నెహ్రూ సర్కారు గుర్తించింది
- సీడీఎస్ అనిల్ చౌహాన్
- తొలుత టిబెట్, ఆ వెంటనే షిన్ జియాంగ్‌ను చైనా ఆక్రమించింది
- లద్దాఖ్, లేహ్ సరిహద్దుల్లో నెహ్రూ శాంతిని కోరుకున్నారు
- అందుకే పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు
- సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

## రూ.3.38 లక్షల కోట్ల నుంచి

# రూ.3.48 లక్షల కోట్లు

**నేడే రాష్ట్ర బడ్జెట్**

**ఆర్థిక సవాళ్ల మధ్య రేపు శాసనసభకు 2026-27 రాష్ట్ర బడ్జెట్**

**రూ.3.38 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్ల మధ్యే స్వరూపం**

**సంక్షేమం, అభివృద్ధి పనులకూ పెద్దపీటవేస్తూ రూపకల్పన**



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రం పునరుద్ధరణ నుంచి ప్రగతి వైపు అడుగులు వేస్తున్నప్పటికీ ఆర్థికంగా ఇంకా సుస్థిరం కావాల్సి ఉంది. పాత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాల నుంచి బయటపడి ఊపిరి పీల్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. రేపు ప్రశ్నోత్తరాలు, శూన్య గంట ముగిశాక ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 వార్షిక బడ్జెట్‌ను శాసనసభకు సమర్పించనున్నారు. బడ్జెట్ రూ.3.38 లక్షల కోట్ల నుంచి - మిగతా3లో

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదని, భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించిందన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ 1, 2 లను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసగించారు. "వికసిత్ భారత్ దిశగా మనం ముందుకెళ్తున్నాం. లక్ష్య సాధనలో బానిసత్వపు ఆనవాళ్ల నుంచి బయటపడాలి. ప్రాణాలు అర్పించిన సైనికులకు గతంలో స్మారక చిహ్నం లేదు. మేం వచ్చాక నేషనల్ వార్ మెమోరియల్, పోలీసు స్మారకం నిర్మించాం. రేస్ కోర్సు పేరును లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్చాం. ఈ కొత్త భవనాలు, మనదేశ గౌరవాన్ని మరింత పెంచుతాయి. దిల్లీలోని స్మారక భవనాలు దేశ ప్రజలకు ప్రేరణ కలిగించాలి. మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చాం. బానిసత్వం గుర్తుల నుంచి పూర్తిగా బయటకు రావాలి" అని మోదీ పేర్కొన్నారు. "ఈ భవనాలన్నీ బ్రిటిష్ ఇండియా హయాంలో కట్టారు. ఇవన్నీ చూస్తే బానిసత్వపు ఆనవాళ్లు గుర్తుకువస్తాయి. దేశానికి రాజధానిగా తొలుత కోల్‌కతా ఉండేది. కోల్‌కతాలో ఆందోళనలు పెరగడంతో సవాళ్లు ఎదుర్కొన్నారు. 1911లో బ్రిటిషర్లు రాజధానిని కోల్‌కతా నుంచి దిల్లీకి మార్చారు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలు పూర్తిగా బ్రిటిష్ డిజైన్ల మేరకు నిర్మించారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ మన స్వేచ్ఛ, స్వయంపాలనకు సంకేతం. ఈ భవనాలను జాతికి



అంకితం చేస్తున్నాం. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాల్లో స్థలాభావం ఉంది, వసతులు సరిగా లేవు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ దాదాపు వందేళ్లు పూర్తయిన భవనాలు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ మధ్య తిరిగేందుకు ఉద్యోగులకు ఎంతో ఖర్చయ్యేది. సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌తో ఉద్యోగులు, సిబ్బందికి దూరం వెళ్లాల్సిన భారం తగ్గింది. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలను మ్యూజియంగా మారుస్తాం." వికసిత్ భారత్-2047 అనేది కేవలం నినాదం కాదు!

మరోవైపు, పాతిక కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ పేర్కొన్నారు. అదేవిధంగా, వికసిత్ భారత్-2047 అనేది కేవలం నినాదం కాదని, అది భారతదేశ ప్రతిజ్ఞ అని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ 140 కోట్ల మంది ఆశలకు ప్రతిబింబమని మోదీ ఉద్ఘాటించారు. మరోవైపు మోదీ నినాదాలను కూడా మోదీ గుర్తు చేశారు. 'ఎవరిపని వాళ్లు నిజాయతీగా నిర్వహించడమే అసలైన సేవ' అని గాంధీజీ అన్నారని ప్రధాని గుర్తుచేశారు. మన సంకల్పం, బాధ్యతలు, విధులను భావితరాలు గుర్తుంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ చెప్పుకొచ్చారు. 'ప్రతి క్షణాన్ని తెలివిగా వాడుకుని ముందుకు దూసుకెళ్దాం రండి, వికసిత్ భారత్ సాధనలో ప్రజలంతా మాతో చేతులు కలపండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు. 100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేసిన మోదీ ఇదిలా ఉండగా, దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రారంభించిన మోదీ, 100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఇకనుంచి ఈ అత్యాధునిక వసతులున్న భవనం నుంచే ప్రధాని కార్యకలాపాలు కొనసాగించనున్నారు. సేవాతీర్థ్‌లో పీఎంవో కార్యలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి. సేవాతీర్థ్ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థం వచ్చేలా, నాగరికో దేవో భవ అనే వాక్యాన్ని రాశారు. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యవరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. సౌత్‌బ్లాక్ నుంచి స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారింది.

# టిబెట్ చైనాదే

టిబెట్ అంశంపై భారత ఆర్మీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక ప్రకటన చేశారు. టిబెట్‌ను చైనా దేశపు భాగంగా 1954లోనే నాటి నెహ్రూ సర్కారు గుర్తించిందని ఆయన వెల్లడించారు. భారత్, చైనాలు సుస్థిర సంబంధాలను కొనసాగించడానికి, ఇరు దేశాల నడుమ సహకార భావాన్ని పెంపొందించడానికి ఆనా డు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. ఈ అంశం ప్రస్తావన 1954లో కుదిరిన పంచశీల ఒప్పందంలోనూ ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు. భారత్‌లోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, చైనాలోని టిబెట్ మధ్యనున్న సరిహద్దు ప్రాంతాల(మిడిల్ సెక్టార్) చారిత్రక విశేషాలపై ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఉన్న లోక్ భవన్ వేదికగా భారత్ హిమాలయన్ స్ట్రాటజీ ఫోరమ్ శుక్రవారం సదస్సును నిర్వహించింది. ఇందులో సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలకోపన్యాసం ఇస్తూ ముఖ్య వివరాలను వెల్లడించారు.

**మెక్ మోహన్ రేఖ, ఆక్సాయ్ చిన్‌లలో అప్పటికే చైనా పాగా**

"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, బ్రిటీష్ వాళ్లు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో సరైన, నిర్దిష్ట దేశ సరిహద్దులను గుర్తించాల్సిన, నిర్ధారించాల్సిన బాధ్యత నాటి భారత ప్రభుత్వం భుజస్కంధాలపై పడింది. భారత్, టిబెట్ మధ్యనున్న మెక్ మోహన్ రేఖ అంశంపై మాట్లాడొచ్చని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు బాగా తెలుసు. లద్ధాఖ్ ఏరియాలోని వివాదాస్పద భూభాగం (ఆక్సాయ్ చిన్)పైనా హక్కు కావాలని అంతకుముందు భారత్ కోరింది. అయితే అప్పటికే ఈ రెండుచోట్లా చాలావరకు భూభాగాలు చైనా సైన్యం నియంత్రణలోకి వెళ్లిపోయాయి. బహుశా అందుకే 1954లో చైనాతో నెహ్రూ పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు" అని సీడీఎస్ జనరల్



అనిల్ చౌహాన్ తెలిపారు.

లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని నెహ్రూ కోరుకున్నారు

"1949 - 1951 మధ్యకాలంలో చైనా ఆర్మీ తొలుత టిబెట్ రాజధాని లాసాను ఆక్రమించుకుంది. అనంతరం లాసా నుంచి షిన్ జియాంగ్ ప్రావిన్స్‌లోకి ప్రవేశించి, దాన్ని కూడా అదుపులోకి తీసుకుంది. ప్రత్యేకించి షిన్ జియాంగ్ ప్రావిన్స్ భారత్‌లోని లేహ్, లద్ధాఖ్ ప్రాంతాల సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సున్నితమైన సరిహద్దు ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతను నాటి నెహ్రూ ప్రభుత్వం కోరుకోలేదు. ఇరుదేశాల సంబంధాలు సుస్థిరంగా ఉండాలని నెహ్రూ ఆశించారు. ప్రత్యేకించి లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని ఆయన కోరుకున్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో చైనాతో స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నాటి ప్రభుత్వం భావించింది. ఈనేపథ్యంలో 1954లోనే టిబెట్‌ను చైనా భూభాగంగా భారత్ గుర్తించింది. ఈమేరకు ఇరుదేశాలు పంచశీల ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతటితో చైనాతో ఒక సరిహద్దు వివాదం అధికారికంగా సమసిపోయిందని నెహ్రూ సర్కారు భావించింది. ఇక చైనాలోని టిబెట్, షిన్ జియాంగ్ సరిహద్దుల్లో ఉన్న లడఖ్ బార్డర్ వ్యవహారం మాత్రమే అధికారికంగా తేలాల్సి ఉందని అనుకుంది" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.

బార్డర్, ఫ్రాంటియర్ రెండూ వేర్వేరు

"దేశపు బార్డర్‌ను మ్యాప్‌లో ఒక నిర్దిష్ట రేఖ ద్వారా గుర్తిస్తారు. నేలపైనా ఈ సరిహద్దు రేఖ అదే విధంగా అమల్లో ఉంటుంది. కానీ ఫ్రాంటియర్ అనేది ఇందుకు భిన్నమైంది. ఫ్రాంటియర్ అంటే ఒక నిర్దిష్ట ఏరియా లేదా జోన్. ఇది కొంత ప్రాంతంలో విస్తరించి ఉంటుంది. బార్డర్ అనేది రెండు దేశాలను వేరు చేస్తుంది. బార్డర్లు అనేవి దేశాల రాజకీయ, చట్టపరమైన పరిమితులను నిర్ణయిస్తాయి. కానీ ఫ్రాంటియర్ అనేది రెండు దేశాల నాగరికతలను పరస్పరం కలిపే పాయింట్‌గా పనిచేస్తుంది. దేశాలు తవతమ రాజకీయ కారణాల ప్రాతిపదికన కూడా ఫ్రాంటియర్లను ఏర్పాటు చేయొచ్చు. బార్డర్లకు పకడ్బందీ భద్రత ఉంటుంది. కానీ ఫ్రాంటియర్లకు అంత భద్రత ఉండకపోవచ్చు. బార్డర్‌లపై ఇరుదేశాలు అధికారిక నిర్ణయాలకు వస్తాయి. దానిపై దస్తావేజులు ఉంటాయి. కానీ రెండు దేశాల నడుమ ఉండే ఫ్రాంటియర్ అనేది ఆచారాలు, సంప్రదాయాలు, వినియోగం ప్రాతిపదికన కొనసాగుతుంది" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వివరించారు.

**ఉత్తరాఖండ్ సరిహద్దు రాష్ట్రమని మర్చిపోతున్నాం**

"ఉత్తరాఖండ్ అనేది భారతదేశ సరిహద్దు రాష్ట్రాల్లో ఒకటి. లద్ధాఖ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లతో పోలిస్తే ఇక్కడి సరిహద్దు శాంతియుతంగా ఉండటంతో కొన్నిసార్లు ఇది సరిహద్దు రాష్ట్రమనే విషయాన్ని కూడా మనం మర్చిపోతుంటాం. భారత్, చైనాల మధ్య తొలి సరిహద్దు వివాదం అనేది వాస్తవానికి ఉత్తరాఖండ్ వద్దే మొదలైందనే విషయాన్ని మనలో చాలామంది మర్చిపోయి ఉంటారు.

# లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్యసభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి. భారత్- యూఎస్ ట్రేడ్ డీల్, ప్రచురితం కాని ఆర్మీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించడం వంటి విషయాలు దిగువ సభను కుదిపేశాయి. రాజ్యసభ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎగువ సభలో జీరో, క్వశ్చన్ అవర్ నడిచాయి. ఆ తర్వాత రాజ్యసభ మార్చి 9కి వాయిదా పడింది. అలాగే లోక్‌సభ 11 గంటలకు ప్రారంభం కాగానే ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశం లోక్‌సభను కుదిపేసింది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామా చేయాలని విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత దిగువ సభ కూడా మార్చి 9కి వాయిదా పడింది. కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామాకు డిమాండ్ అలాగే పార్లమెంటు భవన సముదాయంలోని మకర్‌ద్వార్ వెలుపల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు విపక్ష పార్టీ ఎంపీలు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్దీప్ సింగ్ పూరీ తక్షణమే తన మంత్రి



పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన సమయంలో విపక్ష ఎంపీలు పూరీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. జనవరి 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అలాగే జనవరి 29న ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా జరిగాయి. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగియగా, రెండో దశ మార్చి 9న ప్రారంభం కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ ఏప్రిల్ 2తో ముగియనుంది.

వాడీవేడీగా చర్చలు

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం లోక్‌సభను కుదిపేసింది. ఈ బుక్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు తీసుకొచ్చి అందులోని అంశాలను ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభలో గందరగోళం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ మండిపడింది. రాహుల్ తీరును తప్పుపట్టింది.

**కుదిపేసిన ట్రేడ్ డీల్**

అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ అంశం కూడా పార్లమెంట్‌ను కుదిపేసింది. ముఖ్యంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లెవనెత్తారు. ఈ డీల్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. అలాగే మోదీ అమెరికాకు సరెండర్ అయిపోయారని విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆక్షేపించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రస్తావించారు.

**రాహుల్‌పై విరుచుకుపడ్డ బీజేపీ నాయకులు**

అయితే రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ వేశారు. దేశాన్ని అమ్మింది కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే సర్కారే తప్పిస్తే మోదీ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటివాటికి పేదల, రైతుల ప్రయోజనాలను అమ్మేసింది కూడా హస్తం పార్టీయేనని ఆరోపించారు. దేశాన్ని అమ్మడానికి, కొనడానికి ఎవరూ సాహసం చేయలేరని, అలాంటివారు ఇంతవరకు పుట్టలేదన్నారు. మరోవైపు, దేశం అభివృద్ధిపథంలో ఉ

## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

## టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందంటూ!

టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారంలోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. "మాకు దోచుకునే అనుభవం లేదు" అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు. తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, "ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్‌కే వేయండి" అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. "ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?" అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## స్టాలిన్‌ను ప్రశ్నించిన విజయ్

మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ. 2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు. "కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటించారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహిళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యేకంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు. టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. "విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?" అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెపారు.

## విజయ్ ర్యాలీలో వ్యక్తి మృతి

సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ చేపట్టిన ర్యాలీలో మరోసారి విషాదం నెలకొంది. సెలంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఓ యువకుడు మరణించాడు. ర్యాలీకి వచ్చిన సూరజ్ అనే యువకుడు విజయ్ మాట్లాడుతున్న క్రమంలో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో వెంటనే స్పందించిన కార్యకర్తలు అతడిని హటాహుటిన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకువెళ్లి పరీక్షించగా అతడు గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మహారాష్ట్రకు చెందిన సూరజ్ ఉపాధి నిమిత్తం అతడు కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా సేలానికి వచ్చాడు. కొంత కాలంగా అతడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు వివరించారు.

**'అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోసం దేశ విభజనకు రాహుల్ ప్లాన్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. అలాగే లోక్‌సభలో విపక్షనేతను తుక్డే- తుక్డే గ్యాంగ్ నాయకుడిగా అభివర్ణించారు. రాహుల్‌పై ఇటీవల తాను చేసిన అనైతిక ప్రవర్తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "సోరోస్, ఫోర్డ్ ఫౌండేషన్, తుక్డే-తుక్డే గ్యాంగ్ నాయకుడు రాహుల్ గాంధీపై నా ఆరోపణలు ఇవి. వాటిపై చర్చించడానికి నేను లోక్‌సభ స్పీకర్ అనుమతి కోరాను. అధికారం కోసం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?" అని నిశికాంత్ దూబే పోస్టు పెట్టారు. అలాగే ఈ పోస్టుకు లోక్‌సభ స్పీకర్‌కు రాహుల్‌ను ఉద్దేశించి తాను రాసిన లేఖను అటాచ్ చేశారు. ప్రచురితం కాని ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడం, ప్రధాని మోదీపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రివిలేజ్ నోటీసును తీసుకురావాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పక్కనపెట్టిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో కేంద్ర సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు.

"రాహుల్ గాంధీ నిబంధనలను ఉల్లంఘించి ఇంకా ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించారు. ఆయన తన బడ్జెట్ ప్రసంగంలో 'దేశం అమ్ముడుపోయింది', ప్రధానమంత్రిపై అభ్యంతకర భాషను వాడారు. అందుకు వేము రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్‌ను తీసుకురావాలనుకున్నాం. అయితే ప్రైవేట్ సభ్యుడు నిశికాంత్ దూబే రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టారు. కాబట్టి ప్రస్తుతానికి రాహుల్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఏ తీర్మానాన్ని ప్రవేశపెట్టదు" "నిశికాంత్ దూబే ప్రవేశపెట్టిన సబ్‌స్టాంటివ్ తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించిన తర్వాత, ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీ, ఎథిక్స్ కమిటీకి పంపాలా? లేదా సభలో నేరుగా చర్చ జరపాలా? అనే విషయాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం స్పీకర్‌ను సంప్రదిస్తుంది. సభలో ఏ ఎంపీ అయినా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు." అని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**స్పీకర్‌కు లేఖ రాసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే**

కాగా, బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశాన్ని అమెరికాకు అమ్మేశారని విమర్శించారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే రాహుల్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. రాహుల్ అనైతిక ప్రవర్తనపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక పార్లమెంటరీ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దేశాన్ని అస్థిరపరిచాలనుకునే ముఠాలో రాహుల్ ప్రధాన భాగమయ్యారని పేర్కొన్నారు.

# రూ.3.38 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.3.48 లక్షల కోట్ల మధ్య ఉండనున్నట్లు సమాచారం. అసెంబ్లీలో రేపు ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్ కసరత్తు కొలిక్కి వచ్చింది. ఆర్థికశాఖ అధికారులు దీనికి తుదిరూపు ఇచ్చే పనిలో ఉన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రేపు సమర్పించబోయే బడ్జెట్ స్వరూపం ఇంతకు ముందుతో పోలిస్తే పెద్దగా మారే అవకాశాలు కనిపించడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,22,359.33 కోట్ల అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది రూ.3.35 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్ల మధ్య ఉండొచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,22,350 కోట్లకు బడ్జెట్ సమర్పించినా ఇంతవరకు ఖర్చు రూ.2.40 లక్షల కోట్ల వరకే ఉందని ఆర్థికశాఖ వర్గాల అంచనా. జనవరి నెలాఖరు వరకు ఏపీ రెవెన్యూ రాబడి లక్షా 40 వేల 540 కోట్లుగా ఉందని ఆర్థికశాఖ అధికారులు అధికారికంగా వెల్లడించారు. ఇందుకుగానూ బహిరంగ మార్కెట్ రుణాలు కలిపి ప్రస్తుతం ఖర్చులు కొలిక్కి వస్తాయి.

**కిందటి ఆర్థిక సంవత్సరం తరహాలోనే:** 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం మీద ఖర్చు సవరించిన అంచనాల ప్రకారం 2 లక్షల 40 వేల 500 కోట్లుగా బడ్జెట్ లెక్కలు పేర్కొంటున్నాయి.రేపటి బడ్జెట్‌లో అసలు వాస్తవంగా ఎంత ఖర్చు పెట్టారనే లెక్కలు తేలతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కిందటి ఆర్థిక సంవత్సరం తరహాలోనే ఉంది. రాబడులు 10 శాతం మించి పెరిగే అవకాశాలు కనిపించడం లేదు.



రాష్ట్ర స్థూల ఉత్పత్తి అంచనాల ఆధారంగా బహిరంగ మార్కెట్ రుణాలకు మరికొంత అస్కారం ఉండొచ్చు. సంక్షేమ పథకాలు,ఇతర అభివృద్ధి పథకాలు దాదాపు పాత ఆర్థిక సంవత్సరం తరహాలోనే కొనసాగే ఆస్కారం కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు చూస్తే కిందటి ఆర్థిక సంవత్సరం బడ్జెట్ స్వరూపంతో పోలిస్తే 5 నుంచి 10 శాతం మధ్య పెరుగుదలకు అస్కారం ఉంటుందనేది అంచనా.

**బడ్జెట్‌లో తొలి ప్రాధాన్యం:**

సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం బడ్జెట్‌లో తొలి ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకాల కోసం ఏడాదికి రూ.33 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామాల అభివృద్ధి, విద్యకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు రాష్ట్ర సొంత రాబడి సరిపోతోంది.

ఇవి కాక అప్పుల అసలు, వడ్డీలు కలిపి చెల్లించేందుకు ఏడాది మొత్తానికి ఎంత లేదన్నా సుమారు రూ.60 వేల కోట్ల వరకు ఖర్చవుతోంది. ఇతర రెవెన్యూ వ్యయాలు పెరిగిపోతున్నాయి. రెవెన్యూ రాబడిలోపు రెవెన్యూ ఖర్చును పరిమితం చేసే పరిస్థితులు అనేక ఏళ్లుగా కనుమరుగయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రెవెన్యూ లోటు అంచనాలకు మించి ఉన్నాయని తాజా కాగ్ లెక్కలు విశదీకరిస్తున్నాయి.

**ఆర్థికశాఖ బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల:**

బడ్జెట్ కసరత్తుకు ముందు ఆర్థికశాఖ బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల చేస్తుంది. ప్రతి ప్రభుత్వశాఖ నుంచి ఆయా ప్రధాన హెడ్ల పరంగా ఎంత బడ్జెట్ అవసరమో ఆ ప్రతిపాదనలు స్వీకరిస్తుంది. ఆయా ప్రభుత్వశాఖలు తమ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పిస్తారు. అంతకుముందు సంవత్సరం ఎంత బడ్జెట్ ఇచ్చారు? ఆయా శాఖలు ఎంత మేర ఖర్చు చేశాయి? ఏయే విభాగాల్లో ఎక్కువ ఖర్చయింది? ఎక్కడ తక్కువ ఖర్చయింది అనే అంశాల ప్రాతిపదికన కొత్త బడ్జెట్ రూపొందుతుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్ని ప్రభుత్వశాఖల మంత్రులు, కార్యదర్శులతో ఇప్పటికే సమీక్షలు పూర్తి చేశారు. వారి అవసరాలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల మధ్య సమన్వయం సాధించే దిశగా బడ్జెట్ అడుగులు పడేలా ప్రయత్నిస్తున్నారు. అన్ని ప్రభుత్వశాఖలు కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.5 లక్షల కోట్లు అవసరమని తమ ప్రతిపాదనలు సమర్పించాయి. అనవసర ఖర్చులు తగ్గించి అవసరాలపై మాత్రమే దృష్టి సారించాలనే మార్గదర్శకాలతో బడ్జెట్ అంకెలు రూపుదిద్దుకుంటున్నాయి.

# జీడీపీలో వైజాగ్ ఫస్ట్



**విశాఖపట్టణం :** ఏపీ ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం లెక్కలు విడుదల చేసింది. విశాఖపట్నం టాప్ ప్లేస్‌లో నిలిచింది. సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్లకూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలకు తలసరి ఆదాయం ప్రతీక అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలో విశాఖపట్నం అదరగొట్టింది.. మొదటి స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా స్థూల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది. అయితే తలసరి ఆదాయంలో మాత్రం మూడో ప్లేస్‌లో నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. జాతీయ ఆర్థిక సర్వే, జీఎస్డీపీ, జీడీపీలపై అధికారులతో చర్చించారు. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణాంకాలను (2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ముందస్తు అంచనాలు) విడుదల చేసింది.జిల్లాల వారీగా జీడీపీ ముందస్తు అంచనాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం- రూ.1,60,771 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా- రూ.1,05,173 కోట్లు, కృష్ణా జిల్లా-రూ.98,801 కోట్లు, తిరుపతి జిల్లా-రూ.98,526 కోట్లు, ఏలూరు జిల్లా- రూ.88,543 కోట్లు, నెల్లూరు జిల్లా-రూ.85,444 కోట్లు, గుంటూరు జిల్లా- రూ.83,618 కోట్లు, కడప జిల్లా- రూ.79,617 కోట్లు, అనంతపురం జిల్లా- రూ.76,849 కోట్లు, కాకినాడ జిల్లా-75,342 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లా-రూ.73,970 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా-రూ.70,512 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా-రూ.63,190 కోట్లు, అనకాపల్లి జిల్లా-రూ.60,146 కోట్లు, కర్నూలు జిల్లా-రూ.54,452 కోట్లు, పల్నాడు జిల్లా- రూ.49,596 కోట్లు, చిత్తూరు జిల్లా రూ.49,303 కోట్లు, నంద్యాల జిల్లా-రూ.48,531 కోట్లు, బాపట్ల జిల్లా-రూ.48,457 కోట్లు, శ్రీకాకుళం జిల్లా-రూ.47,663 కోట్లు, ప్రకాశం జిల్లా- రూ.46,268 కోట్లు, విజయనగరం జిల్లా రూ.45,085 కోట్లు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా- రూ.44,859 కోట్లు, అన్నమయ్య జిల్లా రూ.36,035 కోట్లు, మార్కాపురం జిల్లా- రూ.29,031 కట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా రూ.18,583 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా రూ.17,271 కోట్లు, పోలవరం జిల్లా- రూ.6,723 కోట్లు. జిల్లాల వారీగా తలసరి ఆదాయం చూస్తే.. విశాఖపట్నం-6,58,091, కృష్ణా-4,82,078, ఎన్టీఆర్ జిల్లా-3,91,390.. వరుసగా మూడు స్థానాల్లో ఉన్నాయి'ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు సార్లు పరిశీలన చేసుకోవాలి. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి.. వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాలన్నీ రీషెడ్యూలు చేస్తున్నాం. గత పాలనలో పాలకులు 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు. జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టాం.. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. కొన్ని జిల్లాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోంది. భవిష్యత్తులో ఆ జిల్లాలు మరింత వృద్ధిలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి' అన్నారు చంద్రబాబు.పారిశ్రామిక కాలుష్యం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలి. సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందాలి. ఆశ్రమ హాస్టల్‌లో కలుషితమైన నీరు కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైన పరిస్థితి ఎదురైంది. ఈ తరహా ఘటనలు ఇక రాష్ట్రంలో ఉత్పన్నం కాకూడదు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే... దానికి సంబంధిత జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మంత్రులదే బాధ్యత. పంచాయితీరాజ్ రోడ్లు, నీటి సంరక్షణా చర్యలు, గోకులం షెడ్లు, మేజిక్ డ్రెయిన్లు చేపట్టాలి' అని సూచించారు.

# ఆస్తి పన్ను బకాయిలుంటే ఆస్తులు సీజ్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై జీవీఎంసీ అధికారులు ఫోకస్ పెట్టారు. నగరంలో మొండి బకాయిలను వసూలు చేసేందుకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి ముందుగా నోటీసులు ఇస్తున్నారు.. ఒకవేళ వారు స్పందించని పక్షంలో ఆస్తుల దగ్గర బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. అప్పటికి చెల్లించినవారికి ఊహించని షాకిస్తున్నారు.. ఆ ఆస్తుల్ని సీజ్ కూడా చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు కఠినగా వ్యవహరి స్తుండటంతో పెండింగ్ బకాయిలు ఒక్కొక్కటిగా వసూలవుతు న్నాయి విశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో 6,02,937 ఆస్తి పన్ను అసెస్‌మెంట్‌లు ఉంటే.. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.566.41 కోట్లు పన్ను రావాలి. అయితే ఇప్పటి వరకు రూ.360 కోట్లు మాత్రమే చెల్లించగా.. మిగిలిన మొండి బకాయిల్ని కూడా రాబట్టేందుకు సిద్ధమయ్యారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మొండి బకాయిలపై ఫోకస్ పెట్టారు.. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి వరుసగా నోటీసులు జారీ చేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో లక్షా 36వేల 149మంది ఆస్తి పన్ను చెల్లించాల్సిన వారు ఉన్నట్లు లెక్కలు



చెబుతున్నాయి.. వీరందరికి జప్తు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు వెళ్లాయి. వీరిలో లక్షా 10వేల 136మందికి అధికారులు నోటీసులు ఇచ్చారు.. అయితే వీరిలో కూడా కొందరి నుంచి స్పందన రాలేదు. ఈ క్రమంలో వారి ఆస్తుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ నోటీసులు పన్ను బకాయి వివరాలు ఉన్నాయి.. ఒకవేళ అప్పటికి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోతే.. వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు అధకారులు.ఇటీవల నగరంలోని ఓ సంస్థ మూడేళ్ల నుంచి రూ.87,74,916 పన్ను చెల్లించడం లేదు.. వారికి జప్తు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. ఈ క్రమంలో అధికారులు ఆ సంస్థ ముందు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే మరో సంస్థ ఏకంగా ఐదేళ్ల నుంచి పన్ను చెల్లించడంలేదు.. అక్కడ కూడా హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేశారు. మరో వ్యక్తి తొమ్మిదేళ్ల నుంచి ఆస్తి పన్ను చెల్లించలేదు.. అక్కడ కూడా బోర్డు పెట్టారు. ఇలా బోర్డు పెట్టినా పన్ను చెల్లించనివారి ఆస్తుల్ని సీజ్ చేస్తున్నారు. ఈ తాజా పరిణామాలతో చాలామంది పన్నులు వసూలు చేస్తుండగా.. కొందరు మాత్రం వేచి చూసే ధోరణిలో ఉన్నారు.ఇదిలా ఉంటే.. విశాఖపట్నం జిల్లా తలసరి ఆదాయంలో నంబర్ వన్‌గా ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సీఎం సోమవారం రోజు మంత్రులు, కార్యదర్శులలతో అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో గత ఏడాది విశాఖపట్నం జిల్లా.. స్థూల ఉత్పత్తిలో రూ.1,44,192 కోట్లతో ప్రథమ స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో కూడా రూ.1,60,771 కోట్లతో ఫస్ట్ ప్లేస్‌లో నిలబడింది.

## 2026 నాటికి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

దోపిడీ చేశారు.

తిరుపతి లడ్డూ వ్యవహారం చాలా సున్నితమైన అంశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు పవిత్రంగా భావించే శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలోనూ వాళ్లు రాజకీయాలు చేశారు. దేవుడి పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నించారు. జరిగిన తప్పులను మేం చెప్పకుండా ఉంటే, ఆ అపవిత్రతను కొనసాగించడానికి వాళ్లు వెనుకాడరు. అందుకే, టీటీడీ సహా అన్ని దేవాలయాల్లో పవిత్రతను కాపాడే బాధ్యతను మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. వివేకా హత్య కేసులో వాళ్లు ఎన్ని నాటకాలు ఆడారో అందరూ చూశారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో రాసి, ఆ నేరాన్ని మాపై నెట్టాలని చూశారు. ఇప్పుడు అదే తరహాలో కల్తీ నెయ్యి వివాదాన్ని మా కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు అంటగట్టి, బ్రాండ్ ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాల్లో భాగంగా ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బతీయడానికి చీనీ చెట్లను నరికివేసేవారు. ఇప్పుడు అదే ఫ్యాక్షన్ బుద్ధితో మా వ్యాపారాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. శాంతిభద్రతల విషయంలో మేం కఠినంగా వ్యవహరిస్తాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు" అని చంద్రబాబు హెచ్చరించారు.

## ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు

-మొదటిపేజీ తరువాయి

సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయంబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని ఎత్తిచూపారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారు. 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే.. ఎంటీఎఫ్ ఎరియర్లు కానీ చూస్తే సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వం మారే సమయంలో రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదు. నేను రికార్డెడ్ గా చెబుతున్నాను. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు నాకు హక్కు ఉంది. వైసీపీ రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లారు. దీనిని నేను టేబుల్ చేస్తాను. మీరు రెడీగా ఉన్నారా అని వైసీపీ సభ్యులను నిలదీశారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని చెప్పారు.

**వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం**

నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళ్తున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. 10, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళ్తారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు. చిత్తశుద్ధి ఉంటే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నాం. సమస్యలు లేవని మేం చెప్పడం లేదు. మేం వినేందుకు సిద్ధంగా ఉన్నాం. పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మాదిరిగా నోరు మూసివేయడానికి కాదు మేం ఇక్కడ ఉంది. మేం చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. పరదాలు కట్టుకుని మేం తిరగడం లేదు. అసెంబ్లీకి సీఎం గారు వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారు. గత సీఎం 3వేల మంది పోలీసులను పెట్టేవారు రోడ్లపైన. యుద్ధవాతావరణం ఉండేది. ఇప్పుడు ప్రశాంతంగా, హాయిగా తిరగలుగుతున్నాం. ఇదీ మా చిత్తశుద్ధి. విపక్ష నేతను పిలిపించాలి. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారు. ప్రశ్నించే హక్కు నాకు ఉంది. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి చెప్పారు.

## రైతులందరూ ధైర్యంగా ఉండండి



-మొదటిపేజీ తరువాయి

24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచాం. తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేశాం. రైతులకు గత ప్రభుత్వం రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించలేదు. వారందరికీ ఎన్టీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎలాంటి సిఫార్సులు లేకుండానే 10 వేల మందికి ఏకకాలంలో పదోన్నతులు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1,069 కి.మీ. రహదారుల నిర్మాణం చేపట్టారని, కొన్ని రహదారులకు గంటల వ్యవధిలోనే అనుమతులు మంజూరు చేశాం. గవర్నర్ ప్రసంగం వేళ వైఎస్సార్సీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి హంగామా చెయ్యడం హనుమంతుని ముందు కుప్పిగంతులు వేయటమే.' -పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి

కౌలు రైతులు ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరుతో రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక వసతులు, రోడ్లు, తాగునీటి వసతి కల్పించడం ద్వారా అక్కడి ప్రజల కళ్లలో వెలుగులు చూశామన్నారు. పవన్ కల్యాణ్ ప్రసంగం అనంతరం సీఎం చంద్రబాబు ఆయన వద్దకు వచ్చి బాగా మాట్లాడారని అభినందించారు. సాక్షిలో వచ్చిన కథనంపై అసెంబ్లీలో చర్చ: సాక్షి పత్రిక తనపై అసభ్యకర కథనాలు ప్రచురించిందని జనసేన పార్టీకి చెందిన యలమంచిలి ఎమ్మెల్యే సుందరం విజయకుమార్ ఆరోపించారు. తాను భూకబ్జాకు పాల్పడినట్లు సాక్షిలో వచ్చిన కథనంపై అసెంబ్లీలో మాట్లాడారు. అసత్య కథనాల వల్ల తన గౌరవానికి భంగం కలిగిందని దీనిపై సభాహక్కుల కమిటీకి ఫిర్యాదు పంపాలని విజ్ఞప్తి చేశారు. అ సమయంలో అసెంబ్లీలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ఈ విషయాన్ని ప్రివిలేజ్ కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు.

ప్రతిపక్ష హోదా తప్ప ప్రజా సమస్యలపై ఆసక్తి లేదు: గత ప్రభుత్వంలో పంచాయతీలు, జెడ్పీ నిధులు పక్కదారి పట్టించారని జనసేన ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్‌లు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పాలన జరుగుతోందని, అడవితల్లి బాట పట్టి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 1050 కిలోమీటర్ల రోడ్లు వేయించారని చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు తప్ప ప్రజా సమస్యల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. విశాఖ వేదికగా త్వరలో 5 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు తిరిగి తాము అధికారంలోకి వస్తామంటూ అధికారులను, పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మూడు బిల్లులకు ఆమోదం**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇవాళ మూడు బిల్లులకు ఆమోదం లభించింది. మున్సిపల్ చట్టంలో సవరణలు చేస్తూ రెండు బిల్లులను ప్రవేశ పెట్టారు. మంత్రి నారాయణ శాసనమండలిలో ఉండటంతో ఆయన బదులు మంత్రి టీజీ భరత్ ఈ బిల్లులు ప్రవేశ పెట్టారు. విద్యుత్తు చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ మూడు బిల్లులు ఎలాంటి చర్చ లేకుండానే అసెంబ్లీలో ఆమోదం పొందాయి.



## సంపాదకీయం

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు!

తెలంగాణ పట్టణ రాజకీయాల్లో ఊహించినట్లుగానే కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం చాటుకుంది. తాజాగా వెలువడిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మరింత బలం చేకూర్చాయి. వరుస ఎన్నికల్లో విజయ పరంపర కొనసాగిస్తూ కాంగ్రెస్ తనకు ప్రత్యామ్నాయం లేదనే సందేశాన్ని ప్రజల్లో బలంగా నాటింది. పంచాయితీ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికలు, తాజాగా పట్టణ పోరు–ప్రతి ఎన్నికలోనూ కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టమైంది. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ స్థిరమైన ఆధిక్యాన్ని సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో ప్రారంభమైన విజయ శ్రేణి లోక్‌సభ ఎన్నికలు, ఉప ఎన్నికలు దాటి ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వరకు విస్తరించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగించడం, నగర ఓటర్లలోనూ పార్టీ పట్టు పెరుగుతోందని సూచిస్తోంది. కరీంనగర్, నల్లగొండ, నిజామాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లో అనేక పట్టణాల్లో కాంగ్రెస్ విజయాలు సాధించడం గమనార్హం. ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి (బీఆరెస్) ఆశించిన స్థాయిలో ప్రజాభిమానాన్ని తిరిగి పొందలేకపోయింది. పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి కంటే అవినీతి ఆరోపణలే ప్రజల్లో ఎక్కువ చర్చకు వస్తున్నాయి. ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోగ్య కారణాలు, పరిమిత ప్రచారం కూడా పార్టీపై ప్రభావం చూపినట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. ఎన్నికల ముందు వరకు హుంకరించిన బీఆరెస్ నేతలు ఫలితాల తర్వాత అధికార దుర్వినియోగం అంటూ ఆరోపణలు చేయడం రాజకీయ పరాజయాన్ని సూచిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఆ పార్టీకి ఎదురైంది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధిక్యం ప్రదర్శించింది. ఇది ప్రధానంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యక్తిగత ప్రభావమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి విస్తృత ప్రజా మద్దతు ఇంకా లభించలేదని స్పష్టమవుతోంది. కేంద్ర సహకారంతో గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోతే పట్టణాల్లో బీజేపీకి స్థిరమైన స్థానం దక్కడం కష్టమనే విశ్లేషణ వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో ఒక అనూహ్య ఘటనగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రంగప్రవేశం చేశారు. కుటుంబ పార్టీతో విభేదాల నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీచేసి గద్వాల జిల్లా వడ్డేపల్లిలో విజయం సాధించడం రాజకీయంగా ఆసక్తికర పరిణామం. ఇది ఆమె భవిష్యత్తు రాజకీయ అడుగులకు బలం చేకూర్చే సూచనగా చూడవచ్చు. నగర, పట్టణ ఓటర్ల ఆలోచన విధానం భిన్నమని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి అజెండాను ముందుకు తెచ్చారు. "కేంద్రం – రాష్ట్రం – స్థానిక సంస్థలు" మధ్య సమన్వయం అవసరమని ప్రజలకు వివరించారు.




అధికార పార్టీ అండ ఉంటేనే అభివృద్ధి వేగవంతమవుతుందనే వాదన ప్రజల్లో ప్రభావం చూపింది. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారీగా బాధ్యతలు అప్పగించడం, నిరంతర పర్యవేక్షణ, ప్రత్యక్ష ప్రచారం–ఇవి అన్నీ కలిసి కాంగ్రెస్‌కు మేలు చేశాయి. అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయడం రేవంత్ చురుకుదనానికి నిదర్శనం. మున్సిపల్ ఫలితాలు కాంగ్రెస్‌కు మరింత ధైర్యాన్ని ఇచ్చాయి. రాబోయే మండల, జడ్పీ ఎన్నికల్లోనూ ఇదే ఊపు కొనసాగుతుందన్న విశ్వాసం పార్టీ వర్గాల్లో కనిపిస్తోంది. మొత్తం మీద తెలంగాణ పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టమవుతోంది.



**రాజకీయంగా చూస్తే.. ఈ ఫలితాలు కేవలం స్థానిక సంస్థల గెలుపు మాత్రమే కాదు; రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజల మద్దతు పెరుగుతోందన్న సంకేతం కూడా. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇవే బాటలు వేసే అవకాశముంది.**

**కంచర్ల అచ్యుత్ రావు**
ఎడిటర్

# రక్షణ రంగం.. మరింత పటిష్టం

## రష్యా నుంచి 288 'ఎస్-400' క్షిపణులు!

- రూ. 10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్..
- 'ఆపరేషన్ సింధూర్' అనుభవాలతో అత్యవసర కొనుగోలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్–400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్–400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్ధవంతంగా ఎస్–400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్–400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టగలవు.

# రహ్మాన్ విజయం.. ప్రజల విశ్వాసానికి చిహ్నం

## బంగ్లా ఫలితాలపై మోదీ పోస్ట్






**ఢాకా, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించింది. ఈ ఫలితాలపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్పందిస్తూ రహ్మాన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బంగ్లాలో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. "బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్ కు అభినందనలు. మీ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకువెళ్లేందుకు మీతో (తారిఖ్ నేతృత్వంలోని ప్రభుత్వం) కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాం" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. 299 పార్లమెంట్ స్థానాలు ఉన్న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 150 మంది సభ్యుల సంఖ్యాబలం అవసరం. తాజా ఎన్నికల ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్లు బీఎన్‌పీ ప్రకటించింది. 70 సీట్లకు పరిమితమైన జమాత్–ఏ–ఇస్లామీ పార్టీ ఓటమిని అంగీకరించింది. బీఎన్‌పీ నాయకుడు తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అవినీతి కేసుల నేపథ్యంలో 17 ఏళ్ల క్రితం దేశం నుంచి వెళ్లిపోయిన రహ్మాన్ ఇటీవలే బంగ్లాదేశ్‌కు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. తల్లి జియా ఖాలిదా మరణంతో పార్టీ పగ్గాలను అందుకున్న ఆయన.. తాజా ఎన్నికల్లో బీఎన్‌పీని విజయం దిశగా నడిపించారు. దీంతో రెండు దశాబ్దాల తర్వాత ఈ పార్టీ మళ్లీ అధికారంలోకి రానుంది. ఇదిలాఉండగా.. బీఎన్‌పీ విజయంతో భారత్–బంగ్లా బంధం మళ్లీ బలపడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో సంబంధాలు లేకపోయినా.. దాన్నొక ప్రజాస్వామ్య పార్టీగా చూస్తోంది. ఆ పార్టీతో సంబంధాలు పునరుద్ధరించుకునే సంకేతాలు ఇటీవల కాలంలో కన్పిస్తున్నాయి. రహ్మాన్ తల్లి జియా ఖాలిదా ఆ మధ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా.. ప్రధాని మోదీ నాడు ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతుండంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు వచ్చిన సంగతి తెలిసిందే.

## అందుకే టిబెట్‌ను చైనాలో భాగంగా

# గుర్తించారు

### నెహ్రూ 'పంచశీల ఒప్పందం' వెనుక సరిహద్దు శాంతి ఉద్దేశం.. కానీ చైనా వైఖరి వేరు!

### చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారత్–చైనా సంబంధాల చరిత్రపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక విశ్లేషణ చేశారు. 1954లో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చైనాతో 'పంచశీల ఒప్పందం' చేసుకోవడం వెనుక సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వాన్ని కాపాడుకోవాలనే ప్రధాన ఉద్దేశ్యం ఉండి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేహ్రాదూన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన, స్వాతంత్ర్యం తర్వాత నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులను వివరించారు. బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత మెక్‌మోహన్ రేఖ, లద్దాఖ్ సరిహద్దులపై నెహ్రూకు స్పష్టమైన అవగాహన ఉందని, అయితే టిబెట్ సరిహద్దు ప్రాంతంలో స్థిరత్వం కోసం ఆయన చైనాతో రాజీ మార్గాన్ని ఎంచుకున్నారని సీడీఎస్ పేర్కొన్నారు. "ఈ వ్యూహంలో భాగంగానే 1954లో టిబెట్‌ను చైనాలో అంతర్భాగంగా భారత్ గుర్తించింది. పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో పంచశీల ఒప్పందంపై సంతకాలు జరిగాయి" అని ఆయన వివరించారు. నెహ్రూ శాంతిని కాంక్షిస్తే, చైనా మాత్రం ఆ ఒప్పందాన్ని కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసమే వాడుకుందని అనిల్ చౌహాన్ విమర్శించారు. చైనా వైఖరి వల్ల సరిహద్దు సమస్యలు పరిష్కారం కాలేదని, ఆ ఒప్పంద ప్రభావం వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద ప్రతిబింబించలేదని ఆయన స్పష్టం చేశారు. లాసా, షిన్‌జియాంగ్ ప్రాంతాల్లో పట్టు కోసం చైనా ఈ ఒప్పందాన్ని ఒక ఆయుధంగా వాడుకుందని ఆయన విశ్లేషించారు. దశాబ్దాల క్రితం జరిగిన ఈ ఒప్పందాలు సరిహద్దు వివాదాలను శాశ్వతంగా పరిష్కరించలేకపోయాయని, అందుకే ఇప్పటికీ ఎల్‌ఏసీ వద్ద పరిస్థితులు సున్నితంగానే ఉన్నాయని సీడీఎస్ గుర్తుచేశారు. భారత్ తన భద్రతా ప్రయోజనాల దృష్ట్యా సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

# కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

## పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా




**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

# చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

## వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

# ఎన్ని బెదిరింపులకు గురిచేసినా డోన్ట్ ఖేర్-మానవత్వం లేని 'కూటమి' ప్రభుత్వం

- ఎన్ని చేసినా చేసుకోండి.. కాలం చక్రం ఆగదుగా..
- ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు..
- జగన్ నాయకత్వంలో ప్రజల కోసం అహరహం ఉద్యమిస్తాం
- శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** "ఇది ప్రజాస్వామ్యమా..రాక్షస రాజ్యమా?..మారణాయుధాలతో దాడి చేసిన వారికి స్టేషన్ బెయిలా?, ఆవేశంలో ఒక ముక్క అన్నదానికి జైలు శిక్షా?..ఇదేమి చట్టం?, ఇదేమి రూలు?".. అని శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర స్వరంతో కూటమి ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబుతో శుక్రవారం మాజీ స్పీకర్ తమ్మినేని, విశ్రాంత జడ్జి, జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్, లోక్‌సభ మాజీ సభ్యుడు మార్గాని భరత్ రామ్ ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు బయట మీడియాతో తమ్మినేని మాట్లాడుతూ అంబటి చాలా సంతోషంగా ఉన్నారని, ఉత్సాహంగా జోకులు వేశారని..కానీ ఆ జోకుల వెనుక మనోవేదనను అర్ధం చేసుకున్నానని అన్నారు. అంబటిని ఎందుకు, ఏ కారణం చేత అరెస్టు చేశారో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. ఆ బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మీరెంతో ఉద్ధరిస్తారని, న్యాయం చేస్తారని ప్రజలు మీ చేతికి అధికారం అప్పగిస్తే..గృహదహనాలు, లాఠీలతో దాడులు, రౌడీయిజంతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు, అన్యాయాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?, గూండాలా, రౌడీలా, ప్రభుత్వమా అని తమ్మినేని ప్రశ్నించారు. మీరేమి చేయాలనుకున్నారో చెప్పాలి..ముందుకు వచ్చి చెప్పండన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు మంచిది కాదన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను ఎంతమందిని అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. మొన్న మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, విడుదల రజని, జోగి రమేష్, అంబటి రాంబాబు.. ఇలా అరెస్టు చేస్తూ పోతే..ప్రజాస్వామ్యంలో విలువలు ఎక్కడుంటాయని సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగం స్థానే రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తీసుకొచ్చి..ఇదే మా విధానం..ఇదే మా పాలన అని వివరించాలని అనుకుంటున్నారా అని తమ్మినేని సీతారాం ఆవేశంగా ప్రశ్నించారు. మీరేమి చేయదలచుకున్నారో చేయండి.. అన్నిటికీ మేము సిద్ధమే..జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పయనించే వ్యక్తులం..ఎన్నైనా భరిస్తాం..మాకు భయం లేదు..మీ బెదిరింపులకు లొంగిపోయే వాళ్ళం కాదన్నారు. జగనన్న మాటే మాకు శిరోధార్యం అన్నారు. ఇలా కక్ష సాధింపు చర్యలనేవి ప్రజాస్వామ్యంలో న్యాయం కాదు..పద్ధతి కూడా కాదన్నారు. చేయని నేరానికి శిక్ష వేస్తున్నారు..కాల చక్రం ఆగదు..నడుస్తూనే ఉంటుందని, అధికారం ఎప్పుడూ మీ వద్దే ఉంటుందని అనుకోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు.

### ప్రతిపక్షమంటే..ప్రతిపక్షమే..

ప్రజాస్వామ్యంలో అధికార విపక్షాలు అనేవి ఉంటాయని, ప్రతిపక్ష హోదాకు సంఖ్య ప్రామాణికం ఏమిటని ఒక ప్రశ్నకు సమాధానంగా తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. శాసన సభలో మా పార్టీ బలం 11..కాదనడం లేదని, అయితే ప్రతిపక్ష హోదా ఉండదా అని ప్రశ్నించారు. మరి తమిళనాడులో 5గురు ప్రతిపక్ష సభ్యులు ఉన్నారు, ఢిల్లీలో ముగ్గురే ప్రతిపక్ష సభ్యులు.. మరి అక్కడ ప్రతిపక్ష హోదా ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగైతే శాసనమండలిలో మా పార్టీదే మెజార్టీ..ఆ విషయం మరచిపోయారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షమంటే ప్రతిపక్షమే అని, గుర్తించడానికి వంకలు దేనికని ప్రశ్నించారు. కల్తీ లడ్డూ విషయంలో తమ పోరాటాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని మరొక ప్రశ్నకు సమాధానంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు.

# ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలి

- కొబ్బరి ,అరటి కోకో ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్లో ప్రవేశపెట్టి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలి ---కలెక్టర్



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 13:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రో త్సాహకాల ద్వారా కోనసీమ జిల్లాలోని స్థానిక కొ బ్బరి అరటి కోకో ఉత్పత్తు లకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశ పెట్టి ఆర్థికాభి వృద్ధి సాధించడమే లక్ష్యంగా కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వ ర్యంలో జిల్లా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా 17వ సమావేశపు పరిశ్రమ ల ప్రోత్సాహం, ఎగుమతుల పెంపు, ఎశీఎస్ఎంఇ అనుమతుల మినిట్స్ పై తీసుకున్న నిర్ణయాలను జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని గుర్తించి, స్థానిక అరటి, కొబ్బరి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతులు చేసే విధంగా ప్రోత్స హించాలన్నారు. ఎగుమతుల పెంపు కోసం వ్యూ హాల రూపకల్పన, ఎగుమతిదారుల సమస్యల పరి ష్కారం ఆర్థిక సహాయం అందించడం తో పాటుగా ఒక జిల్లా- ఒక ఉత్పత్తి కార్యక్రమ అమలు పురోగతి పై సమీక్షించారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్ఎస్ ఎం ఇ /ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి ఆ యొక్క స్థలాలను ఏపీఐఐసీ ద్వారా మౌలిక వసతులు కల్పనకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు .ఎం ఎస్ ఎం ఈ పథకం ద్వారా యూనిట్ల స్థాపనకై కొత్త పారిశ్రామిక వేత్తలకు మార్గ దర్శకత్వం వహించి కొత్త పరిశ్రమల అనుమ తులు క్లియరెన్సులు ఏకగవాక్ష విధానంలో త్వరితగతిన ఇవ్వాలని ఆదేశించారు. కొత్తగా స్థాపించబడే యూనిట్ల ప్రతిపాదనల పరిశీలన,భూ కేటాయింపు, విద్యుత్, నీరు, కాలు ష్య నియంత్రణ అనుమ తుల సమన్వయం చేసు కోవాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి వద్ద పెండింగ్లో ఉన్న రెండు దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలన్నారు. పరిశ్రమల విస్తరణ ఆధునీకరణ, మరియు ఉన్న యూనిట్ల విస్తరణకు ఆర్థిక సాంకేతిక సహాయం అందించాలన్నారు. టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ డిజిటలైజేషన్,సబ్సిడీలు, రాయితీలు, ఇండస్ట్రియల్ పార్కులు,ఎగుమతి సామర్థ్యం పెంపుకు చర్యలు .ఒక జిల్లా ఒక ఉత్పత్తి కొబ్బరి ఉత్ప త్తులు, నేచురల్ బనానా ఫైబర్స్, క్వాయర్ ఉత్పత్తులు గుర్తించబడ్డాయన్నారు .వాల్యూ అడిషన్ శిక్షణలు, మార్కెట్ లింకేజ్‌లు పారదర్శకంగా రుణాలను మంజూరు చేయాలనన్నా రు.సింగిల్ విండో అను మతుల పురోగతి APIIC ద్వారా సింగిల్ విండో సిస్టమ్ ఆన్‌లైన్‌లో అమలులో ఉందన్నారు పరిశ్రమల అనుమతులు వేగవంతం కావడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి వి రమణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణా రెడ్డి, ఎమ్ ఎస్ఎం ఇ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, ఏపీ ఇండస్ట్రియల్ బోర్డు సభ్యులు మట్టపర్తి భారతి ఎల్డీఎం కేశవ వర్మ సిడ్బి ప్రోగ్రాం అధికారి శ్రీనివా సరావు, కాలుష్య ని యంత్రణ మండలి ఈఈ సూర్య కళ, ఏపీ ఈపీ డీసీఎల్ పర్యవేక్షణ ఇంజనీర్ బి రాజేశ్వరి, డిపిఓ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# షర్మిళా రెడ్డి 'ఉపాధి హామీ పరిరక్షణ' యాత్ర విజయవంతం చెయ్యాలి

- పీసీసీ అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి 'ఉపాధి హామీ పరిరక్షణ' యాత్ర విజయవంతం చెయ్యాలి
- ప్రధానిగా రాహుల్ గాంధీని, ముఖ్యమంత్రిగా షర్మిలా రెడ్డిని చేయటమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ కో - ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ పిలుపు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిళా రెడ్డిని చేయడమే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ కో - ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన రాజమండ్రి పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ సాయి కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి 'జీ రాంజీ' పేరు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.పీసీసీ అధ్యక్షురాలు చేపట్టిన యాత్ర వ్యవసాయ కూలీలకు సంబంధించింది కనుక గ్రామీణ ప్రాంతాలైన దుద్దుకూరు గ్రామంలో 2 వేల మంది వ్యవసాయ కూలీలతో సభ ఏర్పాటు చేస్తామని, అలాగే కడియపులంకలో 2 వేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గతంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తే, 10 శాతం నిధులు రాష్ట్రాలు భరించేవని, అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు భరించాల్సి రావడం వలన రాష్ట్రాలకు పెను భారంగా మారుతుందన్నారు. 40 శాతం నిధులు రాష్ట్రం భరించాల్సి వస్తే రాష్ట్ర ప్రభుత్వం 5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఇది రాష్ట్రానికి పెను భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడం వలన రాష్ట్రాలకు కలిగే నష్టాలను వివరిస్తూ మార్చి నెలలో తూర్పు గోదావరి జిల్లాలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి 'ఉపాధి హామీ పరిరక్షణ' యాత్ర ఉంటుందని అన్నారు. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు, జన సమీకరణ చేసి విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తూర్పు గోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో పీసీసీ అధ్యక్షురాలు పర్యటన ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కార్యకర్తలు అందరూ జన సమీకరణ చేసి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. గతంలో పీసీసీ అధ్యక్షురాలు రాజమండ్రి పర్యటన సందర్భంగా భారీ స్థాయిలో ఊరేగింపు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పర్యటన కూడా అదే విధంగా విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిళా రెడ్డి ని గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నామని చెప్పారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతా శారద, డాక్టర్ వడియార్, డాక్టర్ రాజశేఖర్, ఎండీ షరీఫ్, కాటం రవి, వివిధ నియోజవర్గాల కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

## దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** ఒక దివ్యాంగురాలికి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 1వ డివిజన్ సుబ్బారావుపేటలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇటీవల ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇదే ప్రజా దర్బార్ కు తిప్పాని శివదుర్గ అనే దివ్యాంగురాలు రాగా ఆమె వద్దకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెళ్లి మీ సమస్య ఏంటమ్మ అని అడగ్గా తనకు వీల్ చైర్ ఇప్పించాలని అభ్యర్థించింది. ఆమె అభ్యర్ధనపై స్పందించిన ఆయన తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఒక వీల్ చైర్ శివదుర్గకు శుక్రవారం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి దివ్యాంగులకు సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఇటువంటి సేవా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ప్రతి ఏటా అనేక మంది పేద విద్యార్థులకు వారి ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం, అనారోగ్యంతో బాధపడే వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతోందన్నారు. అలాగే ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడలి రామకృష్ణ, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, చల్లా బాలమురళి, మామిడి శ్రీను, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి రావాలంటూ సీఎం కు ఆహ్వాన పత్రిక అందజేసిన మెట్ల



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 13 :** తన కుమారుడు వివాహానికి వచ్చి ఆశీర్వదిం చాలంటూ రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరా రు. గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను రమణబాబు మర్యాద పూర్వకంగా కలసి తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. తన కుమారుడి వాహానికి అమలాపురం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని రమణబాబు సీఎం చంద్రబాబును కోరారు.

# ఘనంగా 'లయన్స్ క్లబ్ శ్రీ మిత్ర' ప్రమాణ స్వీకార మహోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:**లయన్స్ క్లబ్ ఖాతాలో మరొక కొత్త క్లబ్ ఆవిర్భవించింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక గుండు వారి వీధిలోని లయన్స్ క్లబ్ హాల్లో 'లయన్స్ శ్రీ మిత్ర క్లబ్' ఏర్పాటు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా రౌతుల స్వామి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి ఆడం, కోశాధికారిగా వెలుగురి రవికుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. కాకినాడకు చెందిన లయన్స్ సంకల్ప ఈ సరికొత్త క్లబ్ ను స్పాన్సర్ చేసింది. ఇది కొత్త క్లబ్ కావడంతో చార్టర్ క్లబ్ గా మరింత విభిన్నత చేకూర్చుకుంది. డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండక్షన్ ఆఫీసర్ గా రాజమహేంద్రవరం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గ్రంధి వెంకటేశ్వరరావు వ్యవహరించారు. మరో విశిష్ట అతిథిగా సీనియర్ మెంబర్ బీవీఎన్ రెడ్డి హాజరయ్యారు. క్యాబినెట్ సెక్రటరీ హోదాలో లక్ష్మణ రెడ్డి, క్యాబినెట్ ట్రెజరర్ హోదాలో మణి బాబు హాజరయ్యారు. మరొక కోఆర్డినేటర్ గా లయన్ శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. రీజనల్ చైర్ పర్సన్ కొయ్యన కుమారి కూడా ఈ సభకు అతిథిగా హాజరయ్యారు. అంతే కాకుండా ఈ కార్యక్రమానికి కాకినాడకు చెందిన పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, రాజమహేంద్రవరం నగరానికి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రౌతుల స్వామి మాట్లాడుతూ నేటి నుంచి లయన్స్ శ్రీ మిత్ర క్లబ్ తన సేవలు ప్రారంభిస్తుందని తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రంజాన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన లోక్‌సభ మాజీ సభ్యుడు భరత్, రుడా మాజీ చైర్మన్ షర్మిళ రెడ్డి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** రంజాన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను లోక్‌సభ మాజీ సభ్యుడు, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి స్థానిక రిజర్వు పోలీస్ గ్రౌండ్స్ లో ఎంతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్గాని భరత్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి నగరానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ వైసీపీ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, వైస్సార్సీపీ నగర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షబ్బీర్, వైసీపీ యువజన సలహాదారులు సయ్యద్ ఇర్షాద్, మొహమ్మద్ బషీర్, మొహమ్మద్ హస్సేన్, షరీఫ్, సయ్యద్, అల్తాఫ్ వైస్సార్సీపీ నేత షేక్ సుభాని, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అరిపుల్ల ఖాన్, యూనుస్ ఆర్గనైజర్స్ ముషు, షారూ, ఫీరోజ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు..

## ముగిసిన 'స్పర్శ ' అవగాహన సదస్సులు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పట్నాల రత్నకుమారి అధ్వర్యంలో గడచిన 14 రోజులు గా జరుగుచున్న "స్పర్శ లెప్రసీ రహిత సమాజం నిర్మిద్దాం" కార్యక్రమాలు, అవగాహన సదస్సులు శుక్రవారం తో ముగిసాయి. ఈ సందర్భంగా అంగర బస్టాండ్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద భారీ ర్యాలీ సదస్సనిర్వహించారు. స్పర్శ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేశారు. భాగంగా జనవరి 30 వ తేది నుండి ఫిబ్రవరి 13 వ తేది వరకు ఆరోగ్య సిబ్బంది ప్రతి సచివాలయం పరిధిలో ఉన్నటువంటి గృహాలను, విద్యాసంస్థలను సందర్శించి స్పర్శ కార్యక్రమం పై తమ సిబ్బంది చే అవగాహన సదస్సులునిర్వహించామన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలను పరిశీలించి, ఆ వ్యాధి ని తొలి దశలో గుర్తించడం ఎలా అనే విషయాలు ప్రజలకు అవగాహన కలిగిశీచిన్నట్లు.వ్యాధి లక్షణాలు ముందుగా గుర్తిస్తే తప్పనిసరిగా నయమవుతుందని చికిత్స పూర్తిగా ఉచితం అన్నారు అని రత్నకుమారి తెలిపారు కుష్ఠ వ్యాధిగ్రస్తులు పట్ల సమాజంలో ఆదరణ ప్రేమ చూపాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, హెల్త్ విజిటర్.టీ మేరీ మణి, హెల్త్ సూపర్వైజర్ ఎం నాని బాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.అలీ ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, ఆరోగ్య కార్యకర్తలు వెన్నేటి వెంకటేశ్వరరావు, దుర్గ, బేబి,ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 17న అన్ని పాఠశాలలోనూ డీ వార్మింగ్ డే

**-డీఈఓ వాసుదేవ రావు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** జాతీయ నులి పురుగుల నిర్మూలనా దినోత్సవం (నేషనల్ డీ వార్మింగ్ డే) జిల్లాలో గల అన్ని యాజమాన్యాలలోను, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 17న మంగళవారం నిర్వహించబడుతుందని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు ఒక ప్రకటన లో తెలిపారు. విద్యార్థుల్లో నులి పురుగుల నివారణకు వయస్సుకు తగిన మోతాదులో అల్బెండజోల్ మాత్రలను ఈ క్రింది విధంగా ఇవ్వాలన్నారు. 1--2 సంవత్సరాలు గల వారికి సగం టాబ్లెట్ (200 ఎంజీ), చూర్ణం చేసి నీటితో కలపాలి. అలాగే 2--3 సంవత్సరాల చిన్నారులకు పూర్తి టాబ్లెట్..చూర్ణం చేసి నీటితో కలపాలి. 3--19 సంవత్సరాల బాల బాలికలకు పూర్తి టాబ్లెట్, సరిగ్గా నమలాలి (సింగిల్ డోస్) మాత్రలను విద్యార్థులు, పాఠశాలకు వెళ్లని పిల్లలకు ఈ నెల 17న, పాఠశాలకు వెళ్లని పిల్లలకు మాప్-అప్ డే ఈ నెల 24న ఇవ్వాలని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసిందని, వారి సూచనలను అనుసరించి సదరు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో గల విద్యార్థీ, విద్యార్థినులు అందరికీ ఈ మాత్రలు వేసుకునేలా చూడాలని డీఈఓ ఆ ప్రకటన లో తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాత్రలను ఇంటికి ఏ ఒక్కరికీ ఇవ్వరాదని తెలియజేశారు.

## వేలంకలో దేవరమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహా అన్నసమరాధన



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వేంచేసియున్న ఎరికిరెడ్డి కుటుంబీకుల ఆడపడుచు శ్రీ శ్రీ శ్రీ దేవరమ్మ తల్లి అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో సుమారు 3000 మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారితో పాటు ఆలయాన్ని పచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. 11 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడంలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పుర వీధుల్లో ఊరేగించడంతో పాటు భజన కీర్తనలు,విశేష పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలందరూ పాల్గొని అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి మా ఇంటి ఇలవేల్పు అయిన దేవరమ్మ అమ్మవారి సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియచేసారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దేవరమ్మ అమ్మవారు ప్రసిద్ధికెక్కారని, కొలిచిన వారిని కంటికి రెప్పలా కాపాడే దేవరమ్మ అమ్మవారి సంబరాలు గ్రామ ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసికెళు తున్నామని వివరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకి,ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. దేవరమ్మ అమ్మవారి కృపా కటాక్షాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## నిద్రపోతున్న హుకుంపేట పంచాయతీ! -భూకబ్జాగాళ్ళ కళ్ళు..ఆ స్థలాలపైనే

- నిద్రలేపండి..లేకుంటే-ఒక్క పంచాయతీ స్థలం మిగలదు
- హెచ్చరిక బోర్డులు పీకేశారు..ఇక ఆక్రమణకు సిద్ధం
- అధికారులూ..కాస్త నిద్ర వీడండి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామ పంచాయతీ అధికారులు గుర్రు పెట్టి నిద్రపోతున్నారు. పంచాయతీ పాలకులు లేనే లేరు. ఉన్న పంచాయతీ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. గ్రేడ్ వన్ పంచాయతీ. సమస్యలు కూడా అదే స్థాయిలో తిష్టవేసినా ఒక్కరూ పట్టించుకోరు. కనీసం గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాల (కమ్యూనిటీ పర్పస్ కు కేటాయించిన) పై భూకబ్జాదారుల కళ్ళు పడినా.. గమనించకపోవటం దారుణం. ఇటీవల నాగిరెడ్డి నగర్ పార్కు స్థలం కబ్జాకు గురవ్వడం..దానిని మళ్ళా స్వాధీనం



చేసుకోవటానికి గ్రామ పంచాయతీ పడరాని పాట్లు పడ్డా..ఇంకా అధికారులకు కనువిప్పు కలగలేదంటే ఏమనుకోవాలి. తాజాగా హుకుంపేట జంక్షన్ (రైల్వేస్టేషన్ రోడ్డు) కల్వర్టు కు కూత వేటు దూరంలో..హైవేకు సమీపంలో కుడి ప్రక్కన పంచాయతీ స్థలం ఉంది. అది పార్క్ కోసం కేటాయించారు. నిజానికి పార్కుకు తక్కువ, ఆవాసానికి ఎక్కువ. బ్రహ్మాండమైన స్థలం. ఇప్పుడు భూబకాసురుల కళ్ళు ఆ స్థలంపై పడింది. ఇప్పుడంటే ఇప్పుడు కాదు. ఎప్పటినుంచో పడ్డాయి. ఒక దశలో అక్కడ హడావుడిగా ఒక భవనంలాంటిది నిర్మించేయటానికి సన్నాహాలు కూడా చేశారు. ఈ విషయాన్ని మీడియా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో ఒక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. "ఇది హుకుంపేట గ్రామ పంచాయతీ స్థలం. దీనిపై సర్వ హక్కులూ పంచాయతీవే".. అంటూ ఓ నాలుగు లైన్లతో హెచ్చరిక బోర్డు పెట్టారు. కొన్నాళ్ళు బాగానే ఆ బోర్డు హెచ్చరిక పనిచేసింది. ఇప్పుడు ఆ బోర్డుపై ఉన్న హెచ్చరికను చింపేశారు. ఖాళీ బోర్డు కనిపిస్తోంది. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నట్టు అచ్చేదనంగా ఉన్న ఆ బోర్డు వెక్కిరిస్తూ కనిపిస్తోంది. ఇప్పుడు నేను ఖాళీ బోర్డునే. పట్టించుకోకుంటే..ఈ స్థలమే మాయమవుతుందని చెప్పకనే హెచ్చరిస్తోంది. ప్రస్తుతం ఆ జాగాలో ఇసుక, ఇటుక తదితర సామాగ్రితో నిండుగా కనిపిస్తోంది. అడిగే వారు లేరు. అడ్డుకునే వారూ లేరు.

### అంతా మాయ..రాజకీయ మాయ..

హుకుంపేట పంచాయతీ విషయానికి వస్తే..అధికారులు కన్నా..రాజకీయ నాయకులు హడావిడి ఎక్కువ. అధికారులను రాజకీయ నాయకులు శాసిస్తున్నారో..రాజకీయ నాయకుల ఆదేశాల మేరకు అధికారులు విధులు నిర్వవహిస్తున్నారో తెలియదు. ఇంకో విచిత్రమేమిటంటే..అధికారులను క్రింది స్థాయి సిబ్బంది శాసిస్తున్నారేమో అన్నట్టు ఇక్కడ వ్యవహారం నిశితంగా గమనించే ఎవరికైనా అనుమానం కలగకమానదు. ఎందుకంటే.. పంచాయతీ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో హుకుం జారీ చేస్తూ కనబడతారు. పంచాయతీ ఈఓని కూడా పట్టించుకోరు. పట్టించుకోరు అంటే..ఆమె మాటకు విలువ ఇవ్వరట. అరరే..ఇదేమి సిబ్బంది అని ఆశ్చర్యపోతున్నారా..ఒక్కసారి హుకుంపేట పంచాయతీకి వెళ్ళి చూస్తే మీకే అర్ధమవుతుంది. ఒకాయన సెలవు పెట్టారు. ఆయనకు బదులు డమ్మీగా ఒకరుంటారు. ఆ డమ్మీ పేరుకే. ఎటువంటి విధులు నిరతవహించరు. శానిటరీ సూపర్ వైజర్లు బిల్లు కలెక్టర్ల అవతారం..బిల్లు కలెక్టర్లు శానిటరీ సూపర్ వైజర్ అవతారం.. మరొకరు మండలాధికారికి 'ఆల్ రౌండర్' గా. అంటే మండకాధికారి కుర్చీలో కూర్చోడు కానీ..కంటి చూపుతో మొత్తం సిబ్బందిని శాసించేస్తాడట. ఇది పలువురు సరదాగా చెప్పుకుంటున్నా..అందులో నిజం లేకపోలేదు. నిప్పు లేకుండా పొగ రాదుగా.

### రాజకీయ ఆధిపత్యం కోసం..

రాజకీయ పార్టీలు ఎన్ని ఉన్నాయో ఠక్కున చెప్పేయవచ్చు కానీ..హుకుంపేట లో రాజకీయ నాయకుల మధ్య గ్రూపులు ఎన్ని ఉన్నాయో చెప్పడం కష్టమే. కారణం ఆధిపత్య పోరు. అందరూ కలసి ఉన్నట్టే కనిపిస్తారు. కానీ ఎవరి వ్యూహాలు వారివి. ఒకరికి తెలియకుండా ఒకరు చక్రం తిప్పేస్తారు. ఇదిగో..ఇప్పుడు హుకుంపేట ఇలా తగలడటానికి కారణం కూడా ఆ వర్గ వైషమ్యాలే. ప్రజల కోసం పనిచేస్తే సంతోషమే. కానీ..ప్రజా సమస్యలను గాలికొదిలేసి..నేను చెప్పేదే వేదం, శాసనం అనే అహంకార దర్పంతో ఎవరికి వారు వ్యవహరించే ధోరణి కారణంగా హుకుంపేటలో సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టి సారించాలని హుకుంపేట గ్రామస్థులు కోరుతున్నారు.

## రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న కేంద్రంపై నిరసన చేస్తాం



**మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం**

**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 13.** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాలరాస్తుందని ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కేంద్రంపై నిరసన తెలియజేయడం జరుగుతుందని రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బుద్ధ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వామపక్ష పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం ను కలిసారు. ఈ సందర్భంగా జెడి శీలం మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారిచే దుర్మార్గ ప్రయత్నం చేస్తుందన్నారు. యూపీఏ 1 లో వామపక్ష పార్టీలు మద్దతుతో అనేక చట్టాలు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీల హక్కుల కోసం అటవీ పరిరక్షణ చట్టం, ప్రతి ఒక్కరికి విద్య మూలమని విద్యా హక్కు చట్టాన్ని, మానవ హక్కుల చట్టాన్ని రాజ్యాంగంలో అంబేద్కర్, గాంధీ గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా ఆజాద్, బాబు రాజేంద్రప్రసాద్ వంటి ప్రముఖులు రాజ్యాంగం ద్వారా కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కులం మతం చూడరని మానవీయత మానవులంతా సమానం అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని హక్కును తొలగించిందని ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జెడి శీలం డిమాండ్ చేశారు. గత పదిహేళ్లుగా ఈ పథకం నీరు కారుతుందని దుర్మార్గంగా మహాత్మా గాంధీ పేరును తొలగించి హక్కుల సత్యాన్ని కేవలం పథకంగా మార్చాలని ఆరోపించారు. ఈ పథకానికి బడ్జెట్లో కూడా నిధులు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు. పని హక్కు ఎందుకు తీసేసారంటే కూలి పని చేసుకునే వ్యక్తి తనకు పని కావాలని గ్రామపంచాయతీలో రాసిస్తే 15 రోజుల్లోగా తనకు పని హక్కుగా కల్పించాలి, లేకపోతే డబ్బులు ఇవ్వాలి ఆ హక్కు నేడు తీసేసారన్నారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీలే వారికి కావలసిన రోడ్లు, వ్యవసాయ అవసరమైన కుంటలు, చెరువులు, పంట బోదులు, బిల్డింగులు వంటి అవసరాలకు గుర్తించి నిర్ణయాలు చేసేవారన్నారు. అంచనాలు పంపించడంతో అధికారులు పనులు కల్పించే వారన్నారు. ఇప్పుడు అధికారం గ్రామపంచాయతీ లేదని గ్రామాల్లో ఏ పని జరగాలన్న ఆ మూర్ఖపుపని కేంద్రంలో ఉంటున్నటువంటి మోడీ చేస్తారన్నారు. రాజీవ్ గాంధీ తీసుకు వచ్చిన రిజర్వేషన్ బీసీ,ఎస్సీ మహిళలు బిజెపి పవన్ కళ్యాణ్ టిడిపి చంద్రబాబు అంటూ బ్రహ్మరథం పట్టేవారు గమనించుకోవాలన్నారు. మీకు ఉన్నటువంటి ఓటు హక్కు తీసివేస్తున్నారని మీకున్న అధికారులు తీసి వేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కు పూర్తిగా 100% నిధులు కేంద్రం ఇవ్వాల్సి ఉండగా 60 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. మిగతా 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించుకోవాలని తెలిసి కూడా మన పార్లమెంటు సభ్యులు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఇది రాష్ట్రాల అధికారాలకు ద్రోహం చేసిన బిల్లు అది మార్చండి అని 100% నిధులు మీరే ఇవ్వాలని పంచాయతీ హక్కుల్ని కాపాడండి అడిగే లీడర్ లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, వామపక్షాల నాయకులు, ప్రజాసంఘాలు ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాల్ని వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జెడి శీలం తెలిపారు. ముమ్మిడివరం పోలమ్మ చెరువు గట్టుపై గతంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు విగ్రహాలను యధావిధిగా అధికారులు పునర్ నిర్మించాలని జెడి శీలం అధికారులను డిమాండ్ చేశారు. సిపిడబ్ల్యు స్కీం నిర్మాణంలో చెరువు త్రవ్వడం వల్ల విగ్రహాలు ధ్వంసం అయ్యాయని నాణ్యతలేని నిర్మాణాలు వల్లే సిపిడబ్ల్యు స్కీం గోడలు కృంగిపోయాయని స్థానిక నాయకులు శీలం దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు జెడి శీలం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహానికి జెడి శీలం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డీ నాగేశ్వరరావు, పచ్చమట్ల ఉదయ భాస్కర్ వర్మ, దివి వెంకన్నబాబు, గద్దం సురేష్ బాబు, ధోనిపాటి విజయలక్ష్మి, గోడి భాస్కరరావు,కుప్పిశెట్టి బాలకృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు కాశి బాబు జగజీవన్ రావ్, ఆర్ పి.ఐ నాయకులు ధోనిపాటి ఆంజనేయులు, సిఐటియు నాయకులు జి.దుర్గాప్రసాద్, సఖి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో 11 ఇళ్లు దగ్ధం-10 లక్షలు ఆస్తినష్టం

**రోడ్డున పడ్డ 14 కుటుంబాలు**



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 13:** వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని రోజువారీ కూలీలు.. పనికి వెళ్ళందే పూట గడవని పరిస్థితి... రోజంతా కష్టపడి పని చేసి వచ్చిన ఆదాయంలో కొంత దాచుకుంటూ భవిష్యత్ పై గంపెడు ఆశలతో కళలు గంటున్న వారిపై అగ్నిప్రమాదం కన్నెర్ర జేయటంతో వారంతా రోడ్డున పడ్డారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం లోని మామిడికుదురు గ్రామం ఆల్ క్యాస్ట్ కాలనీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో 11 ఇళ్లు దగ్ధం కాగా 14 కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు. సుమారు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్టు రాజోలు అగ్ని మాపక శాఖ అధికారి కే .ఎన్.వి.రమణ తెలిపారు. కాలనీకి చెందిన కావాడి మురళీకృష్ణ టీ పెట్టుకుందామని గ్యాస్ స్టవ్ వెలిగించి వదిలేయడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. మొదటగా మురళీకృష్ణ ఇల్లు అంటుకుని అగ్నికి ఆహుతి కావడంతో మంటలు వ్యాపించి ప్రక్కనున్న ఇల్లు అంటుకోసాగాయి. పక్కనే ఉన్న చెరువు నీటితో స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ప్రమాదంలో డిగ్రీలు చదివి భవిష్యత్తుపై గంపెడు ఆశలు కొట్టుకుని జీవితంలో స్థిరపడాలని ప్రయత్నంలో ఉన్న గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ సర్టిఫికెట్లను అగ్ని కీళ్లలో దహనం కావడంతో దుర్గాప్రసాద్, కార్తీక్ బాధపడుతున్న తీరు చూపరులను కంట తడిపెట్టించింది. అసెంబ్లీ సమావేశాలో ఉన్న పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అగ్ని ప్రమాద ఘటన పై ఆరా తీశారు. బాధితులకు కూటమి నాయకులు అండగా నిలవాలని సహాయ సహకారాలు అందించాలని అధికారులను సూచించారు. నిరాశ్రులైన బాధిత కుటుంబాలకు తక్షణమే రేషన్ బియ్యం అందించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తహశీల్దారు సునీల్ ను ఆదేశించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పల్లెల్లో పారిశుధ్యం పట్టించుకోండి పాలకులు

- గుర్రపాలెంలో అస్తవ్యస్థంగా పారిశుధ్య నిర్వహణ
- ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలన్న
- బి. ఎస్.పి జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కాకినాడ జిల్లా అడ్వైజర్ నాగేశ్వరరావు గుర్రంపాలెం గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఏ పేటలోకి వెళ్ళిన ఏ వీధిలోకి వెళ్లిన పారిశుద్ధ్యం చాలా అద్వాన్నంగా కనబడింది ఎక్కడకక్కడే రోడ్లపై నీరు రావడం కొన్నిచోట్ల నీరు నిలవడం ఇలా దర్శనమిస్తూ గ్రామమంతా పారిశుద్ధ్యం నాట్యమాడుతుంది. అయితే ఒక ప్రక్కన పారిశుద్ధ కార్మికులకు జీతాలు లేక పంచాయతీ అకౌంట్లో డబ్బులు ఉన్నా తీయలేని పరిస్థితి. గతంలో వైసిపి పార్టీకి సంబంధించినటువంటి ప్రెసిడెంట్లు ఉండడం వలన అలాగే అధికారం ఉన్న ఈ కూటమి ప్రభుత్వం పని చేయలేని పరిస్థితి.గడచిన ఈ 18 నెలల నుండి ప్రతి గ్రామము కూడా అల్లాడిపోతూ ఉంది. ప్రజలందరూ కూడా ఎంతో నిరాశ చెందుతూ గ్రామాలలో ఏ పనులు చేయలేక చేయగలిగిన చేయడానికి డబ్బులు ఉన్నా దానిని బయటకు తీయలేక ఓపక్క అధికారులు మరోపక్క కూటమి నాయకులు ఓ ప్రక్క ప్రస్తుత కొనసాగుతున్న వైసిపి ప్రెసిడెంట్లు తో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాకాలం అంతా దోమలతో అనేకమైనటువంటి మలేరియా వ్యాధులతో బాధపడుతూ ఈ ఎండాకాలంలో కూడా సరైనటువంటి గ్రామాలకు సంబంధించినటువంటి పనులను పూర్తి చేయలేక అధికారులు ఉండి ఉన్నట్టుగా వ్యవహరిస్తూ ఏ ఒక్క అధికారి కూడా చొరవ తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేసే పనిని విరమించుకుంటున్నారు గ్రామాల పరిస్థితి ఎలా ఉందంటే రెంటికి చెడ్డ రేవడి లా తయారయ్యింది. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు గ్రామాలపై గ్రామపంచాయతీల పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపించాలని అలాగే ఈరోజు ఇదే గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే కార్యక్రమాన్ని కూడా ఇక్కడ నిర్వహించడం జరిగింది. ఇక్కడికి వచ్చిన అధికారులకు ఈ పారిశుధ్యం కనిపించలేదా అక్కడికి వచ్చినటువంటి ఈ నాయకులకు ప్రజల సమస్యలతో పాటు గ్రామ పారిశుద్ధ్యం గ్రామ అభివృద్ధి కుంటుపడిపోతున్న ఇటువంటి కార్యక్రమాలు చేసే ముందు గ్రామాన్ని కూడా ఒక్కసారి అంతా సందర్శించి అప్పుడు ఈ సమస్యల పరిష్కార వేదిక అనేది నిర్వహించే బాగుంటుందని ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు తెలియజేశారు.

# గుర్రంపాలెంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది అని జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీనుమణి బాబు అన్నారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామ సచివాలయం కార్యాలయం లో మీకోసం కార్యక్రమం ప్రతి శుక్రవారం గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంటారని ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం పొందవచ్చు అని ఆయన అన్నారు. ఈ వేదికను ఉపయోగిం చుకుని గ్రామంలోని ప్రజలందరూ మీ సమస్యలను, గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పిలా మహేష్ దాట్ల సూరిబాబు రాజు , పడాల రాంబాబు, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, పోంద్రు బాలనాగు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**రామచంద్రపురం సర్పంచ్ తుమ్మలపల్లి గుణశేఖర్ అధ్యక్షతన**



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** భూమితో పాటుగా సమస్త ప్రకృతిని స్త్రీమూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు రామచంద్రపురం సర్పంచ్ తుమ్మలపల్లి గుణశేఖర్ అధ్యక్షతన తామరాడ గ్రామంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న జరుపుకుంటారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి, 'భారత కోకిల'గా పిలవబడే సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మహిళా సాధికారతను ప్రోత్సహించడం మరియు సామాజిక మార్పులో మహిళల పాత్రను గుర్తించడం.భూమితో పాటుగా సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు మన భారతీయులు మాతృదేవోభవని దైవంగా పూజిస్తాం మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగం అంటూ ఉండదంటే అతిశయోక్తి కాదు తల్లిగా గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి కుటుంబ సభ్యురాల నుండి సమాజ నాయకురాలి వరకు మహిళా పాత్ర అద్భుతమైనది మహిళ అంటే కేవలం ప్రేమ సహనం త్యాగమే కాదు అన్ని రంగాలలో నాణ్యత సామ–ర్థ్యం కలిగి ఉన్నారని కలిగి ఉన్నారని రమేష్ అన్నారు మహిళలకు దుస్సాల్వాలతో సన్మానం చేసి స్వీట్ బాక్సు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి





- వివిధ శాఖలు టాక్స్ లు ద్వారా రావలసిన బాకాయిలను ఖజానాకు జమచేయించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి.
- ఆదాయ వనరులను పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించాలి.
- జిల్లా కమర్షియల్ టాక్స్ కో-ఆర్డినేషన్ (రెవిన్యూ వచ్చే శాఖలు) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం ...

**ఏలూరు, ఫిబ్రవరి 13(మనసులో మాట) :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కమర్షియల్ టాక్స్ కో–ఆర్డినేషన్ ( రెవిన్యూ వచ్చే శాఖలు) జిల్లా కలెక్టరు అధ్యక్షతన కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రెవిన్యూ వచ్చే శాఖలు వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులోగా రావలసిన బకాయిలను ప్రభుత్వ ఖజానాకు జమ చేయించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కమర్షియల్ టాక్స్, జిల్లా సివిల్ సప్లై, మైన్స్, పోలీసు శాఖలతో జాయింటు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, రెవిన్యూ వసూళ్లలో ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పురోగతిని సాధించాలన్నారు. ప్రతి నెల రెండవ వారంలో జిల్లా కలెక్టరేటులో ఒక సమావేశాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రెవిన్యూ వసూళ్ల ప్రగతిని, వచ్చే నెలలో రెవిన్యూ వసూళ్లపై ఈ సందేశంలో శాఖలు వారీగా చర్చిస్తామని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా సమావేశం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జీఎస్టీ ఏరియర్సు 249 కేసులు ద్వారా రూ 24 కోట్లు రావాల్సిఉందని శాఖలు వారీగా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవిన్యూ రికవరికీ కావలసిన సహకారం పూర్తిస్థాయిలో సమకూర్చుకుని, మంచి ప్రగతిని సాధించాలన్నారు. సరుకులు ఎగుమతులు అయ్యి రవాణా అవుతున్న వాహనాలకు వే బిల్లులు, బిల్లులు, చెక్ చెయ్యాలని, సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాట్లు చేసి సమర్థవంతంగా తనిఖీలు చెయ్యాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు, ఆర్అండ్‌ఆర్ ప్యాకేజీ భారీ, చిన్నతరహా పనులకు కాంట్రాక్టరుకు చెల్లించిన సొమ్ములు జమ అయినది వెరిఫై చేసి, వీటిద్వారా రావలసిన టాక్స్ జమ అయిందా పరిశీలన చెయ్యాలని అన్నారు. ఏపీ డబ్ల్యూ ఐడిసి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్,గృహనిర్మాణ శాఖలుతో ఒక కమిటీ ఏర్పడి ఎప్పటికప్పుడు వెరిఫై చేసి పూర్తిస్థాయి–లో నివేదికలు ఇవ్వాలని ఆదేశించామన్నారు. కమర్షియల్ టాక్స్ విభాగానికి, రెవిన్యూ వచ్చే శాఖలకు సంబంధించిన పన్ను వసూళ్ల పురోగతి, బకాయిలు వసూళ్లు, జీఎస్టీ అమలు, ఈ–వే బిల్ తనిఖీలు, అక్రమ రవాణా నియంత్రణ చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించామని తెలిపారు. ఆదాయ వనరులను పెంచేందుకు అధికారులు సమన్వయంతో పని, లక్ష్యాలను అధిగమించాలని సూచించామని తెలిపారు. పన్ను ఎగవేతలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు, వ్యాపార వర్గాలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించామని తెలిపారు. ప్రభుత్వ ఆదాయం పెంపు లక్ష్యంగా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని పేర్కొన్నారు. వివిధ శాఖలు పరిధిలో పెండింగులో ఉన్న పన్నులు, ఫీజులు, లీజులు మరియు ఇతర బకాయిలు వివరాలను సమగ్రంగా పరిశీలించి, వసూళ్ల ప్రక్రియను వేగవంతం చెయ్యాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆదాయం పెంచేందుకు అనుసరించ వలసిన మార్గాలుపై సమీక్షించడం జరిగిందని అన్నారు. ఖనిజాలు, ఇసుక, భూములు లీజులు, వాణిజ్య పన్నులు, స్టాంపు డ్యూటీలు వంటి వనరులు ద్వారా ఆదాయం పెంపు సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు వినియోగాన్ని మెరుగు పరచడం, లీజులు పారదర్శకంగా నిర్వహించడం, డిజిటల్ పద్ధతుల్లో వసూళ్లు చేయడం ద్వారా ఆదాయం పెంపు సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించిన వసూళ్ల లక్ష్యాలను నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చెయ్యాలని స్పష్టంచేసినట్లు తెలిపారు. నెలవారీ సమీక్ష సమావేశాలు నిర్వహించి పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు.

# పెదపూడి మండలంలో జోరుగా అక్రమ మట్టి రవాణా



**పెదపూడి, (మనసులో మాట) ఫిబ్రవరి 16;** పెదపూడి మండలం కాంగ్రేగుల కేంద్రంగా పరిసర గ్రామాల నుండి కోట్లాది రూపాయల అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. రెవెన్యూ, పోలీస్, గనుల శాఖ అధికారులు పట్టి పట్టనట్లు, చూసి చూడనట్లు వ్యవహరించడంతో మట్టి మాఫియా యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా కొనసాగించడం బహిరంగ రహస్యమే. ప్రభుత్వానికి పైసా ఆదాయం లేకుండా బడా వ్యాపారులు మాత్రం మట్టి రవాణా కొనసాగిస్తూ, కోట్లాది రూపాయల వ్యాపారం సాగించడం జరుగుతోంది. శుక్రవారం కైకవోలు గ్రామంలో పంట పొలాల నుండి జెసిబి లతో తవ్వి, ట్రాక్టర్లతో రోడ్డుకు పెద్ద ఎత్తున మట్టి రవాణా సాగిస్తున్నారు. రాత్రివేళ లారీలతో మట్టిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు భారీగా తరలిస్తున్నారు. రియల్ ఎస్టేట్ లకు, పామ్ ఆయిల్ తోటలకు, భవన నిర్మాణాలకు, పూల తోటలకు, ప్రధానంగా ఇటుక బట్టీలకు పెదపూడి మండలం నుండి పెద్ద ఎత్తున మట్టి రవాణా సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. అక్రమ మట్టి వ్యాపారులకు పెదపూడి మండలంలో రెడ్ కార్పెట్ స్వాగతం లభించడంతో జిల్లాలోని అనేకమంది మట్టి వ్యాపారం కోసం పెదపూడి మండలంకు తరలిరావడం విశేషం. అక్రమ మట్టి రవాణా పై ఇప్పటికైనా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# సోషల్ మీడియా పోస్టులపై అప్రమత్తతంగా ఉండాలి

**డీఎస్పీ ప్రసాద్**



**అమలాపురం( మనసులోమాట) ఫిబ్రవరి 13:** సోషల్ మీడియా వేదికలపై చేసే పోస్టులు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు, వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు శుక్రవారం అమలాపురంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో సోషల్ మీడియా దుర్వినియోగం, శాంతిభద్రతల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు, మత విద్వేషాలను పెంపొందించే సందేశాలు ప్రచారమైతే ఆ గ్రూప్ అడ్మిన్‌లే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యంతరకర పోస్టులను గుర్తించిన వెంటనే అడ్మిన్‌లు వాటిని తొలగించాలని ఆదేశించారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా ఫేక్ న్యూస్‌ను షేర్ చేయడం వల్ల శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లుతుంది. ఇలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు.వ్యక్తిగత దూషణలు, మహిళల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు పెడితే ఐటీ చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని డీఎస్పీ స్పష్టం చేశారు. సమాజంలో అశాంతిని రేకెత్తించే ప్రయత్నాలు ఎవరు చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# దేవుడిచ్చిన మానవజీవితాన్ని చేజేతులారా పాడు చేసుకోవద్దు

**లిటిల్ ఫ్లాక్స్ పెంతోకోస్త మహాసభలోపాటంశెట్టి సూర్యచంద్ర**



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జీవితం.అటువంటి మానవ జీవితాన్ని చేజేతులారా పాడు చేసుకుని చింతించవద్దని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. బూరుగుపూడి గ్రామంలో పాస్టర్ డేవిడ్ అభిషేకం పర్యవేక్షణలో లిటిల్ ఫ్లాక్స్ పెంతుకోస్త మహాసభలో పాల్గొని దేవుడు ప్రసాదించిన మన శరీరాన్ని మనం కాపాడుకోవాలని సారా, బ్రాందీ, చుట్ట బీడి ,సిగరెట్ , గంజాయి,పాన్ పరాగ్ ,వ్యభిచారం , సోమరితనం వంటి దుర్వ్యసనాలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఆదర్శంగా జీవించాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. పాస్టర్ అభిషేకం సేవలను ఈ సందర్భంగా అభినందించారు మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ పరోపకారం దిశగా ఆలోచించాలని కష్టాల్లో ఉన్నవారిని, రోగగ్రస్తులను ఆదుకోవాలని, అందరూ సన్మార్గంలో నడిచే విధంగా మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు

# బలివే ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**ఏలూరు/ ముసునూరు, ఫిబ్రవరి 13(మనసులో మాట) :** ముసునూరు మండలం బలివే మహా శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించేందుకు శుక్రవారం బలివే ఆలయానికి చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, ఆలయ పాలక వర్గం, కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు, మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్థసారథి అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని,. తీర్ధ, ప్రసాదాలను అర్చకులు అందించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కొండరాజుల బాబు ఆలయాని దర్శించుకున్న...

## వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ఏలేశ్వరం మండలం రమణయ్యపేట లోగలగిరిజన తెగల ఆరాధ్య దైవం కొండ రాజుల బాబు ఆలయాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు శుక్రవారం దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ రమేష్ రాజు ముద్రగడ గిరిబాబు కి సాదర స్వాగతం పలికారు. అనంతరం కొండరాజులు బాబు ఆలయంలో ముద్రగడ గిరిబాబు తో పాటు మండల వైసీపీ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముద్రగడ గిరిబాబుకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టా సుబ్బారావు, పడాల అప్పారావు దొర, సిరికోటి రామారావు,వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్, పార్టీ కన్వీనర్లు, శిడగం వెంకటేశ్వరరావు, గొల్లపల్లి సురేష్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, బిసెట్టి అప్పలరాజు, గుల్లంపూడి గంగాధర్, చంటిబాబు, గుమ్ములూరు వెంకటరమణ, సఖిరెడ్డి బుజ్జి, కాలారి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ఇమేజ్ కార్యక్రమ నిర్వహణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్వర్యంలో పబ్లిక్ ఇమేజ్ సేవా కార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ ఆధ్వర్యంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ చే రోటరీ సభ్యుల వాహనాలపై ధరించే రోటరీ స్టిక్కర్స్ ను శుక్రవారం రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి ఆవిష్కరించారు. క్లబ్బు ప్రత్యేక సమావేశం ఉపాధ్యక్షులు మాజేటి పవన్ అధ్యక్షతన రోటరీ సమావేశ మందిరంలో జరిగింది. రోటరీ సభ్యులు తమ వాహనాలకు ఏర్పాటు చేసే ప్రత్యేక రోటరీ వీల్ స్టిక్కర్లను సభ్యులందరికీ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ ప్రకటించారు. డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో గత 8 మాసాలుగా అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఉదయ్ చక్రవర్తి,చిరంజీవి రెడ్డి, నల్లమిల్లి మాచారెడ్డి, భూపేంద్ర, దాసరి సాయి కృష్ణ, పరశు రామ్, సోనీ బుజ్జి, ఉమామహేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.



# జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడిగా కేదారశెట్టి నాగేశ్వరరావు.

**రౌతులపూడి, (మనసులో మాట )ఫిబ్రవరి 13 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడుగా రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామానికి చెందిన కేదారి శెట్టి నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేదార్ శెట్టి నాగేశ్వరరావు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిపాడు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ గిరిబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాగేశ్వరరావు అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# వీధి కుక్కల స్వైరవిహారం: పది మందికి తీవ్ర గాయాలు





**అనపర్తి( మనసులో మాట) ఫిబ్రవరి 13:** అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. గ్రామంలోని వీధుల్లో ఒక్కసారిగా రెచ్చిపోయిన ఒక పిచ్చి కుక్క కంటబడిన వారందరిపై దాడి చేస్తూ భీభత్సం సృష్టించింది. చిన్నారులు, వృద్ధులే లక్ష్యంగా, ఈ దాడిలో సుమారు పది మందికి తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా ఆడుకుంటున్న చిన్నపిల్లలు, వీధిలో నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకుని కుక్క కరవడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. తాడి శ్రీ ప్రశాంత్ రెడ్డి (4), తాడి సావిత్రి(75), గొలుగూరి సక్కుబాయి(65), కొవ్వూరి యమున శ్రీ (4) తదితరులు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక అనపర్తిఏరియాఆసుపత్రికితరలించారు. ప్రస్తుతం బాధితులు యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు తీసుకుంటున్నట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా మండలంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని, రోడ్లపైకి రావాలంటేనే భయం వేస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల స్పందన కోరుతున్న ప్రజలు. ఈ ఘటనపై స్పందించి, తక్షణమే పంచాయతీ మరియు మండల అధికారులు చర్యలు చేపట్టాలని, మహేంద్రవాడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.

# రెడ్ బుక్ అంటే.. తాట తీసే రోజులొస్తాయి -విశ్రాంత న్యాయమూర్తి జడ శ్రావణ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రజలకు పాలన అందివ్వాలే తప్పా..మన ఇష్టం వచ్చినట్లు రెడ్ బుక్..రౌడీయిజం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని విశ్రాంత జడ్జి, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ మండలించారు. స్థానిక సెంట్రల్ జైలులో మాజీ మంత్రి అంబటి రాంబాబుతో భేటీ అనంతరం.. జైలు బయట మీడియాతో ఆయన మాట్లాడారు. అంబటి అరెస్టు అన్యాయమన్నారు. తమ సహ న్యాయవాది అంబటిని వ రావు ర్ఖం చే ంద ుకు వచ్చినట్టు చెప్పారు. న్యాయవాదులకే ఈ రాష్ట్రంలో రక్షణ, హక్కులూ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. చేయని తప్పుకు 70 సంవత్సరాల వ్యక్తిని పోలీసులు వచ్చి అరెస్టు చేస్తున్నప్పుడు ఆవేశంతో ఒక మాట అని ఉండొచ్చునని, దానికి తప్పయిందని నిజాయితీగా అంగీకరించినా ఇలా అరెస్టు చేయడం ఎంత వరకూ భావ్యమని అంబటి ప్రశ్నించిన తీరు తనని కలచివేసిందన్నారు. బెయిల్ వచ్చినా..ఎప్పటి కేసో వెలికితీసి మళ్ళా అరెస్టు చేయటం కక్ష సాధింపు చర్య కాక మరేమిటని శ్రావణ్ ప్రశ్నించారు. అంబటికి, ఆయన కుటుం బానికి మేమంతా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ చర్యలపై ప్రశ్నించే వారిని వివాదాలు సృష్టించి అరెస్టు చేస్తారా?..ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు అన్నీ కలిసి పాలక పక్షంపై పోరాడాలని, అప్పుడే ప్రజాస్వామ్యం నిలుస్తుందన్నారు. అంబటి ఇంటిపై ఒక మహిళా ఎమ్మెల్యే మారణాయుధాలు చేతబూనిన మందీ మార్బలంతో దాడికి దిగితే సీఎం ఏం చేస్తున్నారు?, హోం మినిస్టర్..మహిళేగా ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. అంబటి ఇంట్లో మహిళలు ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటే..మహిళలను వేధిస్తే నార తీస్తానన్న నాయకుడు ఎక్కడున్నాడని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్, లోకేష్, హోం మినిస్టర్.. సమాధానం చెప్పాలన్నారు. లడ్డూ కల్తీ అంటూ ఏకంగా దేవుడినే అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేద్దామంటే..కుదరదని జడా శ్రావణ్ తీవ్రంగా హెచ్చరించారు.

# డిస్ట్రిక్ట్ 103 జిల్లా క్యాబినెట్ రివ్యూ సమావేశం

- **డిస్ట్రిక్ట్ 103 జిల్లా క్యాబినెట్ రివ్యూ సమావేశం నిర్వహించిన గవర్నర్ తోలేటి సూర్యనారాయణ**

**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** జగ్గంపేట పెన్షనర్ల భవనం వద్ద ఈరోజు జిల్లా గవర్నర్ తోలేటి సూర్యనారాయణ అధ్యక్ష తన డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సమావేశం జరిగినది. సదరు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాస్ట్ గవర్నర్ మరియు ఏరియా కోఆర్డినేటర్ కొత్త కొండబాబు హాజరైనారు. ఈ సందర్భంగా గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ గత నెల 25న నా ప్రమాణ స్వీకారం జరిగిందని దాన్ని జయప్రదం చేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవి రాజు కి మిగిలిన పెద్దలకు,హాజరైన సభ్యులకు , స్థానిక హోం క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు జిల్లాలోని చాలా క్లబ్బులు చక్కగా పనిచేస్తున్నాయని అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, మెడికల్ క్యాంపులునిర్వహిస్తున్నారని వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట సభ్యులు రక్తదానం కూడా చేసారని, జిల్లాలలో పలు క్లబ్బుల కు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందని, అఫిలియేషన్ ఫీజులు కూడా చెల్లిస్తున్నారని, చాలా క్లబ్బులు నెల వారి రిపోర్టులు పంపడంలో అశ్రద్ధ చేస్తున్నారని ఇకపై వారందరిని చైతన్య పరచాలని క్యాబినెట్ సభ్యులకు సూచించారు. అనంతరం క్యాబినెట్ సభ్యులకు పని విభజన చేసి బాధ్యతలను అప్పగించారు జరిగిన కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సెక్రటరీ ఎం.మల్లేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గల నలుగురు డిప్యూటీ గవర్నర్ల కు ,జెడ్ సి లను కేటాయించి వారికి కూడా క్లబ్బు లను కేటాయించాలని , పని పంపిణీ చేయాలని తెలిపారు క్యాబినెట్ ట్రెజరర్ వెత్సా నాగ సత్య మాట్లాడుతూ ఇప్పటివరకు 12 క్లబ్బులు మాత్రమే అఫిలియేషన్ ఫీజులు చెల్లించడం జరిగిందని ,జిల్లాలో గల మిగిలిన అన్ని క్లబ్బులు అఫిలియేషన్ ఫీజు చెల్లించాలని ,గవర్నరు ఫోన్ పే కు 1000 రూపాయలు చెల్లించినట్లయితే రశీదు అందజేస్తామని తెలిపారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ట్ గవర్నర్ మరియు ఏరియా కోఆర్డినేటర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ సిక్కు క్లబ్ లకు బాధ్యులని కేటాయించి వాటిని సక్రమంగా పనిచేసేలా చూడాలని , నూతన క్లబ్ లను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. బులిటెన్ ఎడిటర్ ముమ్మిడివరపు సూర్యనారాయణ మూర్తి అలియాస్ సురేష్ మాట్లాడుతూ అన్ని క్లబ్బులు వెంటనే అడ్రస్సు లు పంపించాలని ఫోన్లు చేస్తున్నానని , చాలామంది ఇవ్వలేదని , అవి బులిటెన్ కు , ఇంటర్నేషనల్ కు కూడా చాలా అవసరమని కావున క్లబ్బు కార్యదర్శులు తక్షణం వీటిపై శ్రద్ధ చూపాలని వెంటనే పంపించాలని కోరారు. పిఆర్వో ఇల్ల బుద్ధాజి మాట్లాడుతూ ఐపి డాక్టర్ రవి రాజు మానస పుత్రిక అయిన ఐడి కం హెల్త్ కార్డులు అందరూ సభ్యులు తక్షణం పూర్తి చేసి క్లబ్ అధ్యక్షుడు సంతకం చేసిన అనంతరం డిస్ట్రిక్ట్ గవర్నర్ కి పంపించాలని తక్షణం ఈ పని పూర్తి చేయాలని తెలియజేసారు. జాలి వాకర్ పురె సూరన్నమాట్లాడుతూ కొన్ని క్లబ్బులు ప్రోటోకాల్ పాటించడం లేదని , ఇది చాలా ముఖ్యమని , ఇకపైన ఆ విధంగా జరగకూడదని , ఏవైనా సమస్యలు , సందేహాలు ఉన్నట్లయితే తక్షణం గవర్నర్ ని సంప్రదించాలని , కొందరు కాలర్ మరియు గ్రావెల్ కావాలని కోరారని అవి ఆర్డర్ ఇచ్చామని అవి వచ్చిన వెంటనే వారికి అందజేస్తామని , తప్పనిసరిగా జిల్లా క్యాబినెట్ సభ్యుల సలహాలు , సూచనలు పాటించాలని తెలియజేశారు. ఇంకనూ ఈ సమావేశంలో జిల్లా లో గల పలు సమస్యల పైన , కర్తవ్యాల పైన , వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇచ్చిన పలు సూచనలు సలహాలపై చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో క్యాబినెట్ సభ్యులతో పాటు పలువురు ముఖ్య నేతలు కూడా పాల్గొని తగు సలహాలు సూచనలు ఇచ్చిరి. వందన సమర్పణ తో సమావేశం ముగిసింది.



# వచ్చేది వైసీపీ ప్రభుత్వం..అంతకు అంతా చెల్లించేస్తాం

- **రాష్ట్రంలో రాక్షస పాలన, రెడ్ బుక్ రాజ్యాంగం పై ధ్వజమెత్తిన లోక్‌సభ మాజీ సభ్యుడు భరత్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** మరో రెండు మూడేళ్ళు..ఆ తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మా వైసీపీ పాలనే..అంతకంతకూ ఎవరెవరికి ఎంతెంత ఇవ్వాలో వడ్డీతో సహా తీర్చేస్తాం..ఎవరి రుణం మిగుల్చోకోమని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, లోక్‌సభ మాజీ సభ్యుడు మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం నగరంలోని సెంట్రల్ జైలులో మాజీ మంత్రి అంబటి రాంబాబుతో ములాఖత్ అయిన తరువాత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపరుస్తున్న లోకేష్ మన రాజ్యాంగాన్ని, అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని అవమానించడమే అన్నారు. ఇళ్ల పైన రౌడీ మూకలతో దాడి చేసిన వాళ్లపై కేసులు కట్టకుండా బెయిల్ పైన బయటకు పంపటం, అలాగే పొరపాటున నోటిమాట జారినందుకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై రాక్షసంగా దాడిచేయడం శోచనీయం అన్నారు. మాట జారినందుకు క్షమాపణ చెప్పినా కూడా.. లేనిపోని కేసులు బనాయించటం ప్రభుత్వం చేతకానితనం అన్నారు. పులి ఎక్కడున్నా పులే అని..సెంట్రల్ జైల్లో కాపు సింహం అంబటి రాంబాబుని బంధించినా గర్జన ఆగదని, ప్రజల మధ్యకు వచ్చి మరింత గర్జిస్తుందని..పాలకులు తట్టుకోలేరన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పైన సుమారు 47 కేసులు పెట్టడం అన్నది చాలా అమానుషమని, దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అధికారంలో ఉన్నారు కాబట్టి మీ ఇష్టం వచ్చినట్టు చెలాయిస్తున్నారు.. రేపటి రోజున జగనన్న సీఎం అవ్వడం ఖాయం..అప్పుడు మీ ముగ్గురు మూడు విమానాలు పట్టుకుని దేశాలు వదిలి పారిపోయే పరిస్థితి వస్తుందని భరత్ హెచ్చరించారు. తిరుపతి లడ్డూ విషయంలో మీకు అనుకూలంగా తీర్పు రాకపోయేసరికి ఇలాంటి అకృత్యాలకు కూటమి ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, దీనికి తగిన మూల్యం తప్పక చెల్లించాల్సి వస్తుందని భరత్ ఘాటుగా హెచ్చరించారు.



# జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా కాకినాడ జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటన



- **జర్నలిస్టు సంఘాలు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుతీవ్రంగా ఖండన**

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** అక్రిడిటేషన్ కొరకు ఏ సంఘమైన, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైనా డబ్బులు వసూలు చేసిన, డిమాండ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఉన్న కలెక్టర్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా పత్రికా ప్రకటన విడుదల చేయడాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుతీవ్రంగా శుక్రవారం ఖండించారు. కాకినాడ జిల్లా లో ఎవరైనా డబ్బులు తీసుకుంటే చట్టపరంగా శిక్షించాలి తప్ప అన్ని సంఘాలకు, అందరు సభ్యులకు ఆ మచ్చ వేయడం సరైన విధానం కాదనివారు అభిప్రాయపడ్డారు. కాకినాడ జిల్లాలోని జర్నలిస్టు సంఘాలైన ఏపీయూడబ్ల్యూజే, ఏపీడబ్ల్యూజేఎఫ్,జాఫ్, ఏపీజేఎఫ్, ఎపిఎంఎఫ్ సంఘాల అద్యక్షులు, మీడియా సంఘాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, కలెక్టర్ నామినేట్ చేసిన సభ్యులు, చిన్న, మధ్యతరహా పత్రికల అసోషియేషన్ ప్రతినిధులు, వారి అనుబంధ సంఘాలు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యుల జేఏసీ అత్యవసర సమావేశం శుక్రవారం నాడు కాకినాడలో నిర్వహించారు. దీనిలో పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఈనెల 12 తేది న ఇచ్చిన ఒక పత్రికా ప్రకటనపై ఏకగ్రీవంగా ఖండిస్తు తీర్మానం చేయడం జరిగింది. జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా కలెక్టర్ పత్రికా ప్రకటన ఉందని తీర్మానించారు. ఇది పొరపాటున జరిగిందా, ఉద్దేశపూర్వకంగా జరిగిందా అనేది తెలియపరచాలని తీర్మానించారు. ఎవరైతే డబ్బులు డిమాండ్ చేశారో వారిపై విచారణ చేసి కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని, అప్పటివరకూ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎమూకుమ్మడిగా రాజీనామా లు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ విషయంపై లిఖిత పూర్వకంగా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించాలని తీర్మానించారు. తదుపరి కార్యాచరణపై అన్ని జర్నలిస్టు సంఘాలు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైన ఎస్.కె దుర్రానీ, వి.నవీన్ రాజ్, వి.సాయినాథ్, శివన్నారాయణ రెడ్డి, త్రిమూర్తులు, కోనేటి శ్రీనివాస్, ముమ్మిడి లక్ష్మణ్, గునిపే శోభన్ బాబు, అంజి బాబు, కృష్ణంరాజు, పురె త్రినాధ్, దుర్గారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గిరియాంపేటలో స్వతంత్ర అభ్యర్థి తోట విస్తృత ఎన్నికల ప్రచారం

- మత్స్యకార గ్రామాలలో తోటకు బ్రహ్మరథం
- పూలు జల్లుతూ.. హారతులు ఇస్తూ మహిళలు ఘన స్వాగతం



**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 13:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అందరికంటే ముందుగా స్వతంత్ర అభ్యర్థి తోటరాజు ప్రచారంలో దూసుకుపోతున్నారు. యానాం శివారు గిరియాంపేటలో ప్రజా నాయకుడు తోటరాజు శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. గ్రామ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తోట రాజుకు పూలు జల్లుతూ, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. మత్స్యకార గ్రామమైన గిరియంపేటలో తోటరాజుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని తోట అభ్యర్థించారు. ఈ సందర్భంగా తోటరాజు మీడియాతో మాట్లాడుతూ గిరియంపేట యువతకు నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానన్నారు. అలాగే గ్రామంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్య, మౌలిక సదుపాయాలను సమకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. తనకు ప్రజలందరూ ఒక అవకాశం ఇవ్వాలని, కచ్చితంగా గిరియాశీ పేటను ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దు తానన్నారు. తనను గెలిపిస్తే చమురు సంస్థల సహకారంతోపాటు ప్రభుత్వ సహకారంతో గిరియాంపేటను ప్రముఖ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దు తానన్నారు. గ్రామంలో తనకు వచ్చిన ప్రజాధరణ జీవితాంతం మరువలేనని, భవిష్యత్తులో తన రుణం తీర్చుకుంటానని తోటరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో దండుప్రోలు రామకృష్ణ, కర్రీ పేర్రాజు, పెసింగి బాబి, మహిళా కార్యకర్త వీరలక్ష్మి, పెమ్మడి కాయరాజు,మల్లాడి దాసు, యానం శెట్టిబలిజ నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కడలి సుబ్రమణ్యం, విత్తనాల సత్యనారాయణ, సూరంపూడి చంద్రశేఖర్, బాబాసాహెబ్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతుల శివకృష్ణ, నందికి భాస్కర్ శ్రీనివాస్, బండారు పల్లంరాజు కోన సూరిబాబు, తోట శ్రీనివాసు, కృష్ణ, తోట పెదకాపు, బిక్కు, పండు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్జీల వెల్లువలో ప్రజా దర్బార్...286 ఫిర్యాదులు స్వీకరణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ నియోజకవర్గంలో ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా మారిన ప్రజా దర్బార్ కార్యక్రమం తురంగి గ్రామంలో విశేష స్పందన పొందింది. డ్రైవర్స్ కాలనీ దుర్గాదేవి ఆలయం వద్ద కాకినాడ రూరల్ టిడిపి కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వివరించారు. సందర్భంగా కటకం శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, ట్రై సైకిళ్లు, సీఎంఆర్ఎఫ్, చంద్రన్న బీమా తదితర అంశాలపై మొత్తం 286 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ మహిళ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి, బొబ్బిలి గోవింద్, మద్దు శ్రీను, రుతల రవి, కర్రీ శ్రీను, మాజీ కార్పొరేటర్ పలివెల్ల త్రిమూర్తులు, కోలా హరికృష్ణ, పానుగంటి హనుమ, మిరపల అచ్చుతాంబ, దవులూరి కృష్ణ కాంత్, మందరపు చిట్టిబాబు, గుడాల లోవరాజు, దాసరి దొరబాబు, సవరపు సత్తిబాబు, గుబ్బల భాస్కరరావు, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో హామీల అమలు కోరుతు ఎస్టియు ధర్నా

**రాష్ట్ర ఉద్యమవాణి కన్వీనర్ కే. వి. శేఖర్**




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** పిఆర్సీ కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు, మేనిఫెస్టో హామీలు అమలు తదితర డిమాండ్ల సాధనకు రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర పిలుపులో భాగంగా జిల్లా కేంద్రం కాకినాడ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ఉద్యమ వాణి కన్వీనర్ కేవీ. శేఖర్ ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. 11వ పి ఆర్ సి కి గడువు పూర్తయి 30 నెలలు గడచినా 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయకపోవడం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదన్నారు. పిఆర్సి కమిటీ చైర్మన్గా డా. మన్ మోహన్ సింగ్ ని నియమించనప్పటికి 2024 జూన్లో ఆయన రాజీనామా చేయడం, తర్వాత ప్రభుత్వం పీఆర్సీకమిటీ ఏర్పాటు గురించి ఆలోచించక పోవడం ఉద్యోగులు సమస్యలపై ప్రభుత్వ నిర్లిప్త వైఖరిని తెలియజేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2028 జూలై నుండి అమలు కావలసిన పిఆర్సీ ఆలస్యమౌతున్నందున పెరిగిన ధరలకనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలన్నారు. పిఆర్సి కమిటీని కూడా సత్వరం నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కె.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ 2024 జూన్ నాటికి గత ప్రభుత్వ హయాంలో దాదాపు 23 వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షపర్లకు బకాయిలుగా చెల్లించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం కూడా అరకొర చెల్లింపులే చేయడంతో ఆర్థిక బకాయిలు ప్రస్తుతం 34 వేల కోట్లకు చేరాయన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు, డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్, మెడికల్ బిల్లుల చెల్లింపులు కొండలా పేరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2024 జనవరి నుండి 4 విడతల డీఏ మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక్క డిఏతో సరిపెట్టిందన్నారు. పదవీ విరమణ అనంతరం వచ్చే పెన్షన్ సౌలభ్యాలతో పిల్లల పెళ్ళిళ్లు, గృహ నిర్మాణం వంటి పనులు పెట్టుకున్న పెన్షనర్ల ఆశలు అడియాసలు చేస్తు పెన్షన్ సౌలభ్యాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు. 'గత 16 నెలలుగా గ్రాట్యూటీ చెల్లించడం లేదని,అనేక సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు వేయాలన్న లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను తుంగలో తొక్కుతు కనీసం సమస్యపై చర్చించే పరిస్థితి కూడా లేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో పలు హామీలు ఇవ్వడం జరిగింది. సిపిఎస్ విధానాన్ని సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామని, ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అమలు చేస్తామని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతి ప్రకటిస్తామని, ఆర్థిక బకాయిల చెల్లింపుకు ఏర్పాటు చేస్తామని, పెన్షనర్లకు. పెన్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తదితర అంశాలు పేర్కొనడం జరిగిందని,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఎదురు చూసినప్పటికి నిరాశే ఎదురవుతున్నదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఉన్న ఆందోళనను అసంతృప్తిని తెలియజేయుట కొరకు జనవరి 30న మండల తహాశీల్దార్లకు వినతిపత్రాల సమర్పణ ఫిబ్రవరి 10న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా, ఫిబ్రవరి 25న ఛలో విజయవాడ కార్యక్రమలు నిర్వహించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం, (ఎస్.టి.యు) పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, కోశాధికారి జి.రామతేజ, అదనపు కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎస్టీయూ సీనియర్ నాయకుడు సుబ్బరాజు ఎన్ఎస్సెస్. వెంకటేశ్వరరావు, రామ రాఘవ, డివిఎస్ రాజు, 21మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లాడి రాజు తక్షణమే ఎస్ ఎఫ్ ఐ కీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

- అసత్యం ప్రచారాలు చేస్తే ఉద్యమిస్తాం.
- ఎస్ ఎఫ్ ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు డిమాండ్...



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విద్యా రంగం సమ్యసలు పై నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాడుతుంది అని, అలాంటి ఎస్ ఎఫ్ ఐ సంఘం పై ప్రైవేటు స్కూల్, జనసేన నాయకులుగా ఉన్న మల్లాడి.రాజు అనే వ్యక్తి ఒక టివి ఛానల్ లో తన కోసం,తన స్కూల్ కోసం చెప్పుకుంటు గతంలో తాను ఎం ఎస్ ఎన్ విద్యాసంస్థలు కోసం పోరాడాను అనీ,అప్పుడు ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు డబ్బులు పోగుచేసి ఎస్ ఎఫ్ ఐ వారితో ఉద్యమాలు చేయించేవారు అని ఎం ఎస్ ఎన్ గవర్నమెంట్ లో కలపాలి అని అక్కడ, సెయింటన్స్ స్కూల్ కలపకూడదు అని ఇక్కడ ధర్నా చేశారు. అని తప్పుడు ప్రకటనలు చేయడాన్ని త్రీవంగా ఖండిస్తున్నాం.ఎయిడెడ్ విద్యా సంస్థలను నీర్వీర్య చేయడం కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్ ఎఫ్ ఐ పోరాడింది,అందులో భాగంగానే కాకినాడ లో విద్యావేత్త ముద్దాడి.సత్యలింగ నాయికర్ గారు పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉచితంగా విద్యాను అందించడం కోసం ఏర్పాటు చేసిన విద్యాసంస్థలను ప్రభుత్వ ఇచ్చిన జీవో తో ప్రభుత్వంలో కలుగుతారా అని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ గా ఉంటారా అని ప్రభుత్వం అడిగితే అప్పటి చార్టిస్ సంబంధించిన బోర్డు సభ్యులు ప్రవైట్ గా నడపడం కోసం చూస్తే పెద్ద ఎత్తున పోరాడిన సంఘం ఎస్ ఎఫ్ ఐ అని,ఎం ఎస్ ఎన్ విద్యా సంస్థల పరిరక్షణ కోసం కేసు లు కూడా ఎస్ ఎఫ్ ఐ నాయకులు మీద పెట్టిన పేద విద్యార్థుల చదువు కోసం పోరాటం చేసేది ఎస్ ఎఫ్ ఐ అని అన్నారు. నాడు, నేడు మేము ఒకటే చెప్పుతున్నాము ఎం ఎస్ ఎన్ విద్యా సంస్థలను ఆస్తులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే బాధ్యత చూడాలని లేనిపక్షంలో ఎయిడ్ కోనసాగిస్తు ఎయిడెడ్ విద్యాసంస్థలకు గుడిబడ్డంగా ఉన్న జీవో నెంబర్ 35,36 రద్దు చేసి, ఎయిడెడ్ విద్యాసంస్థలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వ అభివృద్ధి చేయాలని పోరాడుతున్నాం అనీ అన్నారు.మల్లాడి రాజు గారు 3సంవత్సరాలు ముందుకు వెళ్లి ఎస్ ఎఫ్ ఐ ఏ విధంగా పోరాడిదో తెలుసుకున్ని విమర్శించాలి అని అన్నారు.తక్షణమే ఎస్ ఎఫ్ ఐ మీద చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, ఎస్ ఎఫ్ ఐ సంఘాన్నికీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాడుటామని అన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస యోజన మంజూరుకు డబ్బులు డిమాండ్ చేసే వారిపై క్రిమినల్ చర్యలు

**7093930105 నెంబర్ కు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం -గృహనిర్మాణ శాఖాధికారి జి. సత్యనారాయణ**



**ఏలూరు, ఫిబ్రవరి, 13(మనసులో మాట) :** జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిరుపేదల ఇళ్ల మంజూరుకు డబ్బులు డిమాండ్ చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి జి. సత్యనారాయణ హెచ్చరించారు. ఏలూరు జిల్లా పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకాల కింద గృహ నిర్మాణా మంజూరుకు సంబంధించిన సర్వే నిర్వహించబడిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) కింద 54,234 మంది లబ్ధిదారులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద 2,750 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణానికి నమోదు చేసుకున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద నమోదు చేసుకున్న 2,750 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 1,191 మందికి గృహాలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన అర్హులైన లబ్ధిదారులు, అర్బన్ పరిధిలో స్వంత స్థలం కలిగి గృహ మంజూరుకు అర్హత ఉన్నవారు, హౌసింగ్ కార్యాలయంలో నమోదు చేసుకోవలసిందిగా ఆయన కోరారు. గృహ మంజూరు కొరకు దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులను పారదర్శకంగా మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకము నిబంధనలు అనుగుణంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయుట జరుగుతుందన్నారు. నమోదు చేసుకున్న లబ్ధిదారులు గృహాల మంజూరు కోసం ఎవరికీ ఎటువంటి డబ్బులు చెల్లించనవసరం లేదన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 7093930105 నెంబర్ కు ఫిర్యాదు చేస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సత్యనారాయణ తెలియజేసారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకోవడం అందరి బాధ్యత

**గోదావరి డెల్టా చైర్మన్ శ్రీనివాస్**




**రాజోలు ఫిబ్రవరి 13 మనసులోమాట:** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు చేర్పించి ఊరులో ఉన్న బడులను కాపాడుకోవాలని గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం - ఊరి బడిని కాపాడు కొందాం" అనే కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కడలి పడదల వద్ద ప్రధానోపాధ్యాయులు కడలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా గోదావరి డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మండల పరిషత్ అధ్యక్షులు కడలి శ్రీదుర్గ, ఎస్ఎంసి చైర్మన్ వి. ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. సరస్వతి, డి.జానకిరామయ్య, యుటిఎఫ్ జిల్లా కార్య దర్శి అడబాల కాశీ విశ్వేశ్వరరావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, యుటిఎఫ్ అధ్యక్షులు కె .రాజబాబు, ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, అప్పారి దుర్గాప్రసాద్, దొంగ సత్యనారాయణ, బి.ఎన్. కె. ఎస్. మూర్తి, కె. ఎమ్. శంకరరావు, గాలి దేవర వెంకన్న బాబు, గంజి సుభాష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ ఉద్యోగులకు జీతాలు పెంపుపై హర్షం




**ముమ్మిడివరం ( మనసులో మాట) ఫిబ్రవరి 14**.ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి ఞ పైలెట్ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో బాటు,5సం",10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించడం పట్ల ఉద్యోగులు వర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి ఞ పైలెట్లు అందరూ ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్. ఈ సంఘాల్లో ( హెచ్ -138 సిఐటియు అనుబంధం)ఉద్యోగ సంఘం ద్వారా "థాంక్ యు సీఎం సార్" "థాంక్స్ యు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి ఞ భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని 108 ఉద్యోగులు డ్రైవర్లు పి. దుర్గారావు,జె. ఏడుకొండలు, కె. శివశంకర్, వివి దుర్గాప్రసాద్ లు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

## తామరాడ లో ఘనంగా కొండ రాజుల బాబు పండుగ



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** జగ్గంపేట నియోజకవర్గంలో కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జనసేన నాయకుడు గోకేడ ప్రసాద్ వారి పొలాల వద్ద నిర్వహించిన కొండ రాజుల బాబు పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా నియోజకవర్గం జనసేన నాయకులతో కలిసి కొండ రాజుల బాబు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. నియోజకవర్గ జనసేన కార్యకర్తలతో కలిపి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, తిరుమలాయపాలెం ఎంపీటీసీ చక్రారావు,జిల్లా కార్యదర్శి బాలు, కిర్లంపూడి మండల అధ్యక్షుడు గంధం ప్రభాకర్, మేడిబోయిన శ్రీను, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్,కుంచె కోటి,జగ్గంపేట మండల అధ్యక్షుడు మరిసే రామకృష్ణ, గండేపల్లి మండల అధ్యక్షుడు శివ, మాదారపు వీరబాబు, ఎలుబండి శివ,దాడి చిన్న బుజ్జి,కాకిలేటి బాబ్జి, కందా వెంకటరమణ,పదిలం మురళి, దోసపాటి సుబ్బారావు, కన్నబాబు, పోసిబాబు, సద్గురు మూర్తి, పల్లా ప్రసాద్, సుబ్రహ్మణ్యం,కురుమల్ల నాగేశ్వరావు కుంచె రాజు, గంధం శ్రీను, పాలెం బాబీ, గోకేడ పండు, రమణ మరియు జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసైనికులు నాయకులు భారీ స్థాయి లో పాల్గొన్నారు

## ఘనంగా సౌర అరుణ హోమం



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 13:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో శ్రీరామ మందిరం వద్ద మాఘమాసం సందర్భంగా నిర్వహిస్తున్న నక్షత్రం నవగ్రహ పూర్వక మహాసౌరయాగం 25 రోజు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ మున్నంగి రామకృష్ణ ఆధ్వర్యంలో ఋత్విక బృందం చే వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజాము నుండి శ్రీచక్ర నవరణార్చన లలితార్చన చండీ హోమం సౌర అరుణ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. యర్రమిల్లి కిరణ్ శర్మ చేత సూర్యారాధనలో భాగంగా సౌర అష్టాక్షరీ జపాలు సూర్య నమస్కారాలు త్రిష పూజ గోపూజ నిర్వహించారు. అనంతరం భక్తుల చేత ఆదిత్య హృదయ పఠణం గావించి భక్తులకు సౌరతీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అముడా చైర్మన్ అల్లాడి స్వామినాయుడు సుమన్ వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి యాగకర్త వేదా ఆశీర్వచనాలు అందించి జ్ఞాపికలు అందజేశారు.

## పంట నమోదును వేగవంతం చేయండి



**కాజులూరు మనసులో మాట ఫిబ్రవరి 13:** కాజులూరు మండలంలోని గొల్లపాలెం గ్రామంలో వరి పొలాలను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఎన్. విజయ్ కుమార్, సందర్శించారు. ఈ సందర్భంగా పంటల స్థితిగతులను పరిశీలించి, పంట నమోదు (Crop Registration) మరియు ఈ–కేవైసీ ప్రక్రియలను వేగవంతం చేయాలని రైతులు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‟ూూ×మీ 2.0 మొబైల్ అప్లికేషన్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అప్లికేషన్ ద్వారా రైతులు తమ పంటల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చునీ అంతేకాకుండా వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలు, సబ్సిడీలు, సూచనలు మరియు ఇతర ముఖ్యమైన సమాచారాన్ని ముందుగానే తెలుసుకునే వీలుంటుందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు చేయించుకోవడం అత్యంత అవసరమని వివరించారు. భవిష్యత్తులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలంటే ఈ నమోదు తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు.రైతులు ఆలస్యం చేయకుండా సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి తమ పంటలను నమోదు చేసుకొని, ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. రైతుల అభివృద్ధి మరియు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరప ఏడిఏ బాబురావు ,మండల వ్యవసాయ అధికారి అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్ వర్మ , ప్రశాంత్ , గ్రామ వ్యవసాయ శాఖ సహాయకుడు కిషోర్ నాయుడు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## జగ్గయ్య చెరువు చెంత పల్లె నిద్ర



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ప్రజల భద్రతే పరమావధిగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పిఠాపురం పట్టణ ఎస్సై మణికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని జగ్గయ్య చెరువు ప్రాంతంలో గురువారం రాత్రి ఆయన పోలీసు బృందంతో కలిసి 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ముఖాముఖి చర్చించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు తమ పంథాను మార్చుకుని, సమాజంలో మంచి సత్ప్రవర్తనతో మెలగాలని, గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ పోలీసు సిబ్బంది, జగ్గయ్య చెరువు ప్రజలు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రాత్రి సమయంలో పోలీసులు తమ ప్రాంతంలోనే ఉండి భరోసా కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## బొమ్మూరులో గిరిజన విద్యార్థినులకు స్టేషనరీ పంపిణీ

- ఎగ్జామ్స్ ప్యాడ్, పెన్స్ అందజేత
- కృషి చేస్తే విజయం మీ సొంతం
- హౌసింగ్ పీడీ నాతి బుజ్జి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు గిరిజన సంక్షేమ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థినులకు శుక్రవారం స్టేషనరీ సామగ్రిని హౌసింగ్ పీడీ నాతి బుజ్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడికీ లోనుకాకుండా విద్యార్థినులు ఆత్మ విశ్వాసంతో చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. “పరిస్థితులు ఎలా ఉన్నా, మనసులో పట్టుదల ఉంటే విజయం తప్పక మీ ముందుకొస్తుందన్నారు. ఈ రోజు మీరు పడే కష్టంతో పాటు, రేపటి మీ విజయానికి, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి బలమైన పునాది అవుతుందన్నారు. లక్ష్యాన్ని నిర్ణయించుకుని, ప్రతి రోజూ ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మీలో.. ప్రతి ఒక్కరిలో అపారమైన ప్రతిభ ఉందని, మీ పై మీరు నమ్మకం కలిగి ఉంటే, మీరు తప్పకుండా ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని అన్నారు. పదవ తరగతి జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు అని, సమయపాలన, నియమ నిష్టలు, గురువుల మార్గదర్శకత్వం విజయానికి కీలకమని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవెన్ జ్యోతి తెలిపారు. భయాన్ని దూరం చేసుకుని ధైర్యంగా పరీక్షలకు హాజరవ్వాలని, మీ విజయంతో కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం తీసుకు రావాలని విద్యార్థినులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవెన్ జ్యోతి, హౌసింగ్ పీడీ నాతి బుజ్జి విద్యార్థులకి ఉపయోగపడే ఎగ్జామ్స్ ప్యాడ్, ఇతర స్టేషనరీ అందించే క్రమంలో వారు చేసిన సేవలను అభినందిస్తూ, గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ఇటువంటి ప్రోత్సాహం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా ప్రారంభమైన కంబాల కబడ్డీ సీజన్ 2 కబడ్డీ పోటీలు

- ముఖ్య అతిధులుగా బిక్కిన , దాట్ల
- క్రీడాభిమానులతో కంబాల కబడ్డీ స్టేడియం కిక్కిరిసిపోయింది



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో కంబాల కబడ్డీ టోర్నమెంట్ సీజన్ –2 గురువారం రాత్రి ఉత్కంఠభరితంగా ప్రారంభమైంది. కంబాల స్పోర్ట్స్అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 19 తేదీ వరకు చత్రపతి శివాజీ మహారాజ్ మెమోరియల్ టోర్నమెంట్ సీజన్ –2 నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తొలిత వారు సీఎండీ ప్రాంగణంలో దేవిచౌక్ కనకదుర్గ అమ్మవారి రథాన్ని సందర్శించారు. అనంతరం తీన్మార్ డబ్బులతో, బాణసంచ కాల్పులతో సీఎండీ కార్యాలయం నుంచి కబడ్డీ ప్రాంగణం వరకు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. బిక్కిన విశ్వేశ్వరరావు, దాట్ల కృష్ణ వర్మ, కంబాల శ్రీనివాసరావు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వల చేశారు. బిక్కిన విశ్వేశ్వర రావు, దాట్ల కృష్ణ వర్మలను కంబాల శ్రీనివాసరావు శాలువ కప్పి ఘనంగా సత్కరించి, మెమొంటోళ్లు అందజేశారు. దాట్ల కృష్ణవర్మ , కబడ్డీ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బిక్కిన విశ్వేశ్వరరావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు, పేదల అభ్యున్నతకు కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాలను ప్రోత్సహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి ఎంత దోహదపడతాయన్నారు. గోకవరం గ్రామంలో ఇంత ఘనంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కంబాల శ్రీనివాసరావుని ఆయన అభినందించారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతలో ప్రతిభను బయటకు తీసుకురావడం కోసం కంబాల స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతీగా రూ 50 వేలు, రెండోవ బహుమతి రూ 40 వేలు, మూడోవ బహుమతి రూ 30 వేలు, నాలుగో బహుమతి రూ 20 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ జాకెట్స్, మెమొంటోలను అందజేశారు. ఈ కబడ్డీ పోటీలు తిలకించేందుకు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కబడ్డీ స్టేడియం కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, రాజానగరం మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు,వెలుగుబంటి వెంకట్, కాకినాడ జనరల్ సెక్రెటరీ గణేష్, గోకవరం మండల ఉపాధ్యక్షుడు కరిబండి వెంకటేశ్వరరావు, తాటికొండ సురేష్, దోసపాటి సుబ్బారావు,నాగ రమేష్, వీరాంజలి, పసల గణేష్, దేశాల నరేష్, జాజుల నర్సింహా మూర్తి, అచ్చారావు, మండే గౌతమ్, పలకం శెట్టి శ్రీను,కందికట్ల మూర్తి, రాధాకృష్ణ,అభిమానులు, శ్రేయోభిలాషులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు

## ఎలక్ట్రానిక్ మీడియాకు మూలాధారం రేడియో - వక్కలంక రామకృష్ణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ఒకప్పటి సాంప్రదాయ రేడియో ప్రస్తుత ఆధునిక సమాచార విప్లవానికి మాతృక అని ప్రముఖ సామాజిక వేత్త వక్కలంక రామకృష్ణ అన్నారు.రేడియో అల 90.8 ఎఫ్.ఎం, మలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవ వేడుకలు శుక్రవారం కాకినాడ లోని మహర్షి బులుసు సాంబ మూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సాయిబాబా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా హాజరైన వక్కలంక రామకృష్ణ మాట్లాడుతూ రేడియో ను ప్రజలకు చేరువ చెయ్యడంతో పాటుగా, సరైన సమగ్ర సమాచారాన్ని ప్రజలందరికీ అందించాలనే లక్ష్యం తో భారత ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్ వంటి రేడియో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారంటూ ఆయన రేడియో ప్రాముఖ్యతను గుర్చి వివరించారు. రేడియో అల 90.8 ఎఫ్.ఎం స్టేషన్ డైరెక్టర్ ఎం.సత్య మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో సమాచారాన్ని, వినోదాన్ని పొందే అద్భుతమైన మాధ్యమం రేడియో ఒక్కటే అన్నారు. ఈ ఏడాది ప్రపంచ రేడియో దినోత్సవ నినాదంగా రేడియో మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గా యునెస్కో ప్రకటించిందని తెలిపారు. ఎ.ఐ ఒక సాధనం మాత్రమే. గొంతుక కాదు అనే ప్రధాన నినాదంతో రేడియో కేంద్రాలు కార్యక్రమాలను కృత్రిమంగా రూపొందించకుండా మానవీయ స్పర్శతో రూపకల్పన చెయ్యాలని యునెస్కో పిలుపు నిచ్చిందని చెప్పారు. డైరెక్టర్ సత్య ముఖ్యంగా ఆర్టిఫిషియల్_ఇంటెలిజెన్స్ ప్రభావం పెరిగిపోతున్న నేటి కాలంలోనూ, రేడియో యొక్క విశ్వసనీయతను, మానవీయ స్పర్శను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు మరో అతిధి అల్లూరి సురేంద్ర. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.వి.ఆర్.ఫణీంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు రామలక్ష్మి, పద్మావతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధర్బార్ చక్కనివేదిక సద్వినియోగం చేసుకోవాలి



### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

**ఏలూరు/ముసునూరు, ఫిబ్రవరి 13(మనసులో మాట) :** ముసునూరు మండలం బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రక్కన శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో నియోజక వర్గస్థాయి ప్రజాధర్బార్ ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత అధికారులతో కలసి నిర్వహించారు. ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాధర్బార్ లో వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలు భాగస్వామ్యం చాలా అవసరం అని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వారికి సంతృప్తికరమైన పరిష్కారం జరుగుతుందని అన్నారు. అధికారులు అంతా సహకరించాలని, ఎప్పుటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తే అర్జీలు సంఖ్య తగ్గుతుందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజాధర్బార్ లు నిర్వహించడం ద్వారా రికార్డు స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. అపద,అత్యవసర సమయాల్లో ప్రవేటు వైద్యం చేయించుకున్న 12 మందికి నిరుపేదలకు రూ 6.35 లక్షలు చెక్కులు పంపిణీ: మంత్రి కొలుసు పార్థసారథి... ముసునూరు మండలం బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రక్కన శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో అపద, అత్యవసర సమయాల్లో ప్రవేటు వైద్యం చేయించుకున్న 12 మందికి నిరుపేదలకు రూ 6.35 లక్షలు చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాను కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేదవర్గాలు వైద్యఖర్చులను అందజేసి, వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఏఒక్కరికి రూపాయి సాయం కూడా అందలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సీనియర్ సిటిజన్స్ సంరక్షణ విషయం లో నిర్లక్ష్యం వ్యవహరించడం నేరం

**కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :**తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని వారిని అడిగే హక్కు కూడా తల్లిదండ్రులకు ఉందని వారిని నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమని ఆర్డిఓ ఎస్. మల్లిబాబు పేర్కొన్నారు. స్థానిక కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తల్లి దండ్రుల పోషణ -రక్షణ చట్టం 2007 అమలుపై సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశం కి కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతులు , సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ అధ్యక్షతన వహించారు . ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల పోషణ రక్షణ చట్టం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు . తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం ఏర్పాటు అయిన ట్రిబ్యునల్స్ కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరిపి తల్లిదండ్రులకు న్యాయం చేస్తుందన్నారు. 2003 సంవత్సరం నుండి ఇప్పటివరకు 137 ఫిర్యాదుల రాగా 87 పరిష్కరించడం జరగగా ఇంకను 50 ఫిర్యాదులు పరిష్కరించాల్సి ఉందన్నారు. ఈ చట్టం ప్రకారం వయసు తారతమ్యత లేకుండా తల్లిదండ్రులు ఎవరైనా ట్రిబ్యునల్స్ ను ఆశ్రయించవచ్చని ఆర్ డి ఓ మల్లిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీ రమణి, మహిళా సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్. లక్ష్మీ, డాక్టర్ కె.వి సుబ్బరాజు, సెట్రాజ్ సీఈవో కె ఎస్ వి కాశీ విశ్వేశ్వరరావు, డి ఆర్ డి ఏ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ పి. అశోక్ భరత్, న్యాయవాదులు యనమల రామం, శ్రీలక్ష్మి, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ ప్రతినిధులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, శాస్త్రి, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది

- అంబటి రాంబాబు చేసిన తప్పేంటి?
- ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలి
- మాజీ మంత్రి ముద్రగడ నివాసంలో జరిగిన ప్రెస్ మీట్లో జడ శ్రవణ్ కుమార్ వ్యాఖ్యలు



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మాజీ మంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యుడు ముద్రగడ పద్మనాభంను,ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం,జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాజకీయాలకు సంబంధం లేని మహిళలు మరియు పిల్లల మీద దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. పోలీసుల సమక్షం లోనే ఈ దాడులు జరగడం విచారకరమని ఆయన విమర్శించారు. ముద్రగడ పద్మనాభం లాంటి వ్యక్తులు మా లాంటి వ్యక్తులకు రోల్ మోడల్ గా ఉన్నం త వరకు రాజకీయాలు స్పష్టంగా సూటిగా నడిపించడానికి మేము పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతామని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి, ఎంటైర్ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి పబ్లిక్ గా వాళ్ళ పొలిటికల్ అజెండా అమలు చేస్తున్నారన్నారు. అలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి 2029లో బుద్ధి చెప్పే రోజు ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇంట్లో ఉండగా మహిళలు,చిన్న పిల్లల మీద దాడి చేసి చంపే ప్రయత్నం చేస్తే ఆ ఘటనను ఖండించక పోవడంపై ధ్వజమెత్తారు. ఆ రోజు చంద్రబాబు భార్య భువనేశ్వరి మీద అసెంబ్లీలో ఒక మాట అంటే మేము అందరం చంద్రబాబుకు మద్దతుగా రాలేదా అని గుర్తు చేసారు. రాజకీయాలకు సంబంధం లేని మహిళల ఇళ్ల మీద దాడులు చేస్తూ, రాజకీయాలకు సంబంధం లేని వారి ఇళ్లను మారణాయుధాలతో ధ్వంసం చేస్తారా అని కూటమి ప్రభుత్వం మీద మండిపడ్డారు. మాజీ మంత్రులు ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను ఏ జైలు లో పెట్టారని జడ శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి,వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు గౌతు స్వామి,సీనియర్ నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాధ్,ప్రత్తిపాడు మండల వైసీపీ అధ్యక్షుడు రామిశెట్టి నాని,ఏలేశ్వరం మండల రూరల్ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్,నాయకులు సామంతుల సూర్యకుమార్,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు సన్నద్ధం కావాలి

- పది ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు సన్నద్ధం కావాలి -- కలెక్టర్



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 13 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 10వ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పారదర్శకం గా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సన్నద్ధత ఏర్పాట్లు పటిష్టంగావించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు శుక్ర వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజ యానంద్ జిల్లా కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పదో తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ సన్నద్ధత ప్రజా సంతృప్తి స్థాయిలు మెరుగుపరచుట, డాక్యుమెంట్ అప్లోడ్, కొత్తగా ఏర్పాటు అయిన జిల్లా లలో జిల్లా కోర్టు భవన నిర్మాణాలకు భూ సేకరణ అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు ఉద్దేశించి ప్రసంగిస్తూ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా లో పదవ తరగతి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని విభాగాలు సమన్వయంతో పూర్తి స్థాయి సన్నద్ధతను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తగిన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, వైద్య సదు పాయాలు, సీసీ కెమెరాలు, ప్రశ్నాపత్రాల భద్రత, జవాబు పత్రాల తరలింపు,పోలీస్ బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు కట్టు దిట్టం చేయాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు శాంతియుతంగా రాయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు సమన్వయంతో సహకరించాలని కోరారు. కోనసీమ జిల్లాలో ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా సంతృప్తి స్థాయిని మరింత పెంచుకోవడం అందరి సామూహిక బాధ్యత అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, దీపం, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, రీ-సర్వే, భూపత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు పై సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాల న్నారు. IVRS సర్వేల ద్వారా మాత్రమే సంతృప్తి స్థాయి స్పష్టమవుతుందన్నారు పెన్షన్లు, రేషన్ పంపిణీ, రెవెన్యూ సేవలు రీ-సర్వే, పట్టాదార్ పాస్‌బుకులు ఇంటి వద్దకు చేర్చి, ఆధార్ ఆధారిత పారదర్శకత నిర్ధారించాలన్నారు. PGRS ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కార మార్గాలు చూ పాలన్నారు. ప్రతి వారం ×ం=ా స్థాయిలను సమీక్షించి, సంతృప్తి లక్ష్యంగా QR కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం నేరుగా సేకరిస్తుందన్నారు. మండల, గ్రామ స్థాయిలో నెలవారీ సమావేశాలు నిర్వహించి, అభివృద్ధి పనులు రోడ్లు, నీటి సరఫరా, పారిశుధ్యం సకాలంలో పూర్తి చేయా లన్నారు. క్లాప్ మిత్రులు, వాలంటీర్లతో సమన్వ యంచేస్తూ పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలన్నారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను సాధిస్తూ ప్రజలలో సంతృప్తి స్థాయి పెరగాలనీ రెవిన్యూ అంశాల పట్ల ప్రజా సంతృప్తి పడేవిధంగా అధికారులు పనులు చేయాలని కుల విచారణ, అందరికీ ఇండ్లు, రీ సర్వే భూ సేకరణ, నీటి తీరువా వసూలు, పౌరసర ఫరాలు జన గణన అంశాలలో ఆశించిన పురోగతిని చేరుకోవాలన్నారు. డాక్యుమెంట్ అప్లోడ్ ప్రక్రియకు సంబంధించి సంబంధిత శాఖలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశామని ప్రక్రియ వేగవంతంగా కొనసాగు తుందన్నారు. అధికారులందరూ నిర్దిష్ట గడువులోగా అవసరమైన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. డిజిటల్ విధానాల అమలుతో పరిపాలనా వ్యవస్థ మరింత పార దర్శకంగా మారుతుందని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో జిల్లా కోర్టు భవనాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా కొన సాగుతోందని తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికా రులు స్థల పరిశీలనలు పూర్తి చేసి, భూమి స్వాధీనం ప్రక్రి యను చట్టబద్ధంగా, పారదర్శకంగా నిర్వహిస్తు న్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి ఈ నిర్మాణాలు దోహదపడ తాయని చెప్పారు. జిల్లా ప్రజలు అన్ని కార్యక్ర మాలలో తమ వంతు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి నాణ్య మైన విద్యుత్తును నిరంత రాయంగా సరఫరా చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా, డీఈవో పి నాగేశ్వరరావు ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి చంద్రశేఖర్ సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ జి మమ్మీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 'ప్రజా వారధి' -వివిధ సమస్యలపై అందిన విజ్ఞాపనలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకూ ప్రభుత్వానికీ మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు, విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్మెంట్, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినతి పత్రాలు వచ్చాయి. అలాగే అన్నదాత సుఖీభవ సక్రమంగా అందటం లేదని రైతులు ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని సతీష్ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకూ పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ రోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, పార్టీ జోనల్ కో ఇన్చార్జ్ పడాల హత్తి రామ్, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరట్లో వేసుకున్న ఆకుకూరలలో పౌష్టికాహారం దొరుకుతుంది.

**ముసలిమిల్లి ఎంపీటీసీ సభ్యుడు కుంజం వంశీ**



**రంపచోడవరం (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ తామరపల్లి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషకాహార కమిటీ సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న ముసు రుమిల్లి ఎంపీటీసీ సభ్యులు కుంజం వంశీ మాట్లాడు తూ గర్భిణీలకు బాలింతాలకు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టిక ఆహారం తీసుకోవాలని అంతే కాకుండా మన ఇంటి పేరటల్లో వేసుకొనేవిఆకు కూరలు , మన గ్రామాలల్లో దొరికే ఇతర ఆకుకూరలు కాయకురాలు కూడా తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యావంతంగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య కమిటీల ద్వారా ఆరోగ్యవంత గ్రామాలుగా తిరిచ్చిద్దిదేనే తన వంతు సహాయ సహకారాలు ఉంటయని,తత్ ద్వారా గ్రామ పంచాయతి అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని,డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో అన్ని శాఖలు కలిసి పని చేస్తే గ్రామాలన్ని ఆరోగ్య గ్రామాలుగా మారుతుందన్నారు. ఈ కమిటీ ద్వారా ఎవరికైతే మారుదొడ్డులు లేవో కమిటీ తీర్మానం చేసి అది ఉన్నత అధికారులు ఇవ్వడం వలన మానికి మంజూరై అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా పంచాయతి ఏ కమిటీలు వేసిన అవి నామమాత్రం కాకుండా ప్రజలకు తమ వంతు పని చేసేలా ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మణ్,పిసా ఉప అధ్యక్షులు వేమన్న,పంచాయతి కార్యదర్శి కామరాజు,వి హెచ్ ఎన్ సి కార్యదర్శి వెంకటలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాని బాబు,వార్డ్ మెంబెర్ లక్ష్మి,ఎం ఎల్ హెచ్ పి బుల్లియమ్మ,ఏ ఎన్ ఏం పద్మ సుహాసిని,ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో సీ డీ గ్రేడు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి

**డివైఈఓ బీ దిలీప్ కుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13 :** టెన్త్ పరీక్షలకు ఇక నెల రోజులు మాత్రమే సమయం ఉన్నందున ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డివిజన్ ఉప విద్యాశాఖాధికారి (డీవైఈఓ) బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో కొవ్వూరు డివిజన్లోని 9 మండలాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల విషయంలో తీసుకుంటున్న చర్యల గురించి పాఠశాలల వారీగా సమీక్ష జరిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, రోజువారీ పరీక్షల ఫలితాల నమోదుపై డీవైఈఓ సమీక్షించారు. ఎంపిక చేసిన సీ డీ గ్రేడ్ విద్యార్థులకు హాస్టల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. పది పరీక్షలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించడం కోసం ఈ విద్యా సంవత్సరంలో అనేక కొత్త విధానాలు తీసుకురావడం జరుగుతోందని, పరీక్షల నిర్వహణకు సిబ్బందిని కమిషనర్ కార్యాలయం నుండే నియమించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో శాఫ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, ఎంఈఓ- 2 రామకిషోర్, ప్రధానోపాధ్యాయ సంఘం ప్రతినిధులు మంగిన శ్రీరామారావు, టీ రామానుజం, కొవ్వూరు డివిజన్ 9 మండలాల ప్రధానోపాధ్యాయులు దాదాపు 70 మంది దాకా హాజరయ్యారు.

# రమణయ్యపేట కొండరాజుల బాబు ఆలయాన్ని దర్శించుకున్న..

**ప్రతిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరిబాబు.**



**ప్రత్తిపాడు.( మనసులోమాట) ఫిబ్రవరి 13 :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం రమణయ్యపేట లోగల ఆలయాన్ని ప్రత్తిపాడు నియోజ కవర్గ వైసిపి కోఆర్డినే టర్ ముద్రగడ గిరిబాబు దర్శించు కున్నారు. గ్రామ సర్పంచ్ రమేష్ రాజు సాధరంగా స్వాగతం పలికారు,అనంతరం కొండరాజులు బాబు ఆలయంలో ముద్రగడతో పాటు మండల వైసీపీ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని గిరిబాబుకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టా సుబ్బారావు, పడాల అప్పారావు దొర, సిరికోటి రామారావు,వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్, పార్టీ కన్వీనర్లు, సిడగం వెంకటేశ్వరరావు, గొల్లపల్లి సురేష్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, బిసెట్టి అప్పలరాజు, గుల్లంపూడి గంగాధర్, చంటిబాబు, గుమ్మలూరు వెంకటరమణ, సఖిరెడ్డి బుజ్జి, కాలారి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేద స్వస్తి కార్యక్రమం



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ బ్రాహ్మణ సేవా సంఘం వేద స్వస్తి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రామారావు పేట లో ఉన్న ఎల్లాప్రగడ పద్మనాభ స్వామి గృహంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు వేదం మహో ద్భుతంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పుర ప్రముఖులు మహాశయ, చింతలపూడి వెంకట రమణమూర్తి, చల్ల నిరంజన్ శ్రీనివాస్,విష్ణుభట్ల సత్యనారాయణ,కడియాల సత్యనారాయణ,చాగంటి సుబ్బారావు, నేదునూరి శ్రీనివాసు,తాతపూడి గణేషు రాయవరపు ప్రభాకర్ తదితరప్రముఖులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులుగా గొంతిరెడ్డి సతీష్

**వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సతీష్**



**ప్రత్తిపాడు, (మనసులోమాట) ఫిబ్రవరి 13:** ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు ఇంచార్జ్ ముద్రగడగిరి బాబును గొంతిరెడ్డి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నాయకులు సహకారంతోకృషి చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన గురువర్యులు ముద్రగడ పద్మనాభం గారికి, ముద్రగడ గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా సతీష్ మీడియాతో తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సూర్య నమస్కార పూజలు



**తాళ్ళరేవు (మనసులోమాట) ఫిబ్రవరి 13:** పవిత్ర మాఘమాసం ఏకాదశి పర్వదినం మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సూర్య నమస్కార పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తాళ్ళరేవు మండలం పి. మల్లవరం శివారు గ్రాంటు గ్రామం లో ఓఎన్జిసి ప్లాంట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ పాల కనకదుర్గమ్మ వారి ఆలయంలో అర్చకులు రాయప్రోలు కామేశ్వర శర్మ నేతృత్వంలో వేద పండితులు సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్య దేవునికి సూర్య నమస్కార పూజలు చేయడం ద్వారా దీర్ఘకాలంగా ఉన్న అనారోగ్యాలు తొలగిపోతాయని కామేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రతి ఒక్కరికి శాంతి మంత్రం ఉపదేశించిన బయాజీ

**భక్తి యోగమార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి**



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** ఆ పరమాత్ముని పైన ఆనంద భక్తి యోగమార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరికి శాంతి మంత్రాని అఖిల భారతీయ సంతమత సత్సంగ్ న్యూఢిల్లీ నుంచి విచ్చేసిన సురేష్ బయాజి ఉపదేశించారు. శుక్రవారం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో సాయి బాలాజీ గార్డెన్స్ లోఅఖిల భారతీయ సంతమత సత్సంగ్ న్యూఢిల్లీ నుంచి విచ్చేసిన సురేష్ బయాజి, మాతాజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్యాంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పరమాత్ముని పైన ఆనంద భక్తి యోగమార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరిలోనే భక్తి మార్గం అనంతంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి బయాజీ శాంతి మంత్రం ఉపదేశించారు. మాతాజీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువులు, సోదర సోదరీమణులు గురుదేవుల దివ్య ఆశీస్సులు పొందారు

# ప్రశాంతంగా ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నికలు



**ప్రత్తిపాడు, ( మనసులోమాట) ఫిబ్రవరి 13 :** ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో ప్రత్తిపాడుకు చెందిన సుమారు 80 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 143 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, నిబంధనల ప్రకారం ఒక్కో ఓటరు 23 ఓట్లను దామాషా పద్ధతిలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,సహాయ రిటర్నింగ్ అధికారులుగా కాపిశెట్టి శ్రీను,పలివెల నాగేంద్ర రాజు,ఎం మంజూషలు వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

# ఐటిఐ కాలేజీకి పక్కా భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి కి వినతి

**పత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో మూడు ఐటిఐ కాలేజీలు సాంక్షన్ చేయగా అప్పటి, ఇప్పటి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభ్యర్థన మేరకు అందులో జగ్గంపేటకు ఒక కాలేజీని సాంక్షన్ ఇచ్చారు. అప్పటినుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐటిఐ కాలేజీకి కొన్ని తరగతి గదులు కేటాయించి అక్కడే సాంకేతిక విద్యను అందిస్తున్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసి ఐటిఐ కాలేజీకి పక్కా భవనం నిర్మించేందుకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ తొందరలోనే ఐటిఐ కాలేజీ భవనానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి

- బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ( బలే రామస్వామి) మహా శివరాత్రి ఉత్సవాలు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి.
- భక్తులు సులువుగా దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్ళేలా ఏర్పాట్లు పక్కగా ఉండాలి.
- గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఎక్కడ చిన్న పొరపాటుకు తావు లేకుండా మహా శివరాత్రి ఉత్సవాలు కన్నులు పండుగలా జరగాలి.



ఏలూరు/ముసునూరు, ఫిబ్రవరి 13(మనసులో మాట) ఆలయ పున: నిర్మాణానికి రూ 2.50 కోట్లు మంజూరు, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తాము, మహాశివరాత్రి మహోత్సవ అయిన తర్వాత నిర్మాణ పనులు ప్రారంభిస్తాము. బలివే మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులు, పాలకవర్గ సభ్యులు, నాయకులతో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రుసెల్వి సంయుక్తంగా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు ముసునూరు మండలం బలివేశ్రీ రామలింగేశ్వర స్వామి ( బలే రామస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లు అధికారులను, పాలకవర్గ సభ్యులకు ఆదేశించారు. మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహణపై ఇప్పటివరకు శాఖలు వారీగా కేటాయించిన పనులుపై శాఖలు వారీగా సమీక్షించి, పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బలివే మహాశివరాత్రి ఈనెల 17వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులకు మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. అధికార్లు, పాలకవర్గ సభ్యులు, నాయకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సామాన్య భక్తులకు సులువుగా దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్ళేలా పక్కగా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఎక్కడ చిన్న పొరపాటుకు తావులేకుండా మహాశివరాత్రి ఉత్సవాలు అధికార్లు సమిష్టిగా పనిచేసి విజయవంతం చెయ్యాలని అన్నారు. మహా శివరాత్రి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయ పరిసరాల్లో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, విద్యుత్తు సరఫరా, వైద్య సేవలు వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంతో పాటు, గర్భిణీ స్త్రీలకు, వృద్ధులు, దివ్యాంగులకు వెనువెంటనే దర్శనాలు చేయించి, తిరిగి ఇంటికి క్షేమంగా పంపించాలని అన్నారు. అక్రమ మద్యం, మత్తు పదార్థాలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆకతాయిలు, జేబుదొంగలుపై డేగకన్ను వెయ్యాలని తెలిపారు. ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. తమ్మిలేరు కాలవలు పుణ్య స్ధానాలు ఆచరించే టప్పుడు, లోతుగా ఉన్న ప్రదేశాలు, సుడిగుండాలు అవకాశం ఉన్నచోట్ల హెచ్చరిక బోర్డులు, గజతగాళ్ళు, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు అందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పట్టిసీమ, బలివే రెండు చోట్ల మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుంటారని, ఇప్పటికే రెండు సార్లు అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించామని తెలిపారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు రద్దీకి తగ్గట్టుగా సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, అలాగే త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, ముఖ్యంగా గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణాల్లో విద్యుత్ దీపాలు, భక్తులకు వివిధ సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలకు వివిధ జిల్లాలు నుండి పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, భక్తులు సంఖ్యకు అనుగుణంగా వివిధ డిపోలు ద్వారా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. జెట్టీలు, బోట్లు, జెయింట్ వీల్, తదితర వాటికి ఆయా శాఖ అధికారులు పరిశీలించి ఫిట్నెస్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాట్లను, పుణ్యస్థానాలు చేసే ఘాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

# శ్రీగౌరిశంకర. శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి కళ్యాణాలు

- ఘనంగా పందలపాకలో కళ్యాణాలు
- సందడి మారిన శివాలయాలు



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** ప్రతి ఏటా కొత్త దంపతులు పిలుపులు అవసరం లేకుండా కళ్యాణ తిలకిరించడానికి ప్రజలు ఎంతో అనందంగా తరలి వస్తున్నారు. నవ దంపతులు కళ్యాణం చూసి కనులు ఎంతో అదృష్టం ఉండాలి. మెడలో బంగారు అభరణగా సర్పం ఉంచి, తన మూడో నేత్రం తెరవ కుండా ఎప్పటి అప్పుడు తన రెండవ భార్య గంగమ్మ తల్లిని చల్ల బరుస్తూ ఉంటాడు. వరుడు వచ్చేసరికి అఖండ శక్తి స్వరూపిణి అయిన తన స్వామి సేవ అన్నట్లు సిగ్గు పడుతూ చక్కటి అమ్మాయిగా పెళ్లి కూతురు పెళ్లి సిద్దంగా మండపంలో ఉన్నాది. ఉత్సవ విగ్ర హాలు తమ దేవతలను నవ దంపతులు సిద్ధం తీసి వారి పెళ్లి జరుగుతుంటే చూడడానికి రెండు కళ్ళు సరిపోవు అంటాది, శివరాత్రి పురస్కరించుకొని మండలంలోని పందలపాక గ్రామంలోని కొంకుదురు వెళ్ళే దారిలో కొలువైన ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, తుల్య భాగ నది తీరాన ఉన్న శ్రీ గౌరి శంకర కళ్యాణం కనుల వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం వద్ద అర్చకులు రమణ శర్మ ఆధ్వర్యంలో, గ్రామానికి చెందిన కర్రి వీర వెంకట సత్యనారాయణరెడ్డి (చిన్న కే వి) మహాలక్ష్మి దంపతులు కళ్యాణ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామి ప్రత్యేక పూజల అనంతరం కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నసమారధన చేశారు. అలాగే శ్రీ గౌరి శంకర ఆలయం వద్ద అర్చకులు గరిమెళ్ళ గాంధీ. ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పెనుగంటి త్రిమూర్తులు, వరలక్ష్మి దంపతులు కళ్యాణం కర్త వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

# కాకినాడ మహా నగరం లో పార్కుల అభివృద్ధికి చర్యలు

**ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కాకినాడ మహా నగరం లోని అన్ని డివిజన్లలో ఉన్న పార్కులను అభివృద్ధి చేసి ప్రజలు అందుబాటు లోకి తీసుకొని వచ్చే విధముగా చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన నగరంలోని శశికాంత్ నగర్, ఆర్.ఆర్. నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు, డ్రైనేజీ నిర్వహణ, తదితర అంశాలను సమీక్షించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత సమర్థంగా సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆర్.ఆర్. నగర్‌లోని పార్కును సందర్శించిన కమిషనర్, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. పార్కులో లైటింగ్, పచ్చదనం, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు, బెంచీలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్.ఆర్. నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్కులో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పచ్చదనం పెంపు, క్రమబద్ధమైన సంరక్షణ, భద్రతా ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. సమస్యలను సానుకూలంగా స్వీకరించిన కమిషనర్, పార్కును సమగ్రంగా అభివృద్ధి చేసి స్థానికులకు ఆదర్శవంతమైన వినోద వేదికగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రతి డివిజన్‌లోని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ, నగరాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ కనకరావు, డీఈ రత్నమాల, టిపిఎస్ రామ్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే ఫౌండేషన్ ఏర్పాటు



**కాజులూరు మనసులో మాట ఫిబ్రవరి 13:** పేదల సంక్షేమం కోసమే డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి అన్నారు . శుక్రవారం మండలంలోని బంధనపూడి గ్రామంలో డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు దేగల నాగేంద్ర సూచన మేరకు , నాగేంద్ర మాతృమూర్తి బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేని సత్యవాడకు చెందిన తాడాల కృష్ణవేణి కుటుంబ సభ్యుల కు గృహం నిర్మాణం నిమిత్తం 25వేల రూపాయల నగదు అందించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మానవతా దృక్పథంతో ప్రారంభమైన ఓ స్ఫూర్తిదాయక కార్యక్రమం సత్యవాడ గ్రామంలో అమలులోకి వచ్చింది. మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారం, గ్రామస్తుల సంపూర్ణ మద్దతుతో తాడాల శేషవేణి కుటుంబానికి ఒక కొత్త ఇల్లు నిర్మించి అందజేయాలని సంకల్పం ప్రకటించబడింది. ఈ నేపథ్యంలో సత్యవాడ గ్రామానికి చెందిన తాడాల శేషవేణి కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో, వారికి సొంత ఇల్లు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు కలిసి ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ విషయాన్ని సత్యవాడ గ్రామస్తులు కాజులూరు మండల జనసేన నాయకుడు డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు దేగల నాగేంద్ర కి తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి ఐచీఖీ సంస్థ తరఫున గృహ నిర్మాణానికి రూ. 25,000 ఆర్థిక సహాయం తన మాతృమూర్తి దేగల తిరుమల వేణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సహాయం గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు దేగల నాగేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్గదర్శకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమంగా మార్చడం ప్రశంసనీయం

# భారత జనాభా గణాంక కార్యక్రమంలో ప్రతిష్టమైన సలహాలు ఏర్పాటు చేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి టీ తిప్పే నాయక్

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** జిల్లాలో 2027 భారత జనాభా గణన కార్యక్రమాన్ని కాకినాడ పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహక ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి టి.తిప్పేనాయక్ సెన్సస్ చార్జి ఆఫీసర్లను కోరారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో డిఆర్ఓ తిప్పేనాయక్ తహశిల్దారులు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలతో సమావేశం నిర్వహించి 2027 భారత జనభా గణన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు చేపట్టవలసిన చర్యలను వివరించి, ఆయా అంశాలపై సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్ల కొకసారి నిర్వహించే భారత జనభా గణన ప్రాంతాల వారిగా దేశ, రాష్ట, జిల్లాల సత్వరాభివృద్ధికి అవసరమైన నిర్ధిష్ట ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమైన దన్నారు. గతంలో 2011లో జరిగిన ఈ జనాభా గణన కార్యక్రమం మరల 2021లో నిర్వహించాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి కారణంగా సాధ్యపడలేదని, అందువల్ల



సెన్సస్ 2027 కారక్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. జనవరి 2026 నుండి మొదలైన ప్రక్రియ రెండు దశలుగా జరుగుతుందని, మొదటి దశ క్రింద ఏప్రియల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 తేదీల మధ్య రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 30 రోజుల పాటు హౌస్ లిస్టింగ్ సెన్సస్ ప్రక్రియ, రెండవ దశ లో దేశ వ్యాప్తంగా ఏక కాలంలో ఫిబ్రవరి 2027 నెలలో జనభా గణన జరుగుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టరు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసరుగాను, జాయింట్ కలెక్టర్ అడిషనల్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గాను జరిగే ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి డిస్ట్రిక్ సెన్సస్ అధికారిగా పర్యవేక్షిస్తారన్నారు. అలాగే మండలాల్లో తహశిల్దారులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో మున్సిపల్ కమీషనర్లు చార్జి ఆఫీసర్లు గాను, యంపిడిఓలు అడిషనల్ చార్జి ఆఫీసర్లుగాను ఉంటారన్నారు. సెన్సస్ కార్యక్రమ నిర్వహణలో భాగంగా చార్జి ఆఫీసర్లు ప్రతి 700 నుండి 800 జనాభా కలిగిన ఆవాసాలను ఎన్యూరేషన్ బ్లాకులుగా గుర్తించాలని డిఆర్ఓ చార్జి ఆఫీసర్లను కోరారు. అలాగే బ్లాక్ ఎన్యూమరేటర్లను, సూపర్ వైజర్ ల నియామకం చేపట్టి, వారికి మాస్టర్, ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన గణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. తొలిదశలో హౌస్ లిస్టింగ్ నిర్వహణకు మున్సిపాలిటీలు, మండలాల్లో కొత్తగా విస్తరించిన కాలనీలలో ఇంటి నెంబరు లేని ఇళ్లన్నిటికి వెంటనే నెంబర్లు కేటాయించాలన్నారు. బ్లాకుల గుర్తింపు, ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల శిక్షణా కార్యక్రమాలను మార్చి 1వ తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రినాథ్, కాకినాడ ఆర్డిఏ ఎస్.మల్లిబాబు, కలెక్టరేట్ సెక్షన్ అధికారి యం.జగన్నాధం పాల్గొని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సెన్సస్ 2027 నిర్వహణ అంశాలపై తహశిల్దారులు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలకు వివరించారు.

# వైభవంగా ఉమాకుక్కుటేశ్వరుల కల్యాణ మహోత్సవం



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 13:** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పుణ్యక్షేత్రం పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంబరాన్నంటాయి . స్థానిక శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం నుంచి మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### శాస్త్రోక్తంగా ధ్వజారోహణ, అంకురార్పణ

ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయ వేద పండితులు, అర్చక స్వాములు శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవాలకు నాంది పలుకుతూ అంకురార్పణ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు.

### కనుల పండువగా పెళ్లి పనులు.. ఎదురుకోలు ఉత్సవం

సాయంత్రం వేళ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్వామివారిని, అమ్మవారిని పెళ్లి కుమారుడు, పెళ్లి కు మార్తెగా అలంకరించి పసుపు దంచే (పసుపు వాయనం) కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఎదురుకోలు సన్నాహం ఆలయం వద్ద నుండి పెద్ద బజారు వరకు అత్యంత వైభవంగా సాగింది. మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాల మధ్య ఈ ఊరేగింపు సాగింది.

### దేదీప్యమానంగా కళ్యాణ మహోత్సవం

రాత్రి 8:30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పచ్చని పందిరిలో, పరిమళభరిత పుష్ప అలంకరణల మధ్య శ్రీ ఉమాకుక్కుటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, శాస్త్రోక్తంగా జరిగిన ఈ దివ్య కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు, దర్శనం కోసం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు.

# నులి పురుగు నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఎంపీడీవో వెంకటరామన్.

**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 13 :** ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన ఆత్రేయపురం, ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ, 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల్లో నులిపురుగుల నియంత్రణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, బలహీనత, ఆకలి మందగించడం, చదువుపై ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ద్వారా అల్బెండజోల్, మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని, అలాగే పాఠశాల హాజరు, చదువులో ప్రతిభ పెరుగుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రతి అర్హత గల బాలబాలికకు మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాల సమిష్టి కృషి అవసరమని అన్నారు. ఈ సమావేశములో సౌమ్య, వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ పరిపాలనాధికారి, వి.రామ స్వరూప్, టి.సత్యనారాయణ, వీఒఇజూ, టి.అరుణ కుమారి, జుూ, ర్యాలి ప్రాదమిక ఆరోగ్య కేంద్రం పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన పెద్దమ్మ తల్లి ఆలయం..

## అమ్మవారికి విశేష పూజలు...- అన్నదానం..

**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 13 :** కోరిన కోర్కెలు తీర్చే అమ్మ గా ప్రసిద్ధి చెందిన మండపేట ఏడిద రోడ్డు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం లో భక్తులు పోటెత్తారు. మాఘమాసం శుక్రవారం సందర్భంగా ఆలయం వద్ద అమ్మవారికి ఆలయ చైర్మన్ వాళ్ళ వీరబాబు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. ఇక్కడ ప్రతి రోజూ వందలాది మంది భక్తులు నలుమూలల నుండి విచ్చేసి పెద్దమ్మ తల్లి ను దర్శించుకుంటున్నారు. ఈ నేపద్యంలో శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారు అని చైర్మన్ తెలిపారు. పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తురాలు పడాల వెంకటరెడ్డి సత్యవతి మనవరాలు భక్తురాలు అపరంజి పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని తన న్యాయమైన కోరిక తాను డాక్టర్ కావాలనే కోరిక కోరుకోగా నేడు తాను డాక్టర్ అయినా సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం అపరంజి నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు అధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. గురుస్వామి మేడిశెట్టి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ వాలిన వీరబాబు మాట్లాడు తూ వచ్చే ఉగాదికి పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ పూజ కార్యక్రమాలుకు భక్తులు అమ్మవారి ఆలయం కు వచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉగాది రోజున పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలకు భక్తులకు ఆలయం తరుపున




పసుపు,కుంకుమ గాజులు భక్తులకు పూజ సామాగ్రిని భక్తులకు అందజేస్తున్నట్లు చైర్మన్ వీరబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతినా శ్రీనివాస్, సిహెచ్ కొండా, మండిపూడి చంద్రశేఖర్, అత్తమూరు చిన్నబ్బు,చల్ల శివరాం, ఆడాల సత్తిబాబు, కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# వైభవంగా విజయ దుర్గా దేవి వార్షికోత్సవము

**కొత్తపేట ముసలో మాట ఫిబ్రవరి 13 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం రావులపాలెం గ్రామం సోమ-సుందర రెడ్డి నగర్ దేవి సెంటర్లో వేంచేసియున్న పిలిస్తే పలికే తల్లి భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ తన చల్లని చూపుతో భక్తులను ఎల్లవేళలా కాపాడుతున్న విజయ దుర్గ అమ్మ 12వ వార్షికోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఆవు పాలు ఆవు నెయ్యి ఆవు పెరుగు తేనె పళ్ళ రసాలు గంధం నదీ జలాలతో అభిషేకం, పసుపు కుంకుమ వస్త్రాలు సమర్పించి . అనంతరం భక్తులు దర్శనాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు,విజయ దుర్గ ఉత్సవ విగ్రహం రథం పై సోమ సుందర్ రెడ్డి నగర్ కాలనీ వీధి ల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు, చింతలూరు నుండి వచ్చిన గరగల బృందం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం మహిళలు, లలితా సహస్రనామములు చదివి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 13 :** రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల్లో జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జాతీయ రహదారి లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కానీ ప్రమాదాలు జరిగినప్పుడు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వైద్య సదు-పాయం సకాలంలో అందటం లేదని అందుచేత ప్రతి 50 కిలోమీటర్లకు ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యంగా రాజమండ్రి కి తునికి సెంటర్ పాయింట్ గా ఉన్నటువంటి జగ్గంపేటలో జాతీయ రహదారిని అనుకుని నూతనంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ట్రోమా సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా సకల సదుపాయాలు కలవని కాబట్టి జగ్గంపేటలోట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

# జగన్మాత అమ్మవారి దివ్య మంగళ దర్శనం



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 13:** ఏజెన్సీ మొఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు దివ్య మంగళ దర్శనం కోసం శుక్రవారం అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలందుకుంటున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథ శర్మ, శ్రీను శర్మ తెలిపారు

# ఘనంగా పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం.



**గండేపల్లి. మనసులో మాట. నవంబర్ 13.** గండేపల్లి మండలం మురారి గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజులు ముందు ఈ కళ్యాణాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణాన్ని జరిపించారు. ముందుగా స్వామివారిని గ్రామమంతా మేళ తాళాలతో భాజా భజంత్రీలతో గ్రామస్తులు మహిళలు ఊరేగించి స్వామివారిని దేవాలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఏడు గంటలకు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. వేద పండితులు భవాని పట్ల శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ నిర్వహించారు ముఖ్య అతిథులుగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జీను మణిబాబు, పాల్గొన్నారు ఈ కళ్యాణంలో గ్రామస్తులే కాకుండా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల చిట్టిబాబు, అడబాల ఆంజనేయులు ఇతర గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున పట్టు వస్త్రాల సమర్పణ



**పిఠాపురం, (మనసులో మాట)ఫిబ్రవరి 13:** పిఠాపురంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను జనసేన పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా సమర్పించాయి. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు, యువనేత ఓదురి కిషోర్ ఆధ్వర్యంలో ఈ పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఆలయ సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ నేతృత్వంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, క్యూ లైన్ల నిర్వహణ చేపడుతున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస వసతుల విషయంలో రాజీ పడకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు చిక్కాల వరలక్ష్మి, ఉపాధ్యక్షుడు బాలి పిల్లి అనిల్ కుమార్, పాదగయ మాజీ చైర్మన్ ఆగంటి ప్రభాకరరావు, కొత్తం సుందర్, బొజ్జాలోవరాజు నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంపరలో వైభవంగా ముక్తేశ్వర స్వామి దివ్య కళ్యాణం



**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 14:** శ్రీనాథ మహాకవి బీమ కండం ద్వారా జాతీయ ప్రాచుర్యం సంతరించుకున్న పెదపూడి మండలం పుట్టకొండ శివారు సంపర ముక్తేశ్వరంలో బాల త్రిపుర సుందరి సమేత వీక్షణా ముక్తేశ్వర స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈవో వడ్డాది సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు సోంబాబు శర్మ, శైవ ఆగమ శాస్త్ర పండితులు దొంతకుర్తి ఈశ్వర్ శర్మ తదితర పండితులు బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి కళ్యాణాన్ని మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో నిర్వహించారు. గ్రామస్తులు భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారి దివ్య కళ్యాణం వైభవంగా జరిగింది. సప్త మహర్షులు స్వయంగా ఈ క్షేత్రంలో పూజలు నిర్వహించినట్లు ఆలయ చరిత్ర వివరిస్తుంది. కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖర స్వామి స్వయంగా బాల త్రిపుర సుందరి సమేత వీక్షణ ముక్తేశ్వర స్వామిని దర్శించి పూజించినట్లు కూడా ఆలయం చరిత్ర వివరిస్తుంది. పరిసర గ్రామాల నుండి స్వామివారి దివ్య కళ్యాణానికి భక్తులు భారీగా తరలివచ్చారు. గ్రామస్తులు ప్రసాద వితరణ చేశారు.

# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం




## ఆలయానికి గేటు విరాళం



**గొలుగొండ, ఫిబ్రవరి 13,(మనసులో మాట):** గొలుగొండ మండలంలోని దార మల్లేశ్వర స్వామి ఆలయం మండపానికి ఆర్టీసీ సిబ్బంది జోగంపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి గంగాధర్ దుర్గా రాజేశ్వరి దంపతులు స్టీల్ గేటును బహూకరించారు. మండపానికి గేటు మరమ్మతులు గురి కావడంతో కోతులతో ఇబ్బంది కలగ డం తో భక్తులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గేటును విరాళంగా అందించారు.శుక్రవారం ఈ గేటును పాత మల్లంపేట సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ ఆలయ పూజారి మణి సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తోటి సిబ్బంది దాతలను అభినందిస్తూ వారి సేవాభావాన్ని ప్రశంసించారు.

## శివరాత్రి సందర్భంగా 90 ప్రత్యేక బస్సులు

### నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ధీరజ్



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 13, ( మనసులో మాట)** :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 14 సాయంత్రం నుండి 16 సాయంత్రం వరకు కళ్యాణపులోవ మరియు దారమఠం శైవ క్షేత్రాలకు నర్సీపట్నం మరియు అనకాపల్లి డిపోల నుండి 90 ప్రత్యేక బస్సులు నడుపుటకు నిర్ణయించామని నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. ధీరజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు నర్సీపట్నం నుండి దారమఠం శైవక్షేత్రానికి 10 బస్సులు, అదే విధంగా కళ్యాణపులోవ క్షేత్రానికి నర్సీపట్నం, కొత్తకోట, దొండపూడి ఫారెస్ట్ గేట్, కొంతలం, రావికమతం , చోడవరం మొదలగు ప్రాంతాల నుండి 80 ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గబ్బాడలో ఘనంగా పోతురాజుల బాబు పండుగ



**నర్సీపట్నం, ఫిబ్రవరి 13, ( మనసులో మాట) :** మండలంలోని గబ్బాడలో పోతురాజుల బాబు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం జనసేన నాయకుడు అప్పన ఎన్ ఎస్ జి దొరబాబు హాజరయ్యారు. స్థానిక జనసేన నాయకుడు పోతల గణేష్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండేలా పోతురాజు బాబు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. మంచి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పండుగ మరింత శోభామయం కావాలని కోరారు. యువత మంచి లక్షలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, సహదేవుడు, బైన మురళి, లంక సత్యనారాయణ, మారిశెట్టి రాజా, గొశీప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ ను సన్మానించిన సర్పంచ్ శిరీష



**మాకవరపాలెం రూరల్, ఫిబ్రవరి 13, ( మనసులో మాట) :** ఇటీవల ఉత్తమ తహసీల్దార్ గా పురస్కాన్ని అందుకున్న మాకవరపాలెం తహశీల్దార్ బాణం వెంకటరమణను మాకవరపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి శిరీష ఘనంగా సత్కరించారు. తహశీల్దార్ బాణం వెంకటరమణ ఉత్తమ తహశీల్దార్ పురస్కారాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా స్వీకరించిన సంగతి తెలిసిందే. మీ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ, తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన దగ్గరనుండి మండలంలో భూ సమస్యలు పరిష్కరించడంలోను మరియు భూమి రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలోనూ కీలకపాత్రను పోషించారని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ,గ్రామ పెద్దలు , రుత్తల నాని, రుత్తల రమేష్, అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## సచ్చిదానంద సరస్వతి స్వామీజీకి నివాళు లర్పించిన టీడీపీ నాయకులు.



**పాయకరావుపేట ఫిబ్రవరి 13 మనసులో మాట.** తుని తపోవనం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో శివైక్యం చెందారు.తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వ యకర్త కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి సీనియర్ నాయకుడు మజ్జూరి నారాయణరావు,జూరెడ్డి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, నక్కపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు కమ్మిల శివకృష్ణరాజు తదితరులు ఆశ్రమానికి చేరుకొని స్వామీజీ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# మహాశివరాత్రి మహోత్సవ నిర్వహణ కు సన్నహాలు

- 15 న భోగలింగశ్వర స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి మహోత్సవ నిర్వహణ కు సన్నహాలు
- ఏర్పాట్లు పరిశీలించిన దేవాదాయ ధర్మధాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసు లో మాట):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం లోని స్వయం భూ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఈ నెల 15 న మహాశివ రాత్రి మహోత్సవాలు ఘనంగా జరిపేందుకు సన్నహాలు జరుగుతున్నాయి. ఈ సందర్బంగా శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత మహోత్సవ ఏర్పాట్లు ను పర్యవేక్షించారు. ముందుగా ఆలయ మర్యాద లతో డిప్యూటీ కమిషనర్ సుజాత కు దేవస్థాన కమిటీ ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు స్వాగతం పలికి, స్వామి వారి చిత్రపటాన్ని అందించి శాలువా తో సత్కరించారు. అంతకుముందు డిప్యూటీ కమిషనర్ సుజాత స్వామి వారిని దర్శించుకొని పూజలు జరిపారు. అనంతరం దేవాదాయ ధర్మాధాయ డిప్యూటీ కమిషనర్ సుజాత మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని ఆరోజు రాత్రి సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. అలాగే భక్తుల రద్దీ కి సరిపడే ఏర్పాట్లు తోపాటు ఎండ తగలకుండా టెంట్లు వెయించాలని సూచించారు. భక్తులు దాహార్తిని తీర్చడానికి మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. రక్షణ కోసం తగు బందోబస్తు ఏర్పాట్లు పోలీసు శాఖ కు, ప్రజా ఆరోగ్య శాఖ కు తెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.మురళీకృష్ణ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన కమిటీ ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, పాలక మండల సభ్యులు మద్దాల నారాయణరావు, యలమంచిలి బంగార్రాజు, రాపేటి లీల నాగ సంతోష్, దూలశీ సత్యవతి, బాదంపూడి కొండమ్మ, అర్చకులు పేరూరి చినిస్వామి, సాత్విక్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్ లను జాప్యం చేస్తే సహించేదిలేదు

- కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యత
- అనకాపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- అనారోగ్యానికి గురైన టీడీపీ శ్రేణులు నుంచి సీఎం సహాయ నిది దరఖాస్థులు స్వీకరణ
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట) :** అనకాపల్లి పట్టణం గవరపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో ప్రజలు, టిడిపి శ్రేణులు వివిధ సమస్యలు పై రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కు ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా మహాత్మాజ్యోతి బాపులే బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలను నిర్మించాలని కోరగా మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా అనకాపల్లి మండలం, పాపయ్యపాలెం లో రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరారు. కశింకోట మండలం జెట్టపురెడ్డి తుని గ్రామంలో ఇళ్ల పై విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరగా వెంటనే ఆర్ఇసిఎస్ అధికారులతో మాటా్లడారు. అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పిర్యాదు చేయగా ఆయన తహశీల్దారు తో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాల ను మంజూరు చేయాలనీ కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ సమస్యలన్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర, దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఛైర్మెన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# భక్తులపై దురుసుగా ప్రవర్తించ వద్దు -జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**రావికమతం ఫిబ్రవరి 13 (మనసులో మాట):** మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు బాబు ఉత్సవాలు కు వచ్చే భక్తులపై దురుసుగా ప్రవర్తించవద్దని అధికారు లకు జిల్లా కలెక్టర్ హితవు పలికారు. శుక్రవారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజుతో పాటు ఆమె ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన రింగ్ రోడ్డు, వాహన పార్కింగ్ , భోజనశాల, వంటశాల, భక్తుల విశ్రాంతి షామియా నా, ఆలయం వద్ద క్యూ లైన్లు రిజర్వాయర్ వద్ద ఘాట్లు ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు స్వయంగా కలెక్టర్ కు చూపిం చారు. ఉత్సవాల ఏర్పాట్లను స్వయంగా ప్రజా ప్రతినిధి డిజైన్ చేయడం ఇక్కడే చూశానని ఎమ్మెల్యేను కొనియాడారు . అనంతరం అధికారులతో ప్రజా ప్రతినిధులు ఆమె సమావేశం అయ్యారు. ఈ ఉత్సవాలకు తరలి వచ్చే వారిని అతిధులుగా భావించి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీటికి, అన్న ప్రసాదం పంపిణీ ఏర్పాట్లు చేస్తున్న ప్రజా ప్రతినిధుల బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన పిలుపుమేరకు ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్న ప్రజా ప్రతినిధుల బృందానికి, అధికారులకు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే రాజు అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు వారికి కేటాయించిన పనులను దగ్గరుండి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. దర్శనానికి వచ్చే భక్తులను స్నేహ భావంతో చూడాలని సూచించారు. ఎండిఓ మహేష్ మాట్లాడుతూ మండలంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 500 మంది సిబ్బందిని ఉత్సవాలకు నియమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన్న కొండ నాయుడు, నియోజవర్గ టిడిపి మహిళా కోట నిలవేణి తాసిల్దార్ అంబేద్కర్, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# "ఎఐ సమ్మిట్ " కు ప్రతిభా విద్యాలయం విద్యార్థిని హర్షిత దొడ్డి ఎంపిక

- ఈ నెల 16 నుంచి డి ల్లీలో జరిగే "ఎఐ సమ్మిట్ " కు ప్రతిభా విద్యాలయం విద్యార్థిని హర్షిత దొడ్డి ఎంపిక పై హర్షం




**సబ్బవరం , పిబ్రవరి 13, మనసులో మాట:** భారతదేశ రాజధాని ఢిల్లీలో ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరయ్యే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సమ్మెట్టుకు సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థిని హర్షిత దొడ్డి ఎంపిక కావటం పట్ల పలువురు హర్షాత్రేకా లు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఇక్కడి ప్రతిభావిద్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ స్కూల్ కరస్పాండెంట్ రమణ మాట్లాడుతూ గడచిన 2025 సంవత్సరానికి గాను నీతి అయోగ్ సంస్థ న్యూఢిల్లీలో ఏర్పాటు చేయబోయే "ఏఐ సబ్మిట్" కోసం భారతదేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన అట్టర్ థింకరింగ్ ల్యాబ్ విద్యార్థులను కొత్త ప్రాజెక్టులతో హాజరుకావాలని ఆహ్వానించింది అన్నారు. సబ్బవరం ప్రతిభ విద్యాలయంలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ మెంటార్ రాజశేఖర్ సారధ్యంలో పదవ తరగతి చదువుతున్న హర్షిత దొడ్డి స్త్రీలు ధరించే వస్త్రధారణలో ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా పడుతున్న అవస్థల నుంచి గట్టెక్కించే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమమేధోసంపత్తి) అనే టెక్నాలజీ ద్వారా ఎలా అధిగమించి వచ్చు అన్న అంశంపై నీతి అయోగ్ ప్రకటించిన కాంపిటీషన్ కు ప్రాజెక్ట్ పంపించడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో సుమారు 100 మంది పాఠశాలలు ఈ పోటీలకు హాజరుకాగా , అందులో 50 పాఠశాలలను అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులుగా గుర్తించారని, అందులో మన ప్రతిభ విద్యాలయానికి చెందిన హర్షిత దొడ్డి ఎంపికై ఈనెల 16న జరగబోయే ఏఐ సబ్మిట్ కు ఆహ్వానం లభించడం హర్షనీయమన్నారు. ఇ క్కడి ప్రతిభ విద్యాలయంలో ఏఐ టెక్నాలజీ మెంటరుగా పనిచేస్తున్న రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాని నీతి అయోధ్య సంస్థ ఈ పాఠశాలలో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా కొత్త కొత్త సాంకేతిక ప్రయోగాల్లో భాగంగా చేపట్టిన ఏఐబి టెక్నాలజీ లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. వివిధ రకాల ప్రాజెక్టుల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ, టెన్త్ విద్యార్థిని హర్షిత దొడ్డి ఎంపిక చేసుకున్న స్త్రీల వస్త్రాల తయారీకి సంబంధించి పంపిన ప్రాజెక్టు ఏఐ బిస మెట్టుకు ఎంపిక కావటం గర్వకారణంగా ఉందన్నారు.ఈనెల 16న ఢిల్లీలో భారత్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ" కృత్రిమ మేధోసంపత్తి" నిపుణులు, గూగుల్ ప్రతినిధులు హాజరయ్యే సబ్మిట్ కు హాజరయ్యేందుకు హర్షిత దొడ్డికి రవాణా కు ఫ్లైట్ చార్జీలతో సహా ఒక ఎస్కార్ట్ ను కూడా నీతి అయోగ్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఆరోజు జాతీయ స్థాయిలో హర్షిత దొడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తాను తయారు చేసిన ప్రాజెక్టు ప్రయోజనాలను ఏఐ సమ్మిట్ లో వివరించి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదింష చాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ముందు ఏ టెక్నాలజీ విద్యార్థులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు ఈ సమావేశంలో ప్రతిభ విద్యాలయం డైరెక్టర్ శరత్ తేజ, వైస్ ప్రిన్సిపల్ కనకమహాలక్ష్మి, విద్యార్థి హర్షిత తల్లి శ్రావణి లు పాల్గొన్నారు .

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రముఖ పర్యాటక క్షేత్రం ప్రధాన రహదారి పై గోతులు పూడ్చాలి

- **ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు, బిఎస్ పి జిల్లా ఇంచార్జి సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్**



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట) :** అనకాపల్లి మండలం తుమ్మపాల నుంచి ప్రముఖ పర్యాటక క్షేత్రం బొజ్జన్నకొండ కు వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్చార్జ్ కొణతాల హరినాథ్ బాబు, బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్ చేశారు. ఈ రహదారి లో చెరువులను తలపించే విధంగా ఉన్న పెద్ద పెద్ద గోతులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక క్షేత్రమైన బొజ్జన్న కొండకు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి ఈ విధంగా ఉ ందంటే అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏమిటో స్పష్టం అవుతుందన్నారు. రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతా లైన, పట్టణ ప్రాంతా లైన వాటి అభివృద్ధి రహదారుల పై ఆధారపడి ఉంటుందని అధికారులు గుర్తించాలన్నారు. ఈ రహదారి దుస్థితి కి కారణమైన భారీ వాహనాల రాకపోకలు, వాటి పరిమితికి మించిన లోడింగ్ వంటి విషయాలు పైన కూడా అధికారులు దృష్టి సారించాలన్నారు. అరకొరగా పనులు నిర్వహిస్తే అలానే ఉంటాయని గుర్తించాలని అందుకే పూర్తిస్థాయిలో పటిష్టమైన నిర్మాణాలు చేపట్టాలని వారన్నారు. ఏదేమైనా ప్రధాన రహదారి కి పూర్తిస్థాయి లో పటిష్టమైన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విప్రో-సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్ కు 24 మంది ఎంపిక

**స్కాలర్షిప్ లకు ఎంపికైన విధ్యార్థులు, ఉపన్యాసకులు**



**చోడవరం, ఫిబ్రవరి 13(మనసులో మాట ):** విప్రో సంస్థ అందించే విప్రో–సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్ లకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విధ్యార్థులు 24 మంది ఎంపికయ్యారు . ఈ మేరకు శుక్రవారం కళాశాల లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్న వీరికి ఒక్కొక్కరికి ఏడాదికి 30వేల రూపాయలు స్కాలర్షిప్ గా మూడేళ్లు 90వేల రూపాయలు విప్రో సంస్థ అందచేస్తదని ఆయన చెప్పారు. అదేవిధంగా రిలయన్స్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా అందచేసే 5000 స్కాలర్షిప్ ల్లో భాగంగా తమ కళాశాల బీఎస్సీ కంప్యూటర్స్ ప్రధమ సంవత్సర విద్యార్థిని వై. ధనలక్ష్మి ఎంపకైనట్టు తెలిపారు. ఈమెకు ఏటా 50 వేల రూపాయలు లెక్కన మూడేళ్లు ఒక లక్ష 50వేల రూపాయలు స్కాలర్షిప్ గా అందచేస్తారని ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ స్కాలర్షిప్ లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విధ్యార్థులకు మాత్రమే అందచేస్తారని ఆయన స్పష్టం చేశారు . రానున్న 2026-27 విధ్యార్థి సంవత్సరం లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి అధిక సంఖ్యలో విప్రో–సంతూర్ స్కాలర్షిప్పులు సాధించాలని ఆకాంక్షించారు. స్కాలర్షిప్ లకు ఎంపికైన 25 మంది విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు ఇతర ఉపన్యాసకులు, సిబ్బంది అభినందించారు.

# ఏకాగ్రతతో చదువుకుంటే బంగారు భవిష్యత్తు

**తోటాడ హైస్కూల్ లో పబ్లిక్ పరీక్షల అవగాహన సదస్సు**

**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నప్పుడే అనుకున్నది సాధించగలరని లైఫ్ కోచ్,ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు అలజంగి ఉదయ కుమార్ అన్నారు. తోటాడ జెడ్పి హైస్కూలులో శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పరీక్షల సమయంలో ఎలాటి భయం లేకుండా ఉండాలని సూచించారు. కని పెంచిన తల్లిదండ్రులను, పాఠాలు నేర్పే ఉపాధ్యాయులను ఎప్పుడూ గౌరవిస్తూ ఉండాలని అన్నారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పది పరీక్షల్లో సత్తా చాటి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్వివి పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్, ట్రస్టీ శ్యామ్, స్థానిక నాయకులు దొడ్డి రమేష్, కుమార్, ట్రస్ట్ సభ్యులు వానపల్లి అప్పలరాజు, కాకి అప్పారావు, నూకలక్ష్మీ నారాయణ, వీరబాబు, ఎంపిపి స్కూల్ హెచ్ఎం శివరామ ప్రసాద్, ఉపాధ్యాయులు రామచంద్రరావు, మరియు అధ్యాపకులు ,స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి -ఛలో విజయవాడకు పిలుపు



**పాడేరు రూరల్, ఫిబ్రవరి 13 (మనుసులో మాట) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వత్తిడి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం పాడేరు కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు పీ.డి. చక్రవర్తి, కార్యదర్శి షేక్ రహీమ్ తుల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన జి. ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల మంజూరు, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడం, జర్నలిస్టులకు సమగ్ర ఆరోగ్య బీమా పథకం అమలు, మీడియా కమిషన్ ఏర్పాటు, వృద్ధాప్య పెన్షన్ సదుపాయం కల్పించడం వంటి కీలక డిమాండ్లతో విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి సమాచార శాఖ మంత్రి, కార్మిక శాఖ మంత్రులకు వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వృత్తి గౌరవం, భద్రత, జీవనోపాధి పరిరక్షణ కోసం ఈ పోరాటం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. ఈశ్వరరావు, విశాఖ సిటీ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ విశాఖ సిటీ అధ్యక్షుడు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, పాడేరు, అరకు నియోజకవర్గాల ప్రతినిధులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మూడు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణం

**భూమి పూజ నిర్వహించిన గ్రామ సర్పంచ్ బి శెట్టి గంగప్పలనాయుడు**



**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట:**మండలంలోని మూలపేట గ్రామంలో గల ఆవకాలవ రెగ్యులేటర్ వద్దనున్న స్మశాన వాటిక ప్రహరీ గోడకు ఎంపీటీసీ గ్రాంట్ రెండు లక్షలు, పంచాయతీ గ్రాండ్ లక్ష రూపాయలు మొత్తం మూడు లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి తోటాడ ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి సర్పంచ్ బీ సెట్ గంగ అప్పలనాయుడు ఈరోజు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం ఆడారి సత్యనారాయణ, మొల్లేటి గోవిందరావు, యల్లపు హైమావతి, నాయుడు ఆవకాలవ చైర్మన్ ఆడారి సన్యాసినాయుడు, విశాఖ డైరీ మాజీ అధ్యక్షులు సరగడం నాగేశ్వరరావు, కాండ్రేగుల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు యల్లపు రాజేశ్వరరావు, ఆడారి కాశీ రావు, కాండ్రేగుల గాంధీ, బీసెట్టి మధు, బీశెట్టి నాగేశ్వరరావు, సరగడం భాస్కరరావు, ఆళ్ల సూరి అప్పారావు ,ఆడారి మోహన్ రావు, బీశెట్టి సాంబశివ కాండ్రేగుల గోవిందరావు, దొడ్డి శ్రీను, బొడ్డేడ నాగరాజు, బొడ్డేడ సూరి అప్పారావు, కాండ్రేగుల చంటి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన సదస్సు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ కన్నూరు అన్నపూర్ణ**



**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** మండలంలో గల మునగపాక సచివాలయ ప్రాంగణంలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి వంద రోజులు కార్యక్రమంలో భాగంగా మునగపాక గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య కు ఆటంకం ఏర్పడుతుందని, ఆరోగ్యపరంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, బాల్య వివాహాల చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ అంగనవాడి కార్యకర్తలు పి హేమలత, టి సరస్వతి, బి రేవతి పద్మ, కే శివ గణేష్ అమ్మ, డి మంగతల్లి, పి పద్మ, కార్యదర్శి అప్పలరాజు, డి ఎ సంతోషి, పి విజయ దబ్బ్యు ఏపాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరు పాటించాలి

**గవరపాలెంలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం**



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట)** : అనకాపల్లి గవరపాలెం అగ్గిమర్రిచెట్టు వీధి లో ఆరోగ్యశాఖ, మలేరియా డిపార్ట్మెంట్ ప్రభుత్వం నిర్దేశించిన ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భోగలింగేశ్వర దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అలా కాకపోతే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దోమకాటు నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్గిఉండాలన్నారు. మలేరియా ఇన్స్పెక్టర్ కోదండ రాము మాట్లాడుతూ రెండు రకాల దోమలు కుడితే హానికరమనన్నారు. మలేరియా వంటి వ్యాధులు ప్రబలతాయని, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని కోదండ రాము అన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ అప్పలరాజు, 81 వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ఆడారి సంతోష్, శానిటేషన్ సెక్రటరీ లు ఏఎన్ఎం లు, సేవాసదన్ నాయకులు కొణతాల ఆదినాగేశ్వరరావు, కొణతాల కారుబాబు, కాండ్రేగుల వెంకట వీర అప్పారావు, కాండ్రేగుల మంగ, కాండ్రేగుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాశీవిశ్వేశర స్వామి దేవస్థానం లో స్థంభానికి నూతన ఇత్తడి తొడుగుల కార్యక్రమం

**దేవాదాయ ధర్మధాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత చే ప్రారంభం**



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట)** : అనకాపల్లి వేల్పులవీధి లో స్వయం భూ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో స్థంబానికి నూతనంగా తయారు చేసిన ఇత్తడి తొడుగుల కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మధాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత ప్రారంభించారు. అలాగే ఈ ఆలయంలో ఈనెల 15 న నిర్వహించే మహాశివ రాత్రి మహోత్సవ ఏర్పాట్లు ను అమె పరిశీలించారు. ముందుగా ఆలయ మర్యాద లతో డిప్యూటీ కమిషనర్ సుజాత కు స్వాగతం పలికి, శాలువా తో సత్కరించారు. అంతకుముందు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు జరిపారు. కాగా శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లు ను ఆలయ ఈఓ బి. మురళీకృష్ణ ను అడిగి తెలుసుకొని, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాటికొండ కామేశ్వరరావు(రాంబాబు), ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ ఎల్ ఏ ఎస్ డిగ్రీ కళాశాల మెగా జాజ్ మేళాలో 180 మంది ఎంపిక



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 13, ( మనసులో మాట) :** స్థానిక రామారావు పేట లోని 'ఎం.ఎల్.ఎ.ఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ జాబ్ మేళాలో 20 కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మేళాకు 320 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో 180 మంది వివిధ కంపెనీల ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి కళాశాల చైర్మన్ మీసాల సుబ్బన్న నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కెరీర్ సర్వీస్ మినిస్ట్రీ అఫ్ లేబర్ ఢ ఎంప్లాయిమెంట్ రితేష్ సింగ్ , కళాశాల కరస్పాండెంట్ మీసాల లక్ష్మయ్య , ప్రిన్సిపల్ పంపన తాతబ్బాయి , శివాజీ, కళాశాల అధ్యాపక సిబ్బంది, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు .

# ఇంటింటికి ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నుల వసూళ్లు



**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 13:** కోటవురట్ల మండలంలో ఇంటి పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అధికారులు అవస్థలు పడుతున్నారు. ఈనెల 15లోగా శత శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో రాత్రి పగలు ఇంటింటికి తిరుగుతున్నారు. శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి రఘురాం కోటవురట్లలో ఇంటి పన్నులు వసూళ్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు రూ. 47.87 లక్షలు ఇంటి పన్నులు వసూళ్లు చేసామన్నారు. మొత్తం రూ. 75 లక్షలు వసూళ్లు చేయాల్సి ఉ ందన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సిబ్బందితో వెళ్లి ఇంటి పన్నులను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇంటి పనులను ఫోన్ పే ద్వారా చెల్లిస్తే రసీదు జనరేట్ అవుతుందన్నారు. ప్రతిరోజు ఇంటి పన్నుల వసూళ్లపై జిల్లా అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారికి ఈరోజు నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలు తమకు సహకరించి శత శాతం ఇంటి పన్నుల వసూళ్లకు సహకరించాలని కోరారు.

# శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం



**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** మండలంలో గల గవర్ల అనకాపల్లి శ్రీ మరిడిమాంబ ఆలయ నిర్మాణం కొరకు గవర్ల అనకాపల్లి వాస్తవ్యులు కోట నర్వ లో నివాసం ఉంటున్న క్రీస్తు శేషులు మల్ల కన్నయ్య కుమారుడు సత్యం వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్ల నూకప్పారావు సత్యవతి దంపతులు మరిడిమాంబ ఆలయ నిర్మాణం కొరకు 25000/ రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి యొక్క దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఆలయ కమిటీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మహాశివరాత్రి కి ముస్తాబైన గౌరీపరమేశ్వరులు

**గౌరీపరమేశ్వర ఐలాండ్ వ్యవస్థాపకులు దాడి రవికుమార్ అధ్వర్యాన మహాశివ రాత్రి మహోత్సవాలు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసు లో మాట) :** అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ లోని గౌరీపరమేశ్వరులు ఈనెల 15 న జరిగే మహాశివ రాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. గౌరీపరమేశ్వర ఐలాండ్ వ్యవస్థాపకులు దాడి రవికుమార్ అధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రకరకాల విద్యుత్ సెట్టింగ్ లతో కనులు మిరిమిట్లుగొలుపే విధంగా తయారయ్యింది. గవరపాలెం నడిబొడ్డున ఉండే పార్క్ సెంటర్ గౌరీపరమేశ్వరులకు ప్రత్యేకత ఉంది. ఏటా మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది.

# గ్రామాల్లో సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు

**గాడి పాత్రునాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా..**



**కొయ్యూరు ఫిబ్రవరి 13 (మనసులో మాట):** వైసీపీ నాయకుడు గాడి పాత్రునాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పలు గ్రామాల్లో సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాడి పాత్రునాయుడు సోదరుడు గాడి సత్యనారాయణ, కుమారులు మురళీ, నరేంద్ర కుమార్ కలిసి ప్రజలు కూర్చునేందుకు వీలుగా వారి స్వగ్రామం అయిన కంటారం పీహెచ్సీ వద్ద,రామాలయం గుడి వద్ద,రాజుల బాబు గుడి వద్ద, గ్రామ సచివాలయం వద్ద, అలాగే బి కొత్తూరు గ్రామంలో సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ప్రజలకు సౌకర్యం కల్పించే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా పాల్మన్ పేట లో పోలీస్ సిబ్బంది విస్తృత పర్యవేక్షణ



**పాయకరావుపేట ఫిబ్రవరి 13 మనసులో మాట :** మహాశివరాత్రి సందర్భంగా పాల్మాన్ పేట గ్రామంలో శుక్రవారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సి.ఐ జి.అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం తమ సిబ్బందితో విస్తృతంగా పర్యవేక్షణ చేపట్టారు. శివాలయం,జగన్నాథ స్వామి ఆలయం,స్టేజ్ ప్రోగ్రామ్స్,ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సముద్ర స్నానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై గ్రామ పెద్దలకు,సంబంధిత అధికారులకు ముఖ్య సూచనలు అందించారు.

# నిదులు మంజూరు

**నిధులు మంజూరు కు కృషి చేసిన రోటరీ క్లబ్ ఛైర్మన్ బుద్ద రమణాజీ, కో-ఛైర్మన్ కద్మిశెట్టి సతీష్ లకు సత్కారం**




**అనకాపల్లి, ఫిబ్రవరి 13 (మనసు లో మాట) :** అనకాపల్లి రోటరీ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆసుపత్రి ఛైర్మెన్ బుద్ద రమణాజీ, కో ఛైర్మెన్ కద్మిశెట్టి సతీష్ లను ఘనంగా సత్కరించడం జరిగింది. రోటరీ ఇంటర్నేషనల్ నుంచి 50 లక్షలు నిధులు విడుదలకు కృషి చేసిన వారిరువుర్ని కాంటాక్ట్ ప్రెషర్ కుష్వంత్ డిఆర్ఎఫ్ సిపి రాజేశ్వర ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ ఆడిట్స్ ఏపీ గవర్నమెంట్ జి.శ్రీకాంత్ చేతుల మీదగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనకాపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, కార్యదర్శి, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా సబ్బి శ్రీనివాసరావు

**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :**



అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి గా సబ్బి శ్రీనివాస్ యాదవ్ గతంలో మూడు దపాలు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సేవలు అందించి ప్రస్తుతం అనకాపల్లి జిల్లాకు నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ యాదవులు జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అన్ని విధాలా వెనకబడి ఉన్నారని, వారి వృత్తి పరంగా ఉన్న ఇబ్బందులు వలన వారు సమాజంలో వెనకబాటుకు గురవుతున్నారని, వారిని సామజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడానికి సంఘము కృషి చేస్తుందాని వారి సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని చెప్పారు. నాకు ఈ పదవి రావడానికి సహాకరించిన జిల్లా అధ్యక్షులు బర్నికాన బాబురావు జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ నాయుకులు అందరికి పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ప్రభుత్వం హామీలను తక్షణమే నెరవేర్చాలి

**ఎస్ టి యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా**




**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):** కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎస్ టి యు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఐవి రామిరెడ్డి కె పరదేశి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ రద్దు, ఆర్థిక బకాయిలు చెల్లింపు, పిఆర్సి కమిషన్ నియామకం, మధ్యంతర భృతి ప్రకటన అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అనకాపల్లి జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. దీనికి జిల్లా నలుమూలల నుండి సుమారు 50 మంది సంఘ బాధ్యులు హాజరవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కు విన్నప పత్రము కూడా సమర్పించడం జరిగింది సమర్పించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు లను వేధిస్తున్న ఇతర సమస్యలు కూడా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో అతిథులుగా రాష్ట్ర కౌన్సిలర్ పి గంగాధర్, ఉపాధ్యక్షులు ఉదయ భాస్కర్, మహిళా అధ్యక్షురాలు సునీత, అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, ఎలమంచిలి బాధ్యులు రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ఇంటిపన్నులు చెల్లించని వారికి విద్యుత్, నీటిసరఫరానిలుపు చేయండి

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 13,(మనసులో మాట):** ఎస్. రాయవరం. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ఇంటి పన్నుల వసూలు ప్రక్రియలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఇ.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ నెల 15 నాటికి శత శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని,లక్ష్యాలను పూర్తి చేయని పంచాయతీ కార్యదర్శిలు బాధ్యత వహించాలని ఆమె అన్నారు. ఇంటి పన్నులు వసూలు పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆమె పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు. మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి మొండి బకాయిలు ఉన్న ఇళ్లకు విద్యుత్ సరఫరా, నీటిసరఫరా నిలిపివేయుటకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. లైసెన్స్ ఫీజులు, సెల్ టవర్స్ నుండి నాన్ టాక్స్ వసూలు చేయాలని సూచించారు. ధర్మవరం, పెను గోళ్ళ,తిమ్మాపురం, పెద గుమ్ము లూరు గ్రామ పంచాయతీలలో జరిగిన ఇంటి పన్నుల వసూలు ప్రక్రియలో ఆమె స్వయంగా పాల్గొని గృహ యజమానులకు తక్షణమే పన్నులు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ,పంచాయతీ కార్యద ర్శిలు ప్రసాద్, నాగ ప్రభు, రాజు, శ్రీను గ్రామ పెద్దలు నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపు రం లోని సంపంద తయారీ కేంద్రన్ని డిడిఓ నాగలక్ష్మి పరిశీలించారు. సౌపందతయారీలుపైశ్రద్ద చూపి, పంచాయితీల ఆదాయం పెంచుకోవాలని సూచించారు.




# అభినందన సభ ఘనంగా నిర్వహణ

**శోభకోట గ్రామంలో ప్రతిభ కనబరిచిన గ్రామవాసులకు ఘన అభినందన సభ**



**హుకుంపేట ఫిబ్రవరి 13 మనసులు మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం శోభకోట గ్రామంలో ప్రతిభ కనబరిచిన గ్రామవాసులకు ఘన అభినందన సభ నిర్వహించారు. గ్రామానికి చెందిన శోభ వల్లభ నాయుడు పోలీస్ కానిస్టేబుల్ పదవి నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందడంతో పాటు, 2025 నవంబరులో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో అరుణాచల్ ప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో రజత పతకాలు సాధించిన చిట్టపులి మోహిత్ కుమార్, వంతల లలిత్ సాయి తేజలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ మరియు పెద్దలు మాట్లాడుతూ గ్రామం నుంచి ఉన్నత స్థానాలకు ఎదిగిన సన్మాన గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి, పట్టుదల, క్రమశిక్షణ యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గిరిజనుల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో పురస్కార గ్రహీతలకు దుశాలువులతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు మరియు బహుమతులు అందజేశారు. గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లకే వెంకటరమణదొర, పురషకారి స్వామినాయుడు, రమణమూర్తి నాయుడు, గడ్డాల మత్యకొండబాబు, వంతల విజయశాంతి, సంతారి శాంతకుమారి, చిట్టపులి చంద్రకళ (వీఆర్వో), ఆర్.ఐ శోభ చిన్నవెంకటరమణ, గ్రామ సర్పంచ్ పలాసి శశిభూషణం నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గడ్డాల చిట్టినాయుడు, పలాసి పోతురాజు నాయుడు, గడ్డాల చిన్నబాలం నాయుడు, లకే మహేశ్వరరావు, శోభ సూర్యప్రకాశ్ నాయుడు, పురషకారి చిరంజీవి నాయుడు, అంగనైని దేవినాయుడు, వంతల గణేష్, గండేరు శ్రీను తదితర గ్రామస్తులు, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# హుందాతనం చంద్రబాబును చూసి నేర్చుకోండి వైసీపీకి హితవు

- **వైసిపి దిగజారుడు రాజకీయాలకు ప్రజలు అసహ్యించుకుంటున్నారు**
- **తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి**



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):** రాజకీయాలలో హుందాతనాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను చూసి వైసిపి నాయకులు నేర్చుకోవాలని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి హితవు పలికారు. శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి అధినేత నుంచి మొదలు సామాన్య కార్యకర్త వరకు అందరూ దిగజారుడు రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రిని తీవ్ర పదజాలంతో దూషించిన కేసులో అరెస్ట్ జైలులో చెప్ప కూడు తిన్నాను బుద్ధి రాలేదని, పుష్ప రేంజ్ లో గడ్డం కింద చేయి పెట్టి తగ్గేదేలే అంటూ రెచ్చిపోవడం రఫా రఫా రాజకీయాలకు నిదర్శనమని ఆమె విమర్శించారు. రాష్ట్ర సమస్యలపై వైసీపీ ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి సమస్యలపై మాట్లాడాల్సింది పోయి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మంచి పనులకు ప్రజలలో వస్తున్న మంచి స్పందన చూసి ఓర్వలేక సహనం కోల్పోయి వ్యవహరించడం, రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి శాంతిభద్రతలకు నిఘాతం కలిగించేలా వ్యవహరించడం దారుణం అన్నారు. వైసిపి నేతలు తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేదుల సూర్యప్రభ, లక్ష్మి పావని, అరుణ, తులసి, తెలుగు మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్దేశ్యపూర్వంగానే అప్పల రాజు ప్రభుత్వం పిడి యాక్ట్



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి13, (మనసులో మాట) :** బల్క్ డ్రగ్స్ పార్క్‌కు వ్యతిరేకంగా, నిర్వాసితుల సమస్యల పరిష్కారంకోసం అహర్నిశలు పోరాడుతున్న రైతు నేత, సిపిఎం నాయుకుడు ఎం అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పీడీ యాక్ట్ నమోదు చేసి, 45 రోజులపాటు విశాఖపట్నం కేంద్ర కారాగారంలో నిర్బంధించడం తీవ్రంగా ఖండించదగిన చర్య అనిసిపిఎంనక్కపల్లి మండలకమిటీపేర్కొంది. శుక్రవారం ఎస్. రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో అప్పలరాజునుకలిసిన కమిటిసభ్యులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగా ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి, రైతుల గళాన్నినొక్కడానికి ఈ కేసు పెట్టినట్లు స్పష్టంగా తెలుస్తోంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రజలందరూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ఈ అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకించారన్నారు. న్యాయస్థానంలో, అడ్వైజరీ బోర్డు పరిశీలనలో, పీడీ యాక్ట్ నమోదు చేయడానికి అప్పలరాజు అర్హుడు కాదని తేల్చి చెప్పి,ఆయనను నిర్దోషిగా విడుదల చేసిందన్నారు. ఇది ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు కాగా, ప్రజాస్వామ్య శక్తుల విజయంఅన్నారు. ఈ విజయోత్సవం సందర్భంగా సిపిఎం నక్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అప్పలరాజు గారిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మనబాల రాజేష్, నాయకులు మైలపల్లి మహేష్ బాబు, చేపల సోమేష్, కొర్ర ప్రసాద్, బొంది కాశి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని ప్రజల భూములు, జీవనాధారాలను కాపాడేందుకు పోరాడుతున్న అప్పలరాజు వంటి నాయకులు ప్రజల హక్కుల పరిరక్షకులన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ప్రజలకు ఆదర్శమని,ప్రజల తరఫున న్యాయపోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా సిపిఎం నక్కపల్లి మండల కమిటీ పేర్కొంది.

# సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష రద్దు చేయాలి

- **ఎస్ టి యు ఏపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాధర్నా**
- **ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ**




**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):** రాష్ట్రంలో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు ఇయ్యాలని ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు, ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానంలో పలు మార్పులు తీసుకురావాలని ఎస్ టి యు ఏపీ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు చంద్ర పద్మావతి డిమాండ్ చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యూ.ఏ.పీ) విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా గాంధీజీ విగ్రహం దగ్గర ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, ఉపాధ్యాయులు సరళతరంగా, సులభ తరంగా బోధనా తరగతులు నిర్వహించేలా పలు చర్యలు తీసుకోవటం వంటివి స్వాగతించ దగ్గ విషయమే అయి నప్పటికీ జాతీయ విద్యా విధానంలో పలు మార్పులు తీసుకు వచ్చేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సులు చేయాలన్నారు. కొత్త సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత ఓపిఎస్ ను అమలు చేయాలని ఆమె కోరారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని కోరారు. కార్యదర్శి ఇమంది రాజు మాట్లాడుతూ టీచర్లకు పెండింగ్ డిఏ లు మంజూరు చేయాలని ,ఆర్థిక బకాయిల చెల్లించాలని కోరారు. సకాలంలో పెన్షన్ సౌలభ్యాల చెల్లింపు జరపాలన్నారు. రాష్ట్ర హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కృష్ణ కుమార్, వేణుగోపాల్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల రమణ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. టి. యూ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో మహా ధర్నాలో పాల్గొన్నారు.

# నులుపురుగుల నివారణ పోస్టర్ను విడుదల చేసిన అధికారులు



**వి మాడుగుల ఫిబ్రవరి 13 (మనసులో మాట) :** మండల కేంద్రమైన మాడుగల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు సంబంధిత అధికారుల వద్ద నుండి తగిన సలహాలను తీసుకొని నులిపురుగుల నివారణ మాత్రను వాడాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపీడీవో కే అప్పారావు కేజే పురం కింతలి పీహెచ్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**చీడికాడ, ఫిబ్రవరి 13, (మనసులో మాట) :** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పిఎసిఎస్ అధ్యక్షులు బొబ్బాది తాతారావు మాజీ సర్పంచ్ వేపాడ నాగేశ్వరరావు ఉప సర్పంచ్ వేపాడ భూలేక అన్నారు మండలంలో దండి సురవరం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులును శుక్ర వారం వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిధులతో పనులు పూర్తయితే దండి సురవరంలో ప్రధాన డ్రైనేజీ సమస్య మెరుగుపడతుంన్నారు ఈ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోన శ్రీనివాసరావు అక్క బత్తుల రాము శ్రీనివాసరావు జనసేన నాయకులు కోరసాల రమేషు పాల్గొన్నారు

# సత్యసాయి ఆధ్వర్యంలో నామ సంకీర్తన...

**సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో**



**కె కోటపాడు, ఫిబ్రవరి 13 (మనసులో మాట):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్య సాయి నామ సంకీర్తన కార్యక్రమం జరుగుతున్నట్లు కన్వీనర్ బండారు నారాయణ పాత్రుడు తెలిపారు. స్థానిక విలేకరులతో అయిన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి దేవాలయంలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఆధ్యాత్మికంగా మారాలని, ధానధర్మాలతోపాటు భక్తి భావం అనుసరిం చాలని ఉద్దేశంతో సత్య సాయి భజన మండలి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని నారాయణ పాత్రుడు అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఎంతో ప్రభావితం ప్రతి గురువారం సత్య సాయి రామ మందిరంలో నామ సంకీర్తన అలాగే, తెల్లవారు నగర సంకీర్తన తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు. దీనిలో భాగంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని 15వ,తేదీ సాయంత్రం 6 గంటల నుండి గౌరీ సేవా సంఘం మరియు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాత్రి 12 గంటల వరకు నామ సంకీర్తన కార్యక్రమం జరుపుతారని అనంతరం భక్తులు శివలింగానికి గౌరీ పరమేశ్వరులకి ప్రత్యేక పూజలు జరిపి పాలాభిషేకం, పంచామృతాభిషేకం జరుగుతాయని ఈ బృహత్తర కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని నారాయణ పాత్రుడు కోరారు. భేమమలింగేశ్వర ఆలయంలో అన్న సమారాధన : అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి స్థానిక భీమలింగేశ్వర ఆలయంలో స్థానిక మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహ మూర్తి మరియు గ్రామ ప్రజలు య-ువకులు సహాయ సహకారాలతో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది అని నరసింహమూర్తి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని దీనిలో గెలుపొందిన విజేతలకు గృహపకర వస్తువులను అందజేస్తామని తెలిపారు.

# అనారోగ్యంతో సుకూరు పాఠశాల హెచ్ఎం మృతి



**హుకుంపేట ఫిబ్రవరి 13 మనసులో మాట :** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాల, సుకూరు ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గత నెలలో పాఠశాలకు సెలవు పెట్టి స్వగ్రామమైన కేరళకు వెళ్లిన ఆయన అక్కడే అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స పొందుతూ ఉండగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం కన్నుమూశారని కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది తెలిపారు.రాధాకృష్ణ సుకూరు ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు క్రమశిక్షణ, నైతిక విలువల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారని సహచర ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు కూడా ఆయన చేసిన సేవలు విశేషమని సిబ్బంది స్మరించారు.ఆయన మృతి పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఆయన అందించిన సేవలను ఎప్పటికీ మరువలేము” అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ పాఠశాల సిబ్బంది ప్రగాఢ సంతాపం ప్రకటించారు.రాధాకృష్ణ మృతి గిరిజన విద్యా రంగానికి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి - అధికారుల చొరవ అవసరం

- **పీజీఆర్ఎస్‌కు 109 అర్జీలు -- రెవెన్యూ క్లినిక్‌కు 16 వినతులు**



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 13 మనుసులో మాట :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో 109 అర్జీలు, ప్రత్యేక రెవెన్యూ క్లినిక్‌లో 16 వినతులు స్వీకరించబడ్డాయి. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఉ ఐటిడిఏ పీవో తిరుమాని శ్రీపూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు సంయుక్తంగా అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు వెంటనే పంపించి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లు, వీఆర్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరి స్తామని, మిగిలిన వాటికి గడువు తెలియజేస్తామని చెప్పారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, అలాగే Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసు కోవచ్చని సూచించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి సంతృప్తి స్థాయిని పెంచాలని, అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై చర్యలు తప్పవన్నారు.

**కొన్ని ముఖ్య వినతులు:**

అరకు డిగ్రీ కళాశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో కొత్త భవనం మంజూరు చేయాలని విద్యార్థులు వినతి సమర్పించారు. కొయ్యూరు మండలం గోపవరం గ్రామానికి వితంతు పింఛన్ మంజూరు కోరారు. మెట్టుజారి, బొడ్డపుట్టు గ్రామాల్లో అంగన్వాడీ భవనాల నిర్మాణం, రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసీ మహాసభ ప్రతినిధులు కోరారు. జి.మాడుగుల మండలం వంజరి గ్రామంలో జాతీయ రహదారి విస్తరణలో పంట నష్టం పరిహారం ఇవ్వాలని వినతి సమర్పించారు. పీఎం జన్మన్ ఇళ్ల బిల్లులు మంజూరు చేయాలని గోపాలపురం గ్రామస్థులు కోరగా, పినకోటలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. బొడ్డగొంది గ్రామానికి బ్రిడ్జి, సీసీ రోడ్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మునగపాక పంచాయతీ అభివృద్ధికి కోటి 15 లక్షలు నిధులు మంజూరు



ఇందిరమ్మ కాలనీలో భూమి పూజ చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం

**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మునగపాక గ్రామానికి కొత్త రోడ్డు నిర్మాణముకు కోటి 15 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ రోడ్డును జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెసిబి తో రోడ్డు భాగాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బొడ్డెడ అప్పలనాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలు జరగకుండా చర్యలు

**పోలీస్ యంత్రాంగం రోడ్లు భవనాల శాఖలు అధికారుల పర్యవేక్షణ**




**పరవాడ -ఫిబ్రవరి 13, (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ లంకెలపాలెం తరచూ రహదారి ప్రమాదాలు జరిగే లంకెలపాలెం, మూడు కల్వెర్ట్ జంక్షన్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణ మరియు దీర్ఘకాలిక భద్రతా చర్యలను అమలు చేయడం లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించారస్థల పరిశీలనలో క్రింది శాఖల అధికారులు పాల్గొన్నారు: పోలీసు శాఖ ప్రతినిధులు రహదారి మరియు భవనాల శాఖ అధికారులు ట్రాఫిక్ విభాగ సిబ్బంది నేషనల్ హై వే సిబ్బంది ఈ సంయుక్త పరిశీలన ద్వారా ప్రాంతీయ సమస్యలను సమగ్రంగా అంచనా వేశారు. గుర్తించిన ప్రధాన సమస్యలు పరిశీలనలో క్రింది ప్రమాదకర అంశాలు గుర్తించబడ్డాయి. అధిక వేగంతో వాహనాల రాకపోకలు సరైన హెచ్చరిక బోర్డులు మరియు మార్గదర్శక సూచనలు లేకపోవడం రాత్రి సమయంలో తగిన వెలుతురు లేకపోవడం గ్రామీణ రహదారులు ప్రధాన రహదారితో కలిసే చోట స్పష్టత లోపం దృష్టి అడ్డుకోవడం

**సూచించిన భద్రతా చర్యలు**

ప్రమాదాలను నివారించేందుకు క్రింది చర్యలు చేపట్టడం అవసరమని నిర్ణయించబడింది.వేగ నియంత్రణ కోసం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు అనధికారిక పాదచారి దాటివేతను నివారించేందుకు గార్డ్‌రైల్స్ ఏర్పాటు స్పష్టమైన లేన్ మార్కింగ్స్ మరియు “స్లో” సూచనలు ఏర్పాటు రాత్రి సమయంలో దృశ్యమానత పెంచేందుకు అదనపు వీధి దీపాలు / హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు చెట్ల కొమ్మల తొలగింపు ద్వారా దృష్టి స్పష్టత పెంపు రాత్రి మార్గదర్శకత్వం కోసం సోలార్ క్యాట్ ఐ లు ఏర్పాటు జంక్షన్‌కు ముందుగా హెచ్చరిక బోర్డులు మరియు వేగ పరిమితి సూచనలు ఏర్పాటు పై చర్యలను సమన్వయంతో తక్షణం అమలు చేస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడబడింది. సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి పాల్గొన్న వారు డిటిఓ జి మనోహర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జున రావు, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ గోపి కృష్ణ ఏ ఎమ్ వి ఐ హసీనా సుల్తానా, గీతా కావ్య నేషనల్ హై వే ఇంజనీరింగ్ విభాగం రిచర్డ్ పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**చీడికాడ, ఫిబ్రవరి 13, (మనసులో మాట) :** మండల కేంద్రమైన చీడికాడ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి ఈ సందర్భంగా మహాశివరాత్రి ముహూర్తం రాటను ఆలయం అర్చకులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వేశారు మహాశివరాత్రి ఆదివారం శివాలయంలో తెల్లవారుజాము నుండి పూజలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు

# నేటి ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 13, (మనసులో మాట) :** మెడికల్ ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టేందుకు నేడు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో నిర్వహించు ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వేమల కన్నబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ నాసిరకం మందులు అధిక ధరలకు విక్రయించి సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన మండి పడ్డారు మందుల షాపుల యజమానులకు ఔషధాలపై అవగాహన లేనప్పటికీ డబ్బులు ఆశ చూపి వేరొకరి నుండి సర్టిఫికెట్లతో చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు ఔషధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాల్సిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు మెడికల్ ఫార్మసీ మాఫియా పై ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకు ఉద్యమం కొనసాగిస్తామని కన్నబాబు హెచ్చరించారు

# గొల్లల పాలెం ఆశ్రమ నిర్మాణం కోసం మల్ల స్వామి చంద్ర నాయుడు దంపతులు విరాళం



**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** మళ్ల సోమచంద్ర నాయుడు లక్ష్మి నాగులపల్లి పిఎసిఎస్ సీఈవో మల్ల స్వామి చంద్ర నాయుడు దంపతులు తిమ్మరాజుపేట గ్రామస్తుల సహకారంతో దువ్వాడ రైల్వే స్టేషన్‌కు సుమారు 7 కిలోమీటర్ల దూరంలో నిర్మాణం అవుతున్న గొల్లలపాలెం ఆశ్రమం కోసం, నిన్న అరబుపాలెం అమ్మవారి సమక్షంలో జరిగిన 1980--81 బ్యాచ్ సమావేశంలో ₹10,116/- విరాళం సమర్పించబడింది.నా క్లాస్‌మేట్‌గా మేమిద్దరం కలిసి చదువుకున్న రోజుల్ని గుర్తు చేసుకుంటూ, ఇంత చక్కటి పుణ్య కార్యక్రమంలో భాగస్వాములు కావడం నాకు ఎంతో ఆనందంగా, సంతోషంగా అనిపించింది. నాయుడు గారి దంపతులు ఈ సేవలో భాగస్వాములు కావడం ఎంతో హర్షణీయం శ్రీనివాసరావు తెలిపారు. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు అయినందుకు ట్రస్ట్ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎప్పుడైనా మీరు నిర్భయంగా, విశ్వాసంతో ఈ ట్రస్ట్ నా క్లాస్‌మేట్ ట్రస్ట్ మా ట్రస్ట్ మన ట్రస్ట్" అని గర్వంగా చెప్పుకోగలరు. ఒక్క రూపాయి కూడా మిస్ యూజ్ కాకుండా రాబోయే తరాలకు సనాతన ధర్మం, సంస్కారం, విద్య అందించాలనే సంకల్పంతో ఈ నిర్మాణం కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఈ టీంలో ఉన్న అందరూ తమకు తోచిన విధంగా సహాయం చేసి భాగస్వాములు కావాలని వినమ్ర పిలుపునిస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసిన నారా లోకేష్ కు కృతజ్ఞతలు

## మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్



**మునగపాక, ఫిబ్రవరి 13, మనసులో మాట :** చీఫ్ జాబ్ క్రియేటర్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు మండల తెలుగుదేశం పార్టీ తరపున తెలియజేస్తున్నాము. గత ప్రభుత్వం బాధ్యతారహితంతో పెండింగ్లో పెట్టిన నిధులలో 120 కోట్లు ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలను మన కూటమి ప్రభుత్వం విడుదల చేసింది విద్యార్థులు చదువులకు ఆటంకం కలవకుండా ఏకైక లక్ష్యంతో మంజూరు చేసిన నారా లోకేష్ బాబు కి మా మండల తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని విజయ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం హయాంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి విద్యార్థులను ఉన్నత శిఖరాకుల్లో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయం ఎంతో హర్షనీయమని, శాసనమండలిలో విద్యార్థులకు నిధులు విడుదల చేయలేదని అడ్డుగా బుకాయిస్తున్న వైసీపీ నేతలకు ప్రజలే తగిన బుద్ధులు చెబుతారని విజయ్ గుర్తు చేశారు.

# కొత్తకోటలో 3 రోజుల్లో బీఎన్ రోడ్ల పనులు పూర్తి.. ప్రజల హర్షం



**రోలుగుంట మనసులో మాట, ఫిబ్రవరి 13.** అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్త కోట గ్రామంలో దశాబ్దకాలం సమస్యగా ఉన్న బీఎన్ రోడ్ల పనులు మూడు రోజుల్లోనే పూర్తయ్యాయి. పంచాయతీరాజ్ మంత్రివర్యులు, ఏపీ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టిలోకి తీసుకెళ్లి, పనులు వేగవంతం చేసిన జనసేన పార్టీ చోడవరం ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజుకు కొత్తకోట ప్రజలు ప్రత్యేక అభినందాలు తెలిపారు.దశాబ్దకాలం రాకపోకలకు అడ్డంకిగా ఉన్న ఈ రోడ్ల సమస్యను పవన్ కళ్యాణ్, ఎంపీ సి.ఎం.రమేష్ల దృష్టికి పివిఎస్ఎన్ రాజు తీసుకెళ్లారు. రోడ్డు పనులు ప్రారంభం అయినప్పటి నుంచి. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా మూడు రోజులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఫలితంగా పనులు శరవేగంగా పూర్తి అయ్యాయి. కొత్తకోట ప్రజల కల నెరవేరిన ఈ రోడ్డు ఇకపై రాకపోకలకు అందుబాటులోకి వచ్చింది. ప్రజలు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు, పివిఎస్ఎన్ రాజుకు హృదయపూర్వక అభినందాలు తెలిపారు. "జనసేన నాయకుల సుస్థిర పోరాటం ఫలిసలిచింది" అని ప్రజలు ఆనందంగా చెప్పుకుంటున్నారు.

# ఎలమంచిలి నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన ప్రగడ



**అచ్చుతాపురం ఫిబ్రవరి 13 మనసులో మాట.** అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఆంధ్ర పదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, స్థానిక పరిశ్రమలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవకాశాలు కల్పించాలని, ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధినేత చంద్రబాబు గారికి వివరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ , సీనియర్ నాయకులు కర్రీ వెంకటరమణ గారు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో వైభవంగా మరిడిమాంబ తీర్థ మహోత్సవం

**దేవరాపల్లి, ఫిబ్రవరి 13, (మనసులో మాట) :** మండలంలోని తామరబ్బ పంచాయతీ శివారు బొడ్డపాడు గ్రామంలో గ్రామ దేవత మరిడిమాంబ తీర్థం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎస్టీ సెల్ అధ్యక్షులు ముసలి పైడిరాజు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఈ ఉత్సవాలు జరిగాయి. అమ్మవారికి ఉదయం 5 గంటల నుంచి ధూప దీప నైవేద్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులు ఎస్టీ సెల్ అధ్యక్షులు ముసలి పైడిరాజు అందించారు. సాయంత్రం మహిళల జానపద కోలాటాలతో అంగరంగ వైభవంగా అమ్మవారి తీర్థ మహోత్సవాలు జరిగాయి. సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, చామంతుల ఎరుకన్న దొర, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా అంత్రిగుడ మలుపు

- తరచుగా జరుగుతున్న యాక్సిడెంట్లు.
- భయాందోళన చెందుతున్న వాహనదారులు, ప్రయాణికులు.





**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 13, (మనసులో మాట):** 516 ఈ జాతీయ రహదారి మండలంలోని అంత్రిగుడ మలుపు తరచు ప్రమాదాలతో ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో వాహనదారులు ప్రయాణికులు భయంతో గురవుతున్నారు. తరచుగా ఈ మలుపు వద్ద ద్విచక్ర వాహనాలు కానీ, కార్లు యాక్సిడెంట్లకు గురవుతున్నాయి. గత నెల 24న రెండు ద్విచక్ర వాహనాలు అదే మలుపు వద్ద ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరొక యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతోపాటు గతంలో జరిగిన పలు యాక్సిడెంట్లలో పలువురు చనిపోయి ఉన్నారు. తాజాగా శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు అదే మలుపు వద్ద ప్రమాదవశాత్తు కొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి వారిని వైద్య చికిత్సల నిమిత్తం 108 అంబులెన్స్ లో అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా అక్కడ తరచుగా ప్రమాదాలు జరిగి మృత్యువాత చెందుతున్న ప్రమాదాల నివారణకు ఏ అధికారులు కూడా పట్టి పట్టనట్లు వ్యవహరించడం విచారకరమని స్థానిక గిరిజనులతో పాటు పర్యాటకులు పలువురు అంటున్నారు. అరకులోయ పర్యాటక ప్రాంతంలో ప్రముఖ పర్యాటక ప్రాంతం చాపరాయి జలపాతం సమీపంలో ఉండడంతో అరకులోయ సందర్శించిన పర్యాటకులు అధిక సంఖ్యలో చాపరాయి జలపాతంలో తిలకించడానికి వస్తున్నారు. దీంతో ఈ జాతీయ రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. కాగా ప్రమాదాల నివారణకు అక్కడ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అంత్రిగుడ మలుపు వద్ద ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు పర్యాటకులు, వాహనదారులు ప్రయాణికులు, పలువురు కోరుతున్నారు.

# 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి:(మనసులోమాట):ఫిబ్రవరి :13.** తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .శుక్రవారం గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్త అగ్రహారం లో గీతాంజలి విద్యాసంస్థల ప్రాంగణంలో వేడుకలు నిర్వహిస్తున్నామని కార్యక్రమంలో భాగంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల కు చెందిన 20 మంది విద్యార్థినులు దేశభక్తిని ప్రబోధించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన గావిస్తారని ,ప్రముఖ రంగస్థల కళాకారుడు మండా రమేష్ చే దుర్యోధన ఏకపాత్రాభినయం ఉంటుందని అన్నారు.వివిధ పాఠశాలల నుంచి కళాశాలల నుంచి విద్యార్థులు తెలుగు భాష విశిష్టత అనే అంశంపై వక్తృత్వ పోటీల్లో పాల్గొంటారని ,పలు నృత్య ప్రదర్శనలతో పాటు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ గాయకులు ఉమామహేశ్వరి, కూర్మా రావు, సూర్య ప్రకాష్ లచే సినీ సంగీత విభావరి కూడా ఏర్పాటు చేశామని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత పి రాజేశ్వరరావు చే చిత్రకళా ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉత్తరాంధ్ర విభాగం మహిళా శాఖ అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు ,సమైక్య భారతి కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు,ఏపీ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ కార్యదర్శి ముళ్ళపూడి సుభద్రాదేవి, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ ,గురజాడ ముని మనవడు వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం

- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.ఇంట్లో దొంగతనంకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైనా 38.5 తులాల బంగారు ఆభరణాలను 30 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న వల్లంపూడి పోలీసులు




**విజయనగరం ::ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : (మనసులోమాట ):** ఫిబ్రవరి 13:జిల్లా వేపాడ మండలం వల్లంపూడి పోలీసు స్టేషను పరిధిలోని బొద్దాం గ్రామంలో ఒక ఇంటిలో దొంగతనంకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 38.5 తులాల బంగారు ఆభరణాలను మరియు 30 తులాల వెండి ఆభరణాలను, 3 సెల్ ఫోన్లు, 1 బైకును స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - వేపాడ మండలం, బొద్దాం గ్రామంలో నివాసం ఉంటున్న జానపురెడ్డి వెంకటరమణ ఈ నెల 1వ తే దీన ఉదయం 7 గంటల సమయంలో తన భార్యతో కలిసి పొలం పనులు నిమిత్తం వెళ్లి మరల తిరిగి మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి రాగా, ఇంటి తలుపులు తెరిచివుండడం గమనించి లోపలకి వెళ్లి చూడగా చెక్క బీరువాలో ఉండే 38.5 తులాల బంగారు ఆభరణాలు మరియు 30 తులాల వెండి ఆభరణాలు దొంగిలించుకొని పోయినట్లుగా వల్లంపూడి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, వల్లంపూడి పోలీసులు కేసు నమోదు చేయగా, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. సదరు పోయిన బంగారు మరియు వెండి ఆభరణాల ప్రస్తుత వాస్తవిక విలువ సుమారు రూ.80 లక్షల వరకు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ అదేశాలమేరకు ఎస్.కోట రూరల్ సిఐ క్రైమ్ బృందాలను ఏర్పాటుచేసుకోని, చుట్టుపక్కల పోలీసు వారు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ఫుటేజులను సేకరించి, ఎం.ఒ.క్రిమినల్స్ ను వెరిఫై చేసి, నిందితుడు (ఎ-1) యొక్క భార్య , దగ్గర బంధువుల కాల్ డీటెయిల్స్ వంటి సాంకేతికతన వినియోగించుకొని ఈ కేసును నేరం జరిగిన 10రోజులలోనే చేదించడం జరిగిందన్నారు. ఈ కేసులో దొంగతనంకు పాల్పడిన (ఎ-1) అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, లక్ష్మీపురం గ్రామంకు చెందిన పిల్లా నూకరాజు (35 సం.లు)ను మరియు అతని సహచరుడు (ఎ-2) అనకాపల్లి జిల్లా, మాడుగుల మండలం, జంపెన గ్రామంకు చెందిన పేచేటి ఉపేంద్ర (26 సం.లు) లను అరెస్టు చేసి, వారి వద్ద నుండి చోరీకి పాల్పడిన మొత్తం 38.5 తులాల బంగారు ఆభరణాలను మరియు 30 తులాల వెండి ఆభరణాలను, 3 సెల్ ఫోన్లు, 1 బైకును వల్లంపూడి పోలీసులు రికవరీ చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. నిందితుడు ఎ-1పై ఇప్పటికి పక్క జిల్లాల్లో 23 చోరి కేసులు వున్నాయని, అదేవిధంగా ఎ-2పై 5 లాభాపేక్ష హత్య కేసులు వున్నాయని, వీరు ఇద్దరు ఈ మధ్యనే జైలునుండి విడులయి బయటకు వచ్చారని తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయుటలోను, మొత్తం చోరీ సొత్తును రికవరీ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, వల్లంపూడి ఎస్ఐ ఎస్.సుదర్శన్, ఎఎస్ఐ బి.నాగేశ్వరరావు, పిసిలు ఎస్.కృష్ణ కిశోర్, టి.సురేష్, జి.కనకరాజు,సి. హెచ్. సంతోష్, ఎం.అప్పల రాజు లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించి, నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ప్రజలు ఇల్లు తాళం వేసి బయటకు వెళ్ళేటప్పుడు ఇంటిలో విలువైన బంగారం మరియు వెండి వస్తువులను వుంచాకుడదని, వీలైతే దగ్గర బంధువులు లేదా తెలిసిన వారి ఇంటిలో ఉంచడం లేదా బ్యాంకు లాకర్లలో ఉంచుకోవడం శ్రేయస్కరం అని జిల్లా ఎస్పీ సూచించారు. అదే విధంగా దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించి ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యం కూడా పొందవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయ నగరం విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, వల్లంపూడి ఎస్ఐ ఎస్.సుదర్శన్, ఎస్బి ఎస్ఐ సత్యనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో జూద స్థావరాలపై పోలీసుల దాడులు: 11 మంది అరెస్ట్, నగదు స్వాధీనం



**అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13:మనసులో మాట :** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, పోలీసులు వివిధ ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. రాంబిల్లి , కశింకోట మండలాల్లో జరిగిన వేర్వేరు దాడుల్లో మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. రాంబిల్లి మండల పరిధిలోని కొత్తపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగ్గ సమాచారం మేరకు రాంబిల్లి పి.ఎస్. ఎస్.హెచ్.ఓ సి.హెచ్. నరసింగరావు ఆదేశాలతో ఎస్.ఐ డి.నాగేంద్ర సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించారు.6 గురు వ్యక్తుల ను అరెస్ట్ చేసి రూ.3,160/- నగదు పేకాట సామాగ్రి. స్వాధీనం చేసుకున్నారు కశింకోట ఎస్.హెచ్.ఓ స్వామి నాయుడుకి అందిన ముందస్తు సమాచారం మేరకు, ఉగ్గినాపాలెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోత ముక్క జూద స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. 5 గురు భక్తుల అరెస్టు చేసి.: రూ.1,800/- నగదు. స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓలు మాట్లాడుతూ.. గ్రామాల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, జూదం వంటి వాటి వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, ఇటువంటి పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పట్టుబడిన నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# అనీమియా ఒక ప్రాణాంతక ఆరోగ్య సమస్య- సీటీయూ వీసీ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి(మనసులోమాట):ఫిబ్రవరి 13:** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు అనీమియా వ్యాధిపై అవగాహనా పెంపొందించేందుకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ, అనీమియా ఒక ప్రాణాంతక ఆరోగ్య సమస్యగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎంఆర్) నివేదిక ప్రకారం భారతదేశంలో ముఖ్యంగా మహిళలు, బాలికలు,గర్భిణీలు అనీమియా సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారని, ఇది గిరిజనులలో మరింతగా ఉందని, పోషకాహార లోపం, ఇనుము కొరత, అవగాహన లోపం వంటి కారణాల వల్ల ఈ వ్యాధి పెరుగుతోందని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం, ఆకుకూరలు, పండ్లు, ఇనుము సమృద్ధిగా ఉన్న పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా అనీమియాను నివారించవచ్చని సూచించారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం రిజిస్ట్రార్ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా సమాజ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ముందుండాలని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అనీమియా సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలో ఆరోగ్య రాయబారులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. పరికిపండ్ల శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనీమియా లక్షణాలు, నివారణ చర్యలు, పోషకాహార ప్రాధాన్యతపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ముక్కామల శరత్చంద్రబాబు, విశ్వవిద్యాలయ పరిపాలనాధికారి డా. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ, సైంటిస్ట్ 'సి' డా. రవిబాబు, రీసెర్చ్ అసిస్టెంట్ ఐ. అనిల్, గెస్ట్ ఫ్యాకల్టీ రత్నశేఖర్, పరిశోధకులు ప్రాచీ మిశ్రా, సుజిని, బయోటెక్నాలజీ, బొటని విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి

## -ఎస్.టి.యూ.ఏ.పి డిమాండ్




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 13:** సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, జాతీయ విద్యా విధానంలో పలు మార్పులు తీసుకురావాలని ఎస్.టి.యూ.ఏపీ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు చంద్ర పద్మావతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యూ.ఏ.పీ) విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా గాంధీజీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.టి.యు జిల్లా సంఘ అధ్యక్షులు చంద్ర పద్మావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, ఉపాధ్యాయులు సరళతరంగా, సులభతరంగా బోధనా తరగతులు నిర్వహించేలా పలు చర్యలు తీసుకోవటం వంటివి స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ జాతీయ విద్యా విధానంలో పలుమార్పులు తీసుకువచ్చేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సులు చేయాలన్నారు. కొత్త సిపిఎస్ ను రద్దు చేస్తూ..పాత ఓపిఎస్ ను అమలు చేయాలని ఆమె కోరారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని కోరారు. కార్యదర్శి ఇమంది రాజు మాట్లాడుతూ టీచర్లకు పెండింగ్ డిఏ లు మంజూరు చేయాలని ,ఆర్థిక బకాయిల చెల్లించాలని కోరారు. సకాలంలో పెన్షన్ సౌలభ్యాల చెల్లింపు కూడా జరపాలన్నారు. మూడవ దశ పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు . ధర్నా శిబిరంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా.ఎం.ఆర్.ఎన్ . వర్మ, రాష్ట్ర హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష , కార్యదర్శి కృష్ణ కుమార్, వేణుగోపాల్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల రమణ పాల్గొని సంఘీభావం తెలిపారు. చట్టం చేసే వారిని, చట్టం అమలు చేసే వారిని టీచర్లు సుద్ద పప్పులు గా పంపలేదు, మారిన అవసరాలకు అనుగుణంగా కొత్త సానుకూల చట్టాలు తీసుకురావాల్సింది పోయి, ఉన్న చట్టాలు తొలగించడం విచారకరం అన్నారు. టీచర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. టి. యూ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందరోజుల పని దినాలు పెరగాలి-వాట్సాప్ సేవల పై అవగాహన పెంచాలి

- **మహాశివరాత్రి సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు గావించాలి**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 13:** ఉపాధి వేతనదారులకు 100 రోజుల పనిదినాలు ప్రతి కుటుంబానికి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. 100 రోజుల పని కల్పనతో పాటు వేతనాలు కూడా అధికంగా అందేలా చూడాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో ఉపాధి పనులు, ఓ.డి.ఎఫ్, వాట్సాప్ సేవలు, మహాశివరాత్రి ఏర్పాట్ల పై టిసి ద్వారా సమీక్షించారు. మార్చి లోపల ఉపాధి లక్ష్యాలను చేరుకోవాలని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఓ.డి.ఎఫ్ , ఓ.డి.ఎఫ్ ప్లస్ పనులను వేగవంతం చేయాలన్నారు. వాట్సాప్ సేవలు పెరగాలని, ఈ సర్వీసెస్ పై అవగాహన కలిగించాలని , ముఖ్యంగా తహశీల్దార్లు ముందుగా అవగాహన చేసుకొని, రెవిన్యూ సేవలను వాట్సాప్ ద్వారా అందించడానికి కృషి చేయాలని తెలిపారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో 10 దేవాలయాల వరకు ఎక్కువగా భక్తులు దర్శనాలకు వచ్చే అవకాశం ఉందని, ఆ దేవాలయాల్లో ఏర్పాట్లను పక్కాగా చేయాలని అన్నారు. తహశీల్దార్లు, పోలీస్, దేవాదాయ శాఖ వారు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ టి.సి లో సి.పి.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ మల్లిఖార్జున రావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ .ఈ కవిత, డ్వామా పి.డి శారదా దేవి, డి.ఎల్.డి.ఓ లు, ఎం.పి.డి.ఓ లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక శిబిరాలు

**రోలుగుంట మనసులో మాట, ఫిబ్రవరి 13. :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో మొబైల్ ఆధార్ శిబిరాలు.. రోలుగుంట మండల ప్రజలకు ఆధార్ కార్డు సేవలు ఇంటి సమీపంలోనే అందేలా మొబైల్ ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. 16.02.2026 నుండి 20.02.2026 వరకు ఈ శిబిరాలు జరుగుతాయి. సచివాలయ సిబ్బంది, వెరిఫైయర్లు, ఆధార్ ఆపరేటర్లు అందుబాటులో ఉంటూ ప్రజల సౌకర్యం కోసం సిద్ధంగా ఉంటారు. ఈ శిబిరాల ద్వారా ఆధార్ కార్డులు తయారు చేసుకోవడం, అప్డేట్లు చేయించుకోవడం సులభంగా జరుగుతుంది. . గ్రామాల వారీగా శిబిరాల వివరాలలు . జగ్గంపేట, నిండు కొండ, ఎంకే పట్నం గ్రామాల పరిధిలో 16-02-2026, అడ్డసారం, రత్నంపేట, కొమరవోలు, గ్రామాలలో 17-02-2026, కొంతలం, శరభవరం, రత్నంపేట 18-02-2026, కొవ్వూరు, కుసర్లపూడి, బుచ్చంపేట గ్రామాలలో 19-02-2026, రోలుగుంట, కుసర్లపూడి, బుచ్చంపేట గ్రామాలలో 20-02-2026 తేదీలలో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. శిబిరాల్లో ఎవరైనా పాల్గొని ఆధార్ సేవలు పొందవచ్చు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారి ఏవో లక్ష్మి తెలియజేశారు.



# ఆరహులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఆధార్ సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు రూరల్ ఫిబ్రవరి: 13 మనసులో మాట :** జిల్లాలో ప్రతి గ్రామ సచివాలయాలు, పోస్టాఫీసుల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. సదరు కేంద్రాలలో ఆధార్ నమోదు, తప్పుల సవరణ మరియు బయోమెట్రిక్ నవీకరణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ రోజు సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి ఆధార్ మోనటరింగ్ కమిటీ సమావేశంలో పలు సూచనలు చేశారు. అల్లూరి జిల్లాలో ప్రతీ ఒక్కరికీ ఆధార్ కార్డు జారీకి చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం మంజూరు చేసిన ఆధార్ కిట్స్ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు నోడల్ అధికారి కుమార్ కు సూచించారు. ప్రతీ ఆధార్ కేంద్రం వద్ద సర్వీస్ చార్జీల వివరాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు కళాశాలలో బయోమెట్రిక్ నవీకరణ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా సేవలు అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తరచుగా ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతీ మూడు నెలలకు జిల్లా స్థాయి సమీక్ష ఏర్పాటు చేయాలని,100సంవత్సరాలు పైబడి జీవించిన వారి ఆధార్ కార్డుల నవీకరణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు నోడల్ అధికారి పి. యస్. కుమార్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఇద్దరు మైనర్ బాలికల అదృశ్యం

## 24 గంటల్లో ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించిన పట్టణ పోలీసులు



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 13, ( మనసులో మాట) :** పట్టణానికి చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమయ్యారని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని 24 గంటలు గడవక ముందే బాలికల ఆచూకీ కనుగొని వారిని తీసుకొని వచ్చి తల్లిదండ్రులకు నర్సీపట్నం పట్టణ పోలీసులు అప్పగించారు. శుక్రవారం రాత్రి పట్టణ సీఐ విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఈనెల 12 రాత్రి 8 గంటల సమయంలో నర్సీపట్నం శివపురానికి చెందిన బాలికల తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 6,7, తరగతులు చదువుతున్న తమ పిల్లలు ఉదయం పాఠశాలకు వెళ్లి తిరిగి రాలేదని, ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదని ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని రెండు పోలీస్ బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించామని, సీసీ ఫుటేజ్ లు తదితర వివరాలు సేకరించి, 24 గంటలు గడవకముందే బాలికలు చింతపల్లి మండలం జెర్రెల గ్రామంలో ఉన్నట్లు కనుగొన్నామన్నారు. ఇక్కడి నుండి పట్టణ పోలీసు సిబ్బందిని పంపించి అక్కడి పోలీసుల సహాయంతో బాలికలను క్షేమంగా తీసుకువచ్చి, తల్లిదండ్రులకు అప్పగిస్తున్నామన్నారు. రీల్స్ చూసుకుంటూ, సరిగా చదవడం లేదని పాఠశాలలో టీచర్ మందలించిందని, ఈ విషయం తల్లిదండ్రులకు తెలిస్తే తిడతారనే ఉద్దేశంతో తల్లిదండ్రులకు చెప్పకుండా ఒక బాలిక తరపు బంధువుల ఇంటికి వెళ్లారని ప్రాథమికంగా విచారణలో తెలిసిందని పట్టణ సీఐ వెల్లడించారు.

# కృషి విజ్ఞాన కేంద్ర సందర్శనతో రోలుగుంట విద్యార్థులకు అద్భుత అవగాహన.




**రోలుగుంట మనసులో మాట, ఫిబ్రవరి 13.** అనకాపల్లి జిల్లా! రోలుగుంట, ప్రీ-వొకేషనల్ ఎక్స్ పోజర్ విజిట్లో భాగంగా పీఎం ఎస్ఆర్ఎ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోలుగుంట 6, 7, 8 తరగతుల 75 మంది విద్యార్థులు బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. డ్రాగన్ ఫ్రూట్ నుంచి కోళ్ల పెంపకం వరకు అన్ని రహస్యాలు తెలుసుకున్నారు! కేంద్ర సిబ్బంది ప్రత్యేక పంటల పండింపు విధానాలు, ఎరువుల తయారీ, డ్రాగన్ ఫ్రూట్ తోటలు, కోళ్ల పెంపకం వంటి అంశాలను వివరంగా చెప్పారు. విద్యార్థులు ఆసక్తిగా విని ప్రశ్నలు అడిగారు. ప్రధానోపాధ్యాయుడు టి.వి. శేషగిరిరావు ప్రీ-వొకేషనల్ కోర్సుల గొప్పతనం, ఉపాధి అవకాశాలను వివరించారు. ఆంగ్ల ఉపాధ్యాయిని పి.వి.ఎం. నాగజ్యోతి, వొకేషనల్ ఉపాధ్యాయినులు నాగమణి, శ్యామల మార్గదర్శనం చేశారు.ఈ సందర్శనతో విద్యార్థులు వ్యవసాయం, వృత్తి విద్యలపై గొప్ప అవగాహన పొందారు. పీఎం ఎస్ఆరి పాఠశాలలు ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులలో వృత్తి నైపుణ్యత పెంపొందుతుంది.

# పెదపాడులో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నిక.



**అచ్యుతాపురం ఫిబ్రవరి 13 మనసులో మాట.** అచ్యుతాపురం మండలం పెదపాడు గ్రామపంచాయతీలో వైయస్సార్సీపి గ్రామ కమిటీ ఎంపికలో భాగంగా పెదపాడు క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనా రాయణ మరియు పెదపాడు ఉతిమ్మరా జుపేట పంచాయతీల వైఎస్ఆర్సిపి పార్టీ పరిశీలకులు జిల్లా వైఎస్సార్ సీపీ యూత్ ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్ర రాజు సమక్షంలో కమిటీఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పెదపాడు గ్రామ పార్టీ నాయకుల అచ్యుతాపురం మండలం ఎంపీపీ కోన సంధ్యబుజ్జి ,గ్రామశాఖ అధ్యక్షులు జనపరెడ్డి శ్రీనివాసరావు, గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు చందక దొరయ్యనాయుడు,జేరిపోతుల చిన్ననాయుడు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిఘా.



**డుంబ్రిగుడ ఫిబ్రవరి 13, (మనసులో మాట):-** జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై డ్రోన్లతో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు రావడంతో శుక్రవారం అరకు సంత బయలులో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని పట్టుకుని వారి పైన పబ్లిక్ న్యూస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు..

# సైబర్ ఉచ్చు లో ప్రముఖ వ్యాపారవేత్త

## నారాయణం గ్రూపు అధినేత నారాయణం శ్రీనివాస్

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 13::** విజయనగరం ఒకటో పట్టణ సీఐ చౌదరి వివరాల ప్రకారం.. శ్రీనివాస్ ఆన్‌లైన్‌లో వ్యాపార సంబంధిత వివరాల కోసం వెతికారు. ఈక్రమంలో విజయనగరంలో హల్దీరామ్ బ్రాంచి ఏర్పాటుకు అవకాశం ఉందని ప్రకటన కనిపించింది.ఆసక్తి కనబరిచిన ఆయన విడతల వారీగా రూ. 27.24 లక్షల వరకు అవతలి వారి ఖాతాలకు జమ చేశారు. కేటుగాళ్లు మరింత డిమాండు చేయడంతో అనుమానం వచ్చి నేరుగా కంపెనీకి సందేశం పంపించారు. తమకు సంబంధం లేదని, అక్కడ ఫ్రాంచైజీ ప్రకటన ఇవ్వలేదని ప్రతినిధులు చెప్పడంతో మోస పోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

శనివారం ఫిబ్రవరిం 14 2025



# ఫిర్యాదు ఉంటే అదే అధికారితో విచారణ ఎందుకు?

- ఎస్సీ జన సంఘం
- పుట్టపర్తి విచారణ అనంతరం ధర్మవరంలో పీడీ సమక్షంలోనే విచారణపై ప్రశ్నలు



**ధర్మవరం ఫిబ్రవరి 13(మనసులో మాట ) :** శ్రీ సత్యసాయి జిల్లాలో నమోదైన అవినీతి ఫిర్యాదులపై పుట్టపర్తిలో విచారణ నిర్వహించిన అనంతరం, శుక్రవారం సాయంత్రం ధర్మవరం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి వెళ్లి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) సమక్షంలోనే విచారణ జరపడం ఎంతవరకు సముచితం అనే ప్రశ్నలను ఎస్సీ జన సంఘం లేవనెత్తింది. ధర్మవరంలో విడుదల చేసిన ప్రకటనలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు ధను మాట్లాడుతూ, ఫిర్యాదులు ఎదుర్కొంటున్న అధికారినే సమక్షంలో ఉంచి విచారణ నిర్వహిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయా? అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు తమపై జరిగిన అవినీతి, వేధింపుల అంశాలను స్వేచ్ఛగా వెల్లడించగలరా? అని సందేహం వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని తాత్కాలికంగా విధుల నుంచి తప్పించి, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వతంత్ర వాతావరణంలో సిబ్బందిని వేరువేరుగా పిలిపించి విచారణ జరపాలని ఎస్సీ జన సంఘం ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సాక్ష్యాలు ప్రభావితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజా ధనం దుర్వినియోగం, అంగన్వాడీ కేంద్రాల్లో స్టేషనరీ సరఫరా అవకతవకలు, వన్ స్టాప్ సెంటర్‌లో అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ జన సంఘం మరోసారి ప్రభుత్వాన్ని కోరింది. "ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారితో కలిసి విచారణ చేస్తే పారదర్శకత ఎలా ఉంటుంది?" అని ఎస్సీ జన సంఘం ప్రశ్నించింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను, నాయకులు గరిసినపల్లి బాబు, నారాయణస్వామి పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కరించండి

**మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహ్లాద**



**పలమనేరు ఫిబ్రవరి 13( మనసులో మాట ):** పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని వైయస్సార్సీపి మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, మాజీ కౌన్సిలర్ సుందరిష్, తదితర నాయకులు మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సాధించి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలే తప్ప ఒకరినొకరు విమర్శించుకోవడం తగదన్నారు. ఈ విమర్శించే సమయాన్ని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. మీ ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చేశారో మా ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇలా రెండు పార్టీలు అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఒకరినొకరు విమర్శించుకుంటే ఏమి ఉండదన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ దృష్టి సాధించాలన్నారు. బ్యానర్స్ కడితే కూడా కేసులు పెడతారన్నారు. ఇసుక మట్టి మాఫియా ఆగడాలు మితిమీరి పోయాయన్నారు. చంద్రబాబు లాగా డైవర్షన్ పాలిటిక్స్ చేయకూడదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని తెలిపారు. ఎవరు అభివృద్ధి చేశారు వారికి ప్రజలు పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ నాగరాజ్, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచ్ గిరి రాజారెడ్డి, కౌన్సిలర్ మండి సుధా, ప్రసాద్ రెడ్డి, ముజ్జు, శ్యామ్, సతీష్,లా తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**పెనుమూరు, ఫిబ్రవరి 13 ( మనసులో మాట):** మండలంలోని చింతపెంట పంచాయతీ రామాపురం లో వెలసిన శ్రీ ప్రసన్న పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మధ్యాహ్నం ధ్వజారోహణంతో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో గో పూజ ,గంగ పూజ, మహా గణపతి పూజ నిర్వహించారు. అనంతరం కలశ స్థాపన , రక్షాబంధనం, దేవ నాంది చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ధ్వజ రోహణం నిర్వహించారు. సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన, నవగ్రహ దీక్ష హోమం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

# అంగన్వాడి సిబ్బందితో జికే వీధి ఎంపీడీవో, ప్రత్యేక సమీక్ష సమావేశం



**ఫిబ్రవరి 13(మనసు లో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధిలో ఈరోజు ఎంపీడీవో, బి హెచ్, వి, రమణబాబు అంగన్వాడి సూపర్వైజర్లతో మరియు మండలంలో ఉన్న అన్ని పంచాయతీల అంగన్వాడి టీచర్లతో సమీక్ష నిర్వహించడం జరిగింది ఎంపీడీవో మాటా ్లడుతూ అంగన్వాడి సెంటర్లలో పుట్టినటువంటి పిల్లలకు బరువులు నమోదులను ఎత్తులలో నమోదు లోను అవగాహన లేక తప్పుగా నమోదు చేయడం వల్ల మండల పరిధిలో గత రెండు నెలలుగా మన మండలం వెనుకబడిందని తెలిపారు ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్లు సరి చేసుకుని నమోదు చేయమని చెప్పడం జరిగింది అలాగే రేపు 17వ తారీఖున జరిగే నులిపురుగుల పంపిణీ కార్యక్రమంలో అందరూ పాల్గొని అంగన్వాడి పిల్లలకు కూడా వెయ్యాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు 16,పంచాయతీల అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు

# పలమనేరు బాలాజి ఏకలవ్య కాలనీ కథలకు కొలకలూరి భాగీరథి పురస్కారం






**పలమనేరు ఫిబ్రవరి 13( మనసులో మాట) :** పెద్దపంజాణి ఎంపీడీవో రచయిత కవి విమర్శకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాషా పురస్కార గ్రహీత పలమనేరు బాలాజి రాసిన ఏకలవ్య కాలనీ కథా సంపుటికి కొలకలూరి భాగీరథీ కథానిక పురస్కారం 2026 లభించింది .ఫిబ్రవరి 26వ తేదీ హైదరాబాదు, తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో కొలకలూరి భాగీరథి కథానిక పురస్కారాన్ని పలమనేరు బాలాజీకి అందజేస్తున్నట్లు కొలకలూరి సాహిత్య పురస్కారాల నిర్వాహకులు ద్రావిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు బాలాజి (52)కథ కవిత నవల విమర్శ ప్రక్రియల్లో 36 సంవత్సరాలుగా రచనలు చేస్తున్నారు. నాలుగు కథా సంపుటాలు మూడు కవితా సంపుటాలు ఒక నవల వెలువరించారు. 1991లో తెలుగు భాషలో గిరిజన సమూహాల నుండి కథలు రాసిన మొదటి రచయితగా పరిశోధకులు గుర్తించారు. బాలాజీ రచనలు తమిళ కన్నడ మలయాళం తుళు ఆంగ్ల కన్నడ భాషల్లోకి అనువాదం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా పురస్కారం స్మైల్ పురస్కారం కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక పురస్కారం మడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కారం నూతలపాటి గంగాధరం పురస్కారం శ్రీమతి కామాక్షి భాయి శ్రీ నారాయణరావు స్మారక సాహితీ పురస్కారం, ఈస్తటిక్స్ సాహితీ పురస్కారం 2025 అందుకున్నారు. 2024లో ప్రసిద్ధ ప్రచురణ సంస్థ పర్ స్పెక్టివ్స్ హైదరాబాద్ వారు ఎరుకల జీవన గాథలను ఏకలవ్య కాలనీ పేరిట ప్రచురించారు. ఈ కథలకు బీసీ సామాజిక రచయిత పురస్కారం కెనడా తెలుగు తల్లి పురస్కారం గీతాంజలి స్మారక పురస్కారం సడ్లపల్లె కథా పురస్కారం అందుకున్నారు.

# అవినీతి నిరూపితమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి నిధులు రికవరీ చేయాలి



- ఆర్జెడి విచారణ
- సాకే వినయ్ కుమార్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 13: (మనసులో మాట) :** శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ--శిశు సంక్షేమ శాఖలో నమోదైన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఫిబ్రవరి 13న ఆర్జెడి శ్రీమతి రోహిణి పుట్టపర్తి విచ్చేసి ప్రత్యక్ష విచారణ చేపట్టారు. ప్రజా ప్రతినిధులు, బహుజన్ సమాజ్ పార్టీ మరియు ఎస్సీ జన సంఘం నాయకులను ఆహ్వానించగా వారు హాజరై సంబంధిత పత్రాలు, ఆధారాలు సమర్పించారు. రికార్డుల పరిశీలన కొనసాగుతోందని, ప్రాథమిక ఆధారాలు ఉన్నట్టు భావిస్తున్నామని ఆర్జెడి తెలిపారు. పూర్తి స్థాయి నివేదికను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, అవినీతి నిరూపితమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దుర్వినియోగమైన నిధులను ప్రభుత్వ ఖజానాకు తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా స్పష్టం చేశారు.

## స్టేషనరీ సరఫరాలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

అంగన్వాడీ కేంద్రాలకు సంవత్సరానికి నాలుగు క్వార్టర్ల స్టేషనరీ సరఫరా జరగాల్సి ఉండగా, రెండు క్వార్టర్లు కూడా పూర్తిగా అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సరఫరా చేసిన వస్తువులు నాసిరకం నాణ్యతతో ఉండి, స్టేషనరీ పేరుతో నిధుల గోల్మాల్ జరుగుతున్నట్టు సమాచారం. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పమీల, ఆర్ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకుడు చందశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి మరియు కొంతమంది సీడీపీవోలు కీలక పాత్ర పోషించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రూ.5,000 విలువ కూడా చేయని పోస్టర్లకు సుమారు రూ.1.50 లక్షల చొప్పున జీఎస్టీ లేకుండా బిల్లులు సృష్టించినట్టు సమాచారం వెలుగులోకి వచ్చింది.

## అంగన్వాడీ ప్రాజెక్టుల్లో అవకతవకలు

అంగన్వాడీ పైలట్ ప్రాజెక్ట్ కింద రూ.36 లక్షలు, కాస్మెటిక్ పనుల కింద రూ.6 లక్షలు --- మొత్తం రూ.42 లక్షల నిధుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఆర్ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా, అనంతపురానికి చెందిన హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నాసిరకం స్టీల్ సామగ్రి కొనుగోలు చేసి దాదాపు రూ.20 లక్షలకు పైగా నిధుల దోపిడీ జరిగిందని సమాచారం. ఈ వ్యవహారాలను దాచిపెట్టేందుకు పరిపాలనను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరిగినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## వన్ స్టాప్ సెంటర్‌లో ఆరోపణలు

వన్ స్టాప్ సెంటర్‌లో నియమించబడిన ఉద్యోగుల అనుభవ ధ్రువపత్రాలు, విద్యార్హతలు మరియు సమర్పించిన పత్రాల నిజానిజాలపై సమగ్ర విచారణ అవసరమని నాయకులు కోరుతున్నారు. స్టేషనరీ పేరుతో సరఫరా చేసిన కంప్యూటర్లు, టేబుళ్లు, ఫ్యాన్లు నెల రోజుల్లోనే పాడైపోయినట్టు సమాచారం ఉంది. ఇది నాసిరకం సరఫరా మరియు నిధుల దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు.

## ప్రభుత్వానికి ప్రశ్నలు

ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న తర్వాత పూర్తి స్థాయి నివేదిక ఎప్పుడు విడుదల అవుతుంది? బాధ్యులపై కఠిన చర్యలకు గడువు ఏమిటి? ప్రజా ధనం గోల్మాల్ జరిగినట్టు ఆధారాలు ఉన్నప్పుడు వెంటనే సస్పెన్షన్ మరియు డిసిప్లినరీ చర్యలు ఎందుకు ప్రారంభించకూడదు? అనే ప్రశ్నలను నాయకులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి లేవనెత్తారు.

## కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజా ధనం దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులను తక్షణం సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, దోపిడీ చేసిన నిధులను ప్రభుత్వ ఖజానాకు తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. సరైన విచారణ లేకుండా ఫైల్‌ను మూసివేస్తే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. "ప్రజా ధనం రక్షణ -- బాధ్యులకు శిక్ష తప్పదు" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాచర్ల నారాయణ-స్వామి బాబు, గుమ్మలకుంట నరేంద్ర, ఎస్సీ జన సంఘం ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను, గరిసినపల్లి బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి లో అన్నదాన కార్యక్రమం- చైర్మన్ మురుగన్

**పలమనేరు ఫిబ్రవరి 13( మనసులో మాట):** గంటవూరు లో ఉన్న అత్యంత ప్రసిద్ధిగాంచిన తిరుపతి గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ ఆధ్వర్యంలో బిసి కాలనీలో ఉన్న పేద ప్రజలకు సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ మాట్లాడుతూ..... ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులలో గంగమ్మ దేవస్థానంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి పౌర్ణమి రోజు కూడా ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించబడును. వేలాదిగా తరలివచ్చిన భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం ప్రక్కనే ఉన్న మారెమ్మ తల్లిని కూడా దర్శించుకోవడం జరుగుతుంది. ఇక్కడ దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరుగుతుందన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# నేరేడుచర్లలో జనసేన బోణీ




**14వ వార్డులో గెలుపొందిన ఆరూరి విజయలక్ష్మి**

**సూర్యాపేట,ఫిబ్రవరి13:** జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరఫున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.




# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

**అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా**

తెలంగాణలో మినీ అసెంబ్లీ ఎన్నికలుగా భావించిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన విజయ పరంపరను కొనసాగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఓటర్ల మనసు గెలుచుకుని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలైన 'హస్తం' జోరు.. లోక్‌సభ, పంచాయతీ ఎన్నికల మీదుగా నేటి పట్టణ పోరు వరకు తిరుగులేకుండా సాగుతోంది.

## 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు

- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బీఆర్ఎస్
- నిజామాబాద్, కరీంనగర్‌లో బీజేపీ ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సీపీఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## ప్రజాభిమానమే విజయానికి కారణం

**అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు**

**ఎక్స్ వేదికగా ఫలితాలపై సీఎం రేవంత్ స్పందన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

**సీఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేకంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.



## స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు

**వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులకు చోటు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 ప్రకారం ఈ కమిటీ పనిచేయనుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో ప్రభుత్వం, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. కమిటీకి మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ అధ్యక్షత వహించనున్నారు. కో-చైర్మన్‌గా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉంటారు. జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధుల నుంచి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ఉ9), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. ప్రింట్ మీడియా సంస్థల ప్రతినిధులుగా ఈనాడు నుంచి ఎ. రంగారావు, సియాసత్ నుంచి అమీర్ అలీ ఖాన్, 'దిశ' డైలీ నుంచి బ్యూరో చీఫ్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, పొద్దు నుంచి బైస రామదేవిలను సభ్యులుగా నియమించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా (ఎ6) నుంచి మురళీకృష్ణ, ఫోటో జర్నలిస్ట్స్ (డెక్కన్ క్రానికల్) నుంచి బి.హెచ్.కె. గాంధీ, వీడియో జర్నలిస్ట్స్ నుంచి బిగ్ టీవీ నాగేశ్వరరావు, మహిళా జర్నలిస్టులుగా ఎన్టీవీ నుంచి రాధిక, ది హిందూ నుంచి స్వాతి వడ్లమూడి, చివరగా డెస్క్ జర్నలిస్ట్స్ ప్రతినిధిగా ఆంధ్రజ్యోతి నుంచి బి. శ్రీనివాస్ రావు వ్యవహరించనున్నారు.

**ఇతర కీలక సభ్యులు, బాధ్యతలు..**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) సభ్యుడు, టీజీఆర్‌టీసీ ప్రతినిధి, దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఐ అండ్ పీఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే బాధ్యతను ఈ కమిటీ నిర్వహిస్తుంది. అలాగే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలకు ఆమోదం తెలిపే అధికారాన్ని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌కు ప్రభుత్వం అప్పగించింది.

## జేఈఈ మెయిన్ సెషన్ 1 ఫలితాల విడుదల వాయిదా




**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** జేఈఈ మెయిన్ 2026 సెషన్-1 ఫలితాల విడుదల వాయిదా పడింది. తొలుత ఫిబ్రవరి 12న వెల్లడించాలని భావించిన ఫలితాలను ఇప్పుడు ఫిబ్రవరి 16న విడుదల చేయనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జనవరి 21 నుంచి 29 వరకు జరిగిన ఈ పరీక్షలకు 13 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఫిబ్రవరి 4న తాత్కాలిక కీ విడుదల కాగా, అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది కీతో పాటు ఫలితాలు ప్రకటించనున్నారు. ర్యాంకులు సెషన్ఉ2 తర్వాత వెల్లడిస్తారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# హైదరాబాద్‌పై జెండా ఎగరేస్తాం

## ఓవైసీ ఆనందం కోసమే జీహెచ్ఎంసీ ముక్కలు..

## రేవంత్‌కు అదే మరణశాసనం!

## కరీంనగర్‌లో విజయోత్సవ ర్యాలీలో బండి సంజయ్

**కరీంనగర్, ఫిబ్రవరి 13:** 'కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో భాజాప్త చెబుతున్నా.. హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 'ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం' అని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం శుక్రవారం రాత్రి కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. "ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి ఎన్నో కుట్రలు చేశాయి. ఓటుకు డబ్బులు పంచినా ప్రజలు వాటిని తిరస్కరించారు. చివరికి బీజేపీ అభ్యర్థులను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేసినా ఫలించలేదు" అని ఆరోపించారు. ఆయన ప్రకారం, కరీంనగర్ ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసంతో బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మొత్తం 66 డివిజన్లలో పోటీచేసిన బీజేపీ 30కి పైగా సీట్లు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. కొద్దిపాటి ఓట్ల తేడాతో మరికొన్ని స్థానాలు కోల్పోయినప్పటికీ, ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల్లో గెలిచిన కొందరు అభ్యర్థులు మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. "ఇది ప్రజల ఆశీర్వాదం. అభివృద్ధే మా లక్ష్యం. అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తాం. ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాం" అని బండి సంజయ్ హామీ ఇచ్చారు. కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో హైదరాబాద్‌పై కూడా కాషాయ జెండా ఎగరేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. "జీహెచ్ఎంసీని విభజించి రాజకీయ ప్రయోజనాలు సాధించాలనుకున్నారు. అదే నిర్ణయం భవిష్యత్తులో కాంగ్రెస్‌కు నష్టమవుతుంది" అని అన్నారు. రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, "హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లలో కూడా బీజేపీ విజయం సాధిస్తుంది. ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు" అని తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎంపై కూడా బండి సంజయ్ విమర్శలు చేశారు. "గతంలో ఎంఐఎంకు ఉన్న స్థానాలు తగ్గాయి. ప్రజలు వారి రాజకీయ వైఖరిని గమనించారు" అని అన్నారు. బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా సంబరాలు జరిగాయి. కాషాయ శ్రేణులు బండి సంజయ్‌ను భుజాలపై ఎత్తుకుని ఊరేగించారు. పార్టీ కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. "నేను సామాన్య కార్యకర్తనే. పార్టీ నమ్మకంతో నాకు ఎన్నో బాధ్యతలు ఇచ్చింది. ఈ విజయాన్ని మహాశక్తి అమ్మవారికి అంకితం చేస్తున్నాను" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

## వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం



**గద్వాల, ఫిబ్రవరి 13:** తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# అధికార ఆగడాలను ఎదుర్కొని నిలబడ్డాం

- డబ్బు, మద్యం ఆధారంగా కాంగ్రెస్ విజయం సాధించింది
- 750 వార్డుల్లో గెలుపుతో 30%కు పైగా సీట్లు కైవసం
- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం: కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ ఒత్తిళ్లు, యంత్రాంగ దుర్వినియోగాన్ని ఎదుర్కొంటూ బీఆరెస్ పార్టీ బలాన్ని చాటిందని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తెలిపారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయని, అయినప్పటికీ బీఆరెస్ కార్యకర్తలు సైనికుల్లా పోరాడి గణనీయమైన విజయాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. మొత్తం 2,581 మున్సిపల్ వార్డుల్లో ఎన్నికలు జరిగితే బీఆరెస్ పార్టీ 750 వార్డులు గెలుచుకుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో 30 శాతానికి పైగా సీట్లు సాధించడం తమకు గర్వకారణమన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచి, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి విజయం సాధించిందని కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజల నిజమైన తీర్పు కాదని అన్నారు. అధికార పార్టీ 80ఉ90 శాతం గెలిస్తేనే గెలుపుగా భావించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై కూడా విమర్శలు గుప్పించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రధాన ప్రతిపక్షంగా బీఆరెస్ ఎండగడుతోందని, అందుకే ప్రజల మద్దతు లభిస్తోందన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండూ సింగరేణి ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెట్టిన తర్వాత కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి బీజేపీని ఎదుర్కొన్నామని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనేందుకు సీపీఐకి మద్దతు ఇస్తామని, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుతో మాట్లాడినట్లు వెల్లడించారు. కొన్ని మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి నెలకొన్నదని, అక్కడ కాంగ్రెస్ ఇప్పటికే బేరసారాలు ప్రారంభించిందని ఆరోపించారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ జరగడం, వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ నిర్వహించడం అనుమానాస్పదమని అన్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్ 122 స్థానాలు గెలిచిందని, ప్రస్తుత ఎన్నికల్లోనూ గణనీయమైన శాతం ఓటు బ్యాంక్ సాధించామని కేటీఆర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 శాతానికి పైగా ఓటు బ్యాంక్ తమకుందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసిన నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ద్వారా అండగా నిలిచిన వారికి, బీఆరెస్‌కు ఓటు వేసిన ప్రజలకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, తటస్థ శక్తులను కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వమే శ్రేయస్కరమని ప్రజలు భావిస్తున్నారని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

### కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

కొత్తగూడెంలో మాతో కలిసొస్తే సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్రెస్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎంకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డుకట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

## ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం

## కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం: రామచంద్రరావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

## మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం

## ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య



**హైదరాబాద్,ఫిబ్రవరి13:** ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటాం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటాం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# డబుల్ ఇండ్లలో ఉండకపోతే రద్దు!

## అద్దెకు ఇచ్చినా, తాళం వేసినా కఠిన చర్యలు..

## హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 13:** ప్రభుత్వం పేదల కోసం నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించకపోతే, ఆ కేటాయింపులను వెంటనే రద్దు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పటాన్‌చెరు నియోజకవర్గంలోని కర్దనూరు, పోచారం, అమీన్‌పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను అధికారులతో కలిసి సందర్శించారు. అమీన్‌పూర్, కర్దనూరు కాలనీల్లో మొదటి విడతలో కేటాయించిన ఇండ్లలో చాలామంది నివసించడం లేదని, ఇండ్లకు తాళాలు వేసి ఉంచుతున్నారని ఎండీ దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పేదలకు నీడ కల్పిస్తుంటే, కొందరు ఇండ్లను కేవలం తాళాలు వేయడానికో లేదా అద్దెకు ఇచ్చుకోవడానికో వాడుతున్నారు. ఇక్కడ ఉండటం ఇష్టం లేని వారి ఇండ్లను రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర అర్హులైన పేదలకు కేటాయిస్తాం" అని తేల్చి చెప్పారు. ఈ మేరకు కాలనీల్లో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్దనూరులో రూ. 140 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇండ్ల పనులను ఎండీ సమీక్షించారు. మౌలిక వసతుల పనులన్నీ పూర్తి చేసి, వచ్చే నెలలోనే లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కాలనీ ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటంతో ఒక ల్యాండ్‌మార్క్‌గా మారుతుందని, పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. పోచారంలో నిర్మిస్తున్న 720 ఇండ్ల కాలనీలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లను కూడా నిర్మించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.కర్దనూరు కాలనీలో లబ్ధిదారులు వెల్ఫేర్ అసోసియేషన్లుగా ఏర్పడి సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడాన్ని ఎండీ ప్రశంసించారు. ప్రతి బ్లాక్‌లో ఎవరు ఉంటున్నారో లిస్టులను నిర్వహించడం అభినందనీయమన్నారు. రామేశ్వరం బండలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్య కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ సి. చలపతి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

## కారుకు బ్రేకులు.. కమలానికి ఎదురుదెబ్బ.. ఏకపక్షంగా ఫలితాలు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. ఈ రెండు మున్సిపాలిటీలపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి కౌన్సిల్ ఏర్పాటును లాంఛనం చేసింది. విపక్షాలకు ఈ ఎన్నికల్లో తీవ్ర పరాజయం ఎదురైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే విజయ రమణారావు చేసిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ విజయానికి కారణమని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

### కాంగ్రెస్ ఖాతాలో 27 వార్డులు

పెద్దపల్లి మున్సిపాలిటీలోని మొత్తం 36 వార్డులకు గానూ 27 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 5 వార్డులు దక్కించుకోగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చెరో ఒక్క స్థానానికే పరిమితమయ్యాయి.

### ఏకపక్షంగా హస్తం జోరు

సుల్తానాబాద్ మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ తన హవా కొనసాగించింది. మొత్తం 15 వార్డులకు గానూ 12 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు తలా ఒక్కో స్థానం దక్కించుకున్నాయి.

### సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

రెండు మున్సిపాలిటీలను ఏకపక్షంగా కైవసం చేసుకోవడంతో పట్టణాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని వారు హర్షం వ్యక్తం చేశారు.

**సుల్తానాబాద్ మున్సిపాలిటీ**

01వ వార్డు - ఈర్ల స్వరూప (కాంగ్రెస్)
02వ వార్డు - గాజుల రాజమల్లు (కాంగ్రెస్)
03వ వార్డు -కందునూరి సమత (బీజేపీ)
04వ వార్డు -బిరుదు కృష్ణ (కాంగ్రెస్)
05వ వార్డు -గరిగే శోభారాణి (కాంగ్రెస్)
06వ వార్డు -బాకం సాయి కిరణ్ (కాంగ్రెస్)
07వ వార్డు -వర ప్రదీప్ (కాంగ్రెస్)
08వ వార్డు -చింతల రాజు (కాంగ్రెస్)
09వ వార్డు -టీకే ప్రభాకర్ (కాంగ్రెస్)
10వ వార్డు -అంతటి పుష్పలత (కాంగ్రెస్)
11వ వార్డు -కల్వల శంకరమ్మ (బీఆర్ఎస్)
12వ వార్డు -అమీరిశెట్టి శ్రావణి (ఫార్వర్డ్ బ్లాక్)
13వ వార్డు -సిద్ధ తిరుపతి (కాంగ్రెస్)
14వ వార్డు - వేగోళం పద్మ (కాంగ్రెస్)
15వ వార్డు -గాదాసు మంజుల (కాంగ్రెస్)



**పెద్దపల్లి మున్సిపాలిటీ**

01వ వార్డు - పూరెల్ల శైలజ (కాంగ్రెస్)
02వ వార్డు - పొస్తం లక్ష్మి (కాంగ్రెస్)
03వ వార్డు - ములుగురి కమల్ (కాంగ్రెస్)
04వ వార్డు - కొమ్ము సుధాకర్ (కాంగ్రెస్)
05వ వార్డు - గుజ్జుల కుమార్ (కాంగ్రెస్)
06వ వార్డు - వెన్నం సుజాత (బీఆర్ఎస్)
07వ వార్డు - ఈర్ల స్వరూప (కాంగ్రెస్)
08వ వార్డు - ఫర్జానా నాజ్ (స్వతంత్ర)
09వ వార్డు - నాదిం (కాంగ్రెస్)
10వ వార్డు - అక్కపెల్లి సుజాత (కాంగ్రెస్)
11వ వార్డు - పురి అనూష (కాంగ్రెస్)
12వ వార్డు - బొడ్డుపల్లి జగదీష్ (కాంగ్రెస్)
13వ వార్డు - పాగల శ్రీకాంత్ (కాంగ్రెస్)
14వ వార్డు - అస్లాం పర్వేజ్ (కాంగ్రెస్)
15వ వార్డు - పెంజర్ల రాకేష్ (బీజేపీ)
16వ వార్డు - నందిని శ్రీనివాస్ (కాంగ్రెస్)
17వ వార్డు - తోట ఫణీంద్ర (కాంగ్రెస్)
18వ వార్డు - కలిపాక సంపత్ (ఫార్వర్డ్ బ్లాక్)
19వ వార్డు - రెవెల్లి స్వామి (కాంగ్రెస్)
20వ వార్డు - గణపతి నిర్మల (ఫార్వర్డ్ బ్లాక్)
21వ వార్డు - ముగిళ్ళ మల్లయ్య (కాంగ్రెస్)
22వ వార్డు - ఉప్పు స్వరూప (కాంగ్రెస్)
23వ వార్డు - జడల సురేందర్ (ఫార్వర్డ్ బ్లాక్)
24వ వార్డు - కొట్టే స్వరూప (కాంగ్రెస్)
25వ వార్డు - శాహానజ్ బేగం (స్వతంత్ర)
26వ వార్డు - సుదమల్ల అమ్రేష్ (కాంగ్రెస్)
27వ వార్డు - ఉనుకొండ సరస్వతి (కాంగ్రెస్)
28వ వార్డు - తూముల లత (కాంగ్రెస్)
29వ వార్డు - ఇల్లందుల రజని (కాంగ్రెస్)
30వ వార్డు - ముక్సుదా బేగం (ఫార్వర్డ్ బ్లాక్)
31వ వార్డు - మంథని నర్సింగ్ (కాంగ్రెస్)
32వ వార్డు - తిర్రీ శ్రీలత (కాంగ్రెస్)
33వ వార్డు - గంగుల సంధ్యారాణి (ఫార్వర్డ్ బ్లాక్)
34వ వార్డు - అశ్రఫ్ (కాంగ్రెస్)
35వ వార్డు - దేవానంది రమాదేవి (కాంగ్రెస్)
36వ వార్డు - మాస్కాన్ సత (కాంగ్రెస్)

# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల ఓట్ల లెక్కింపు

- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కోయ హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

జిల్లాలో పురపాలక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ హర్ష తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణతో కలిసి పలు లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా సాంకేతిక కళాశాల, రామగుండంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో జరుగుతున్న ప్రక్రియను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మూడు పురపాలక సంస్థలతో పాటు రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పారదర్శకంగా సాగిందని వివరించారు. ప్రతి విభాగానికి ఒక బల్ల చొప్పున కేటాయించి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. పోటీ చేసిన అభ్యర్థులతో పాటు వారి ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల నిబంధనలకు లోబడి పూర్తి స్థాయిలో లెక్కింపు సజావుగా జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట స్థానిక ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో కాంగ్రెస్ ప్రభంజనం

## మూడు పురపాలక సంఘాల్లో హస్తం జోరు

## జీఎంఆర్ పనితనానికి పట్టం కట్టిన ప్రజలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని మూడు పురపాలక సంఘాల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. శాసనసభ్యుడు జీ మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పనితనానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పురపాలక ఎన్నికల్లో ఆయనకు బాసటగా నిలిచారు.

నియోజకవర్గ పరిధిలో దేవరకద్ర, భూత్పూర్, కొత్తకోట పురపాలక సంఘాలు ఉన్నాయి. వీటికి జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం జరిగింది. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారు. దేవరకద్ర పురపాలక సంఘంలో మొత్తం పన్నెండు స్థానాలకు గాను కాంగ్రెస్ ఆరు స్థానాల్లో విజయం సాధించగా.. బీఆర్ఎస్ నాలుగు, బీజేపీ ఒకటి, కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. అదేవిధంగా భూత్పూర్ పురపాలక సంఘంలో మొత్తం పది స్థానాలకు గాను కాంగ్రెస్ ఏడు స్థానాలను దక్కించుకుంది. ఇక్కడ బీఆర్ఎస్ ఒకటి, బీజేపీ రెండు స్థానాలకే పరిమితమయ్యాయి. ఇక కొత్తకోట పురపాలక సంఘంలో మొత్తం పదిహేను స్థానాలకు గాను కాంగ్రెస్ అత్యధికంగా పది స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. బీఆర్ఎస్ మూడు, బీజేపీ ఒకటి, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో విజయం సాధించారు.

# దేవరకద్రలో ఫలించిన శాసనసభ్యుడి కృషి

- పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయకేతనం
- జీఎంఆర్ నిబద్ధతకే పట్టం కట్టిన ఓటర్లు

**దేవరకద్ర, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో జరిగిన పురపాలక ఎన్నికల్లో స్థానిక శాసనసభ్యుడు జీ. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) వ్యూహం ఫలించింది. న్యాయవాది వృత్తిలో ఉంటూనే రాజకీయాల వైపు అడుగులు వేసిన ఆయన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి సత్తా చాటారు. రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే పదవిని దక్కించుకున్న ఆయన అప్పటి నుంచి వరుస విజయాలతో దూసుకుపోతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇందుకు ఇటీవల ముగిసిన పురపాలక ఎన్నికల ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులతో జీఎంఆర్ కు ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గానికి నిధుల వరద పారుతోంది. కేవలం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన రాత్రిపగలు తేడా లేకుండా గత రెండేళ్లుగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రాంత అభివృద్ధికి భారీగా నిధులు తీసుకురావాలనే తపనతో ముందుకు సాగుతున్నారు. ఆశించిన విధంగానే నిధులు తీసుకురావడంలో ఆయన సఫలమయ్యారు.

శాసనసభ్యుడు జీఎంఆర్ సూచనలు, సలహాలతో పురపాలక ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించి తమ సత్తా చాటారు. నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర, కొత్తకోట, భూత్పూర్ పురపాలక సంఘాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన చేసిన అలుపెరగని కృషికి తగిన ప్రతిఫలం దక్కింది.

# గాయత్రి కళాశాలలో ముమ్మరంగా నైపుణ్య శిక్షణ

## రెండో రోజు తరగతుల్లో ఉద్యోగ సాధన మెళకువలపై దిశానిర్దేశం

## వృత్తిపరమైన విలువలు, ముఖాముఖి సన్నద్ధతపై అవగాహన




**పెద్దపల్లి, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా తరగతులు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మృదు నైపుణ్యాల శిక్షకురాలు భవాని విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, వృత్తిపరమైన విలువలు, ముఖాముఖికి సన్నద్ధమయ్యే విధానాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగ సమాచార వేదికలు, సామాజిక మాధ్యమాల ద్వారా అవకాశాలను గుర్తించి దరఖాస్తు చేసుకునే పద్ధతులను ఆమె వివరించారు. వృత్తిపరమైన విలువలలో భాగంగా ఉన్నతమైన ప్రవర్తన, సరైన శారీరక హావభావాలు, మర్యాదపూర్వక సంభాషణలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొలువులు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు బోధించారు. ఇందులో భాగంగా భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ముఖాముఖిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం, వ్యక్తిగత వివరాల పత్రం తయారీ, విద్యుత్ లేఖ పంపే విధానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన ఈ మూడు రోజుల తరగతులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు జే. రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

## సొంత స్థలంలో బోరు వేయించిన రాంపూర్ సర్పంచ్

## అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధే ధ్యేయం



**కొల్చారం, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

ప్రజల దాహార్తి తీర్చడమే తన ప్రథమ లక్ష్యమని రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ స్పష్టం చేశారు. కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామం నాలుగో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను ఆయన పరిష్కరించారు. స్థానికుల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న సొంత స్థలంలో బోరు వేయించి, మోటారును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన ధ్యేయమన్నారు. మరో పది రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవ పండుగ జరగనుందని ఆయన గుర్తుచేశారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య, గంగరాజు, మధు, మల్లేశం, రాములతో పాటు స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# టాటా ర్యాలీస్ నుంచి రైతులకు సరికొత్త వరం

## పంటల రక్షణ, అధిక దిగుబడి కోసం ఆధునిక ఉత్పత్తులు

## కొంపల్లిలో ఫిప్లామ్, అలస్టర్, కెంజన్ ఆవిష్కరణ




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని టాటా ర్యాలీస్ ఇండియా సంస్థ మూడు ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చింది. కొంపల్లిలోని మినర్వా హోటల్ లో శుక్రవారం ఫిప్లామ్, అలస్టర్, కెంజన్ పేర్లతో ఈ సరికొత్త ఉత్పత్తులను సంస్థ ప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించారు. పంటల రక్షణ, ఆరోగ్య వృద్ధి, అధిక దిగుబడి సాధించడమే లక్ష్యంగా ఈ ఉత్పత్తులను రూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి మార్కెటింగ్ అధిపతి వై. రవికృష్ణ మాట్లాడుతూ.. రైతులే దేశానికి వెన్నెముక అని కొనియాడారు. వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విశ్వసనీయ పరిష్కారాలు అందించడమే తమ సంస్థ ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. పత్తి, మిరప, టమాటా, ఉల్లి పంటలకు ఫిప్లామ్ ప్రభావవంతమైన క్రిమిసంహారకంగా పనిచేస్తుందని రవికృష్ణ వివరించారు. అలస్టర్ మందు పంట ఎదుగుదల, నాణ్యత పెంపునకు తోడ్పడుతుందని తెలిపారు. కెంజన్ వాడకం వల్ల వ్యవసాయంలో అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఈ మూడు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విక్రయదారుల వ్యవస్థ ద్వారా రైతులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అదృష్ట విజేతలకు బహుమతులుఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విభాగ, ప్రాంతీయ విక్రయ అధికారులు, హైదరాబాద్, వరంగల్, రాయలసీమ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది వ్యాపారులు (డీలర్లు) పాల్గొన్నారు. అనంతరం అదృష్ట లాటరీ తీసి విజేతలకు ఎల్ ఈ డీ టీవీ, మిక్సర్ గ్రైండర్, ప్రయాణ సంచులను బహుమతులుగా అందజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మున్సిపల్ ఎన్నికల్లో ట్రాన్స్‌జెండర్ సంచలన విజయం

**చిట్యాల ఒకటో వార్డులో నాగిళ్ల సుధాకర్ గెలుపు**

**సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన తీర్పు**

**సిద్దిపేట జిల్లా ట్రాన్స్‌జెండర్ సంఘం హర్షం**

**మనసులో మాట - సిద్దిపేట**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో సంచలనం నమోదైంది. ఇక్కడి ఒకటో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్ ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి కౌన్సిలర్ గా ఎన్నికవ్వడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విజయం సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని పలు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ చారిత్రాత్మక విజయంపై సిద్దిపేట జిల్లా ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సునీతతో పాటు చిన్నారి, కరిష్మా, అంకిత, మేఘన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థిని నమ్మి ఓటు వేయడం సమాజంలో మారుతున్న దృక్పథానికి స్పష్టమైన సంకేతమని వారు పేర్కొన్నారు. "ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం మా సమాజానికి గర్వకారణం. ఇది ట్రాన్స్‌జెండర్ సమూహానికి కొత్త ఉత్సాహాన్ని, నమ్మకాన్ని కలిగిస్తుంది. ప్రజాసేవలో ఎన్నికైన వారు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాము" అని వారు తెలిపారు. చిట్యాల తరహాలోనే సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కూడా ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని సునీత కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా గెలవడం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు సమాన హక్కుల సాధనకు మార్గం సుగమమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ సమాజంలో కొత్త ఆశలు నింపింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

**నారాయణరావుపేట కేంద్రంలో మౌలిక వసతుల ఏర్పాటు**

**ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి వెల్లడి**




**మనసులో మాట - సిద్దిపేట**

తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణరావుపేట మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి సూచించారు. శుక్రవారం నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణ పనులు పూర్తికావడంతో ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రోజువారీగా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. గర్భిణీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు సాధారణ ప్రసవాలు (నార్మల్ డెలివరీలు) జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతి మంగళవారం ఎన్‌సీడీ (అసంక్రమిత వ్యాధుల) క్లినిక్, బుధవారం, శనివారం టీకాల పంపిణీ (వాక్సినేషన్), శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రోజుకు సగటున 80 మంది వరకు ఓపీ సేవలు పొందుతున్నారని, నెలకు సుమారు 400 మందికి రక్త నమూనాలు సేకరించి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని బాపురెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగరం ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి 3వ వార్డులో బీజేపీ విజయ దుందుభి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**



సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయ ఘంటిక మోగించింది. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో బీజేపీ అభ్యర్థి జగన్ తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి కుమార్‌పై 446 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ అఖండ విజయం ఖరారు కావడంతో జగన్ అభిమానులు, బీజేపీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. నినాదాలతో లెక్కింపు కేంద్రం పరిసరాలను హోరెత్తించారు. తమ అభ్యర్థి గెలుపు ధీమాను నిజం చేస్తూ భారీ మెజార్టీ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని మిగిలిన వార్డుల ఫలితాలు కూడా ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. ప్రతి రౌండులోనూ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ కనిపిస్తుండటంతో పట్టణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అన్ని వార్డుల ఫలితాలు వెలువడ్డాక మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.







# హుస్నాబాద్ పురపాలకలో కాంగ్రెస్ జైత్రయాత్ర

- ఇరవై వార్డులకు గాను పదహారు చోట్ల హస్తం హవా
- మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ఘన విజయం
- సంక్షేమ పథకాలే గెలుపుకు ప్రాతిపదిక అన్న నేతలు

**మనసులో మాట - సిద్దిపేట**

హుస్నాబాద్ పట్టణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 20 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 16 స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం సాధించింది. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు.

## సంక్షేమ పథకాలకు పట్టం

మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయని నాయకులు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పింఛన్ల పెంపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని వారు తెలిపారు. ఇతర ప్రభుత్వాల్లో లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు.

## వార్డుల్లో విజేతలు వీరే..

హుస్నాబాద్ మున్సిపాలిటీ 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వైద్యం కిరణ్ విజయం సాధించగా.. 19వ వార్డు నుంచి బత్తుల స్వరూప రవీందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగింది.

## ప్రజలకు కృతజ్ఞతలు

ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. వార్డుల్లో ఉన్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విజయం ప్రజల విశ్వాసానికి ప్రతీక అని, అభివృద్ధి దిశగా హుస్నాబాద్ పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# మంచి ఆరోగ్యమే అసలైన విజయం

- శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలే మార్గం
- చదువు జ్ఞానం కోసం.. కేవలం అర్హత కోసం కాదు
- ఆన్ లైన్ ఆటలకు దూరంగా ఉండాలని హరీష్ రావు పిలుపు



**మనసులో మాట - సిద్దిపేట**

మారుతున్న జీవనశైలి వల్ల చిన్న వయస్సులోనే అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో ట్రెస్మా ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మంచి ఆరోగ్యమే నేటి విజయానికి, అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. ప్రస్తుతం మన జీవన విధానంలో చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల చిన్న వయస్సులోనే అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, మన ఆరోగ్యం గురించి మనకే అవగాహన లేకుండా పోతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో శారీరక, మానసిక ప్రశాంతత చాలా అవసరమని, అందుకు క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. చదువు కేవలం ఒక అర్హత (క్వాలిఫికేషన్) కోసం మాత్రమే కాదని, జ్ఞానం పెంపొందించుకోవడానికి ఉపయోగపడాలని హరీష్ రావు అన్నారు. విద్యార్థులు తమ చదువుతోనే విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఆన్ లైన్ ఆటలకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి యాప్ లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చిన్ననాటి నుంచే వ్యాయామం, క్రీడలను దినచర్యలో భాగం చేసుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి నిదర్శనమని హరీష్ రావు తెలిపారు. ఉపాధ్యాయులు సైతం క్రీడల్లో పాల్గొంటూ విద్యార్థులను ప్రోత్సహించడం మంచి పరిణామమని కొనియాడారు.

# జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- నిబంధనల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియ నిర్వహణ
- కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ కుమార్ దీపక్
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో సజావుగా లెక్కింపు




**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (మనసులో మాట)**

మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించామని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో లెక్కింపు సజావుగా సాగిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని వివిధ కేంద్రాల్లో జరిగిన లెక్కింపును ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## కౌంటింగ్ కేంద్రాల సందర్శన

క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి కలెక్టర్ సందర్శించారు. అలాగే బెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కేంద్రాన్ని ఏసీపీ రవికుమార్, కమిషనర్ సంపత్ తో కలిసి, చెన్నూర్ అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని ఏసీపీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పకడ్బందీగా సిబ్బంది కేటాయింపు

ఓట్ల లెక్కింపు కోసం రాండమైజేషన్ పద్ధతి ద్వారా అదనపు సిబ్బందితో కలిపి పకడ్బందీగా నియామకాలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. లెక్కింపు విధుల్లో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కోసం 66 మంది సూపర్వైజర్లు, 132 మంది సహాయకులను కేటాయించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి 24 మంది సూపర్వైజర్లు, 48 మంది సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి 19 మంది సూపర్వైజర్లు, 37 మంది సహాయకులు విధుల్లో పాల్గొన్నారు. అలాగే చెన్నూరు మున్సిపాలిటీకి 10 మంది సూపర్వైజర్లు, 20 మంది సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 9 మంది సూపర్వైజర్లు, 18 మంది సహాయకులను కేటాయించి లెక్కింపు పూర్తి చేశారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారుల సమన్వయంతో లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

- పిల్లర్ కూల్చివేతపై మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ఆగ్రహం
- ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనకడుగు వేయబోమని స్పష్టీకరణ
- డీసీపీని కలిసిన కాలనీల సంఘాల ప్రతినిధులు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని శివం హిల్స్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని చట్టబద్ధంగా ఏర్పాటు చేస్తామని మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి స్పష్టం చేశారు. బొమ్మల గుడి రోడ్డు నుంచి కుంట్లూర్ ప్రధాన మార్గంలోని సుమారు 20 కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు కలిసి విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా స్వచ్ఛందంగా నిధులు సేకరించి నిర్మించిన పిల్లర్‌ను శుక్రవారం పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## చట్టపరంగానే ముందుకు..

ఘటనా స్థలానికి చేరుకున్న కొప్పుల నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరికీ ఇబ్బంది కలగకుండా, అన్ని అనుమతులు తీసుకుని విగ్రహాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ చట్టపరమైన మార్గంలోనే ముందుకు సాగుతామన్నారు. అనుమతి లేదనే నెపంతో భారీ బందోబస్తు మధ్య రాత్రికి రాత్రే నిర్మాణాలు తొలగించడం సరికాదని హయత్‌నగర్ పోలీసులను ప్రశ్నించారు.

## దురదృష్టకరమైన చర్య

బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని కాపాడిన మహానుభావుడి విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. వంద మందికి పైగా కాలనీ వాసులు ఒకే అభిప్రాయంతో ఉన్నప్పుడు, ఎవరో ఒకరి ఫిర్యాదు ఆధారంగా ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదన్నారు.

## కలెక్టర్ ను కలవాలని డీసీపీ సూచన

కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, జిల్లా అధ్యక్షులతో కలిసి డీసీపీ, ఏసీపీ, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై డీసీపీ స్పందిస్తూ.. జిల్లా కలెక్టర్ ను కలిసి చట్టబద్ధంగా అనుమతులు పొంది తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్ని కుట్రలు జరిగినా దృఢ సంకల్పంతో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని కాలనీ వాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్ళెం రవీందర్ రెడ్డి, ఎల్లప్ప, అనుప రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు యాస శ్యాంసుందర్ రెడ్డి, రమేష్, మాధవరెడ్డి, కడారి యాదగిరి, రవీందర్ రెడ్డి, కాలనీ వాసులు, వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి హృదయాలలో నవజీవన్ రెడ్డికి ప్రత్యేక స్థానం



- రాఘవేంద్ర కాలనీ అభివృద్ధికి చేసిన కృషి అమోఘం
- మాజీ కార్పొరేటర్ కు ఘన సన్మానం చేసిన కాలనీవాసులు

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

హయత్ నగర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీవాసులు తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో కాలనీ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కాలనీవాసులు కొనియాడారు. సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం వంటి పనులు చేపట్టి కాలనీ రూపురేఖలను పూర్తిగా మార్చారని ప్రశంసించారు.

## నిజమైన ప్రజా నాయకుడు

ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి, అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు న్యాయం చేశారని కాలనీ ప్రతినిధులు తెలిపారు. పార్టీలకు అతీతంగా శ్రమించే నిజమైన ప్రజా నాయకుడిగా నవజీవన్ రెడ్డి అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, మహిళలు, యువత కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ప్రజల ప్రేమాభిమానాలే నా బలం

ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ప్రేమాభిమానాలే తన బలమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జోగిపేట మున్సిపల్ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో క్లీన్ స్వీప్**

**మొత్తం 20 వార్డులకు గాను 16 చోట్ల హస్తం హవా**

**3 స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్.. ఖాతా తెరవని బీజేపీ**

**మంత్రి అభినందనల జల్లు.. సంబరాల్లో కార్యకర్తలు**



**అందోల్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మంత్రి సమర్థ నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషితో మున్సిపాలిటీని హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 20 వార్డుల్లో ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్ 16 చోట్ల భారీ మెజారిటీతో విజయం సాధించింది. బీఆర్ఎస్ కేవలం 3 వార్డులకే పరిమితం కాగా, ఒక చోట కాంగ్రెస్ రెబల్ (స్వతంత్ర అభ్యర్థి) గెలుపొందారు. బీజేపీ కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. ఈ అఖండ విజయం మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిదర్శనమని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. విజయం సాధించిన అభ్యర్థులను మంత్రి అభినందనలతో ముంచెత్తారు.

### వార్డుల వారీగా విజేతల వివరాలు

- 1వ వార్డు - గడ్డి అరుణ్ (కాంగ్రెస్)
- 2వ వార్డు - కొశికే రాజశేఖర్ (కాంగ్రెస్)
- 3వ వార్డు - మర్రి అరుణ కుమారి (కాంగ్రెస్)
- 4వ వార్డు - కల్పన హరికృష్ణ గౌడ్ (కాంగ్రెస్)
- 5వ వార్డు - కొత్తగొల్ల మాధవి (కాంగ్రెస్)
- 6వ వార్డు - రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ (కాంగ్రెస్)
- 7వ వార్డు - తోట్ల రామకృష్ణ (కాంగ్రెస్)
- 8వ వార్డు - రత్నం గౌడ్ (బీఆర్ఎస్)
- 9వ వార్డు- శోభ నారాయణ గౌడ్ (బీఆర్ఎస్)
- 10వ వార్డు - పట్లోల్ల రేఖ ప్రవీణ్ కుమార్ (కాంగ్రెస్)
- 11వ వార్డు - గూడెం కల్పన నాగరాజు (కాంగ్రెస్)
- 12వ వార్డు - కొరబోయిన సరస్వతి (కాంగ్రెస్)
- 13వ వార్డు - పటూరి శివశేఖర్ (బీఆర్ఎస్)
- 14వ వార్డు - పైతరగారి ఉర్మిల (స్వతంత్రురాలు - రింగు గుర్తు)
- 15వ వార్డు - చిట్టి బాబు (కాంగ్రెస్)
- 16వ వార్డు- పట్లోల్ల శ్రీనివాస్ (కాంగ్రెస్)
- 17వ వార్డు - నేనావత్ మేఘరాణి (కాంగ్రెస్)
- 18వ వార్డు - బేకరీ శశిరేఖ అనిల్ కుమార్ (కాంగ్రెస్)
- 19వ వార్డు - అల్లే మంజుల శ్రీకాంత్ (కాంగ్రెస్)
- 20వ వార్డు - కృష్ణారెడ్డి (కాంగ్రెస్)

# గ్రామ గ్రామాన గ్రంథాలయాలు

**నేడు నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో సదస్సు**

**విజయవంతం చేయాలని తెలంగాణ గ్రంథాలయ సంఘం పిలుపు**





**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాల, తెలంగాణ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. "తెలంగాణ గ్రామ గ్రామాన గ్రంథాలయాలు – మేధావులు, రచయితలు, కళాకారుల పాత్ర" అనే అంశంపై మహిళా డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు తెలంగాణ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణరావు, కార్యదర్శి చొగోని రవికుమార్ గౌడ్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఈ సదస్సుకు గ్రంథాలయ అధికారులు, విద్యార్థులు, గ్రంథాలయ అభిమానులు, కళాకారులు, రచయితలు, విద్యావేత్తలు, తెలంగాణ గ్రంథాలయ సంఘం సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. అందరూ విచ్చేసి ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బిచ్కుంద మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**పన్నెండు వార్డులకు గాను పది స్థానాలు కైవసం**

**రెండు చోట్లకే పరిమితమైన బీఆర్ఎస్**

**ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వ్యూహం పలించిన వేళ..**

**విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ అభ్యర్థులు**



**జుక్కల్, ఫిబ్రవరి 13 (మనసులో మాట):**

బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో కైవసం చేసుకుంది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ తన హవా చాటుకుంది. మొత్తం 12 వార్డులకు గాను 10 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించగా.. బీఆర్ఎస్ కేవలం 2 వార్డులకే పరిమితమైంది. ఈ విజయం జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలాన్ని మరోసారి నిరూపించింది.

## ఎమ్మెల్యే శ్రమకు దక్కిన ఫలితం

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరించడంతో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఏర్పడింది. బిచ్కుంద ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ తిరుగులేని స్థానాన్ని సంపాదించుకుంది.

### వార్డుల వారీగా విజేతల వివరాలు

- 1వ వార్డు - గోనె హన్మవ్వ (కాంగ్రెస్)
- 2వ వార్డు - చిన్న మారుతి పటేల్ (కాంగ్రెస్)
- 3వ వార్డు - దర్పల్ కార్తిక సంతోష్ (కాంగ్రెస్)
- 4వ వార్డు - బీఆర్ఎస్ అభ్యర్థి విజయం
- 5వ వార్డు - శ్యామల గంగాధర్ (బీఆర్ఎస్)
- 6వ వార్డు - నౌష నాయక్ (కాంగ్రెస్)
- 7వ వార్డు - ముజాహిద్ (కాంగ్రెస్)
- 8వ వార్డు - సందాని (కాంగ్రెస్)
- 9వ వార్డు - దర్పల్ గంగాధర్ (కాంగ్రెస్)
- 10వ వార్డు - మఠం మానస (కాంగ్రెస్)
- 11వ వార్డు - భాగ్యలక్ష్మి ప్రేమ్ సెట్ (కాంగ్రెస్)
- 12వ వార్డు - సీమ రమేష్ శెట్కార్ (కాంగ్రెస్)





మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




"భారతదేశం ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు. ఇక్కడి దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావు, అవి మన సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానానికి ప్రతీకలు. అయితే, నేటి కాలంలో దేవాలయాల నిర్వహణ తీరు మారుతోంది. భక్తి కంటే వ్యాపార దృక్పథం పెరిగిపోతుండటం వల్ల సామాన్య భక్తులు తమ ఇష్ట దైవాన్ని దర్శించుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నేడు ఏ ప్రముఖ దేవాలయానికి వెళ్లినా అడుగుడుగునా డబ్బుతోనే పని ఉంటోంది. దర్శనానికి ప్రత్యేక టిక్కెట్లు, వాహనాల పార్కింగ్‌కు రుసుము, కొబ్బరికాయ కొట్టాలన్నా, అర్చన చేయాలన్నా, అభిషేకం జరిపించాలన్నా ప్రతిదానికీ ఒక ధర నిర్ణయించబడింది. ధనవంతులు డబ్బు చెల్లించి త్వరగా దర్శనం చేసుకుంటుంటే, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే సామాన్యుడికి కనీస సౌకర్యాలు కూడా కరువవుతున్నాయి. దేవుడి సన్నిధిలో అందరూ సమానమే అన్న సూత్రం ఇక్కడ మరుగున పడిపోతోంది. సామాన్యులు, పేదలు తమ సొంత మతంలోని ఇష్ట దైవాన్ని దర్శించుకోవడానికి డబ్బు లేక ఇబ్బంది పడితే, వారు మానసిక వేదనకు గురవుతారు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని ఇతర మతాల వారు ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంది. ఇది హిందూ సమాజానికే కాకుండా, దేశ సమగ్రతకు కూడా ప్రమాదకరం. మన సంస్కృతిని కాపాడుకోవాలంటే, పేదవాడిని దేవుడికి దూరం చేయకూడదు. దేవుడు అందరివాడు. భక్తికి పేద, ధనిక అనే తేడా ఉండకూడదు. దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా కాకుండా, ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లాలి. రాజకీయ ప్రమేయం లేని, పారదర్శకమైన నిర్వహణ ద్వారానే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలము. సామాన్యుడికి దైవ దర్శనం భారం కానప్పుడే "సర్వేజనా సుఖినోభవంతు" అనే ఆశయం నెరవేరుతుంది."

# సనాతన ధర్మ పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి

## మన ధర్మాన్ని మనం కాపాడుకోకపోతే ఇతరులు మనల్ని శాసించే పరిస్థితి వస్తుంది

- దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా కాకుండా, ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లాలి
- సామాన్యుడికి దైవ దర్శనం భారమవ్వకూడదు
- పవిత్రమైన ప్రసాదాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరం
- దేవాలయాలకు రాజకీయ విముక్తి కల్పించాలని హిందూ సమాజం డిమాండు చేస్తుంది
- ఇకనైనా పాలకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలి

### ఆలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేయాలి

దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ సనాతన ధర్మ రక్షణకు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ ఇటీవల స్పందిస్తూ.. సనాతన ధర్మాన్ని గౌరవించడం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమని, ఆలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేయాలనే ప్రతిపాదనను సమర్థించారు. ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రత్యర్థులపై కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన చట్టం తీసుకురావాలని, దేవాలయాలకు రాజకీయాల నుండి విముక్తి కల్పించాలని, ఆ దిశగా ప్రస్తుత పాలకులు కృషి చేయాలని హిందూ బంధువులు కోరుతున్నారు.

"స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" ఉ భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పిన ఈ సూత్రం నేడు హిందూ సమాజంలో చర్చనీయాంశంగా మారింది. మన ధర్మాన్ని, సంస్కృతిని మనం కాపాడుకోకపోతే ఇతరులు మనల్ని శాసించే పరిస్థితి వస్తుందని, ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు దానికి అద్దం పడుతున్నాయని వేద పండితులు, ధర్మ శ్రేయోభిలాషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వెలుగుచూసిన శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సనాతన ధర్మ పరిరక్షణపై కొత్త చర్చకు దారితీసింది. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే, నిజమైన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించినప్పుడే ప్రజల్లో నమ్మకం కలుగుతుంది. పవిత్రమైన ప్రసాదాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరం. రాజకీయనాయకులు తమ స్వార్థం కోసం దేవుడిని, ప్రసాదాన్ని వాడుకోవడం ఆగిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించి, హిందూ ధర్మం చిన్నబోకుండా కాపాడాల్సిన అవసరం ఉంది. ప్రకృతిని, చరాచర సృష్టిని దైవంగా భావించే ఈ ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మన సంస్కృతిని మనం గౌరవించుకోనప్పుడు ఇతరులు మనల్ని తక్కువ చేసి చూసే అవకాశం ఉంటుంది. సనాతన ధర్మం అనేది కేవలం ఒక మతం కాదు, అది ఒక జీవన విధానం. ప్రకృతిని, విశ్వాన్ని గౌరవించే ఈ ధర్మాన్ని పాటించడం ద్వారానే సమాజంలో క్రమశిక్షణ, నైతికత పెరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్, కేంద్రంలో నరేంద్ర మోదీ సనాతన ధర్మ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను ప్రజలు హర్షిస్తున్నారు. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' ఏర్పాటు దిశగా అడుగులు వేయాలని హిందూ సమాజం బలంగా కోరుకుంటుంది. మన ధర్మాన్ని మనం పాటిస్తూ, పటిష్టపరుచుకున్నప్పుడే పరధర్మాల నుండి లేదా విద్వేష శక్తుల నుండి ముప్పు ఉండదు. నిజమైన ధర్మ పరిరక్షణ అంటే కేవలం మాటల్లో కాకుండా, దేవాలయాలను రాజకీయాల నుండి విముక్తి చేసి, వాటి పవిత్రతను కాపాడటంలోనే ఉంది. ఆ దిశగా ప్రస్తుత పాలకులు కృషి చేయాలని హిందూ బంధువులు కోరుతున్నారు.

### రాజకీయ కబంధహస్తాల్లో దేవాలయాలు

గత ఏడు దశాబ్దాలుగా హిందూ దేవాలయాలు ప్రభుత్వాల నియంత్రణలో ఉండటం వల్ల రాజకీయ ఆవాసాలుగా మారిపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పూర్వకాలంలో రాజులు ఆలయాలకు భూములు, నిధులు విరాళంగా ఇచ్చేవారని, కానీ నేటి పాలకులు ఆలయ ఆదాయంతో ప్రభుత్వాలను నడుపుతున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఈ దశలో దేవాలయాల ఆదాయాన్ని వాటి అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. హిందూ దేవాలయాలు ప్రభుత్వాల నియంత్రణలో ఉండటం, రాజకీయ నాయకులు పాలకమండలిలో సభ్యులుగా ఉండటం వల్ల ఆధ్యాత్మికత కంటే ఆదాయంపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని ఇతర అవసరాలకు మళ్లించడం, భక్తుల సౌకర్యాలను విస్మరించడం వంటివి జరుగుతున్నాయి. రాజకీయ జోక్యం వల్ల దేవాలయాల పవిత్రత దెబ్బతినడమే కాకుండా, అవి కేవలం ఆదాయ వనరులుగా మారిపోతున్నాయి.

### అఖండ-2 డైలాగ్.. నేటి వాస్తవం

ఇటీవల విడుదలైన 'అఖండ-2' చిత్రంలోని డైలాగులు ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. "బొట్టు పెట్టుకోవడం, ఆలయాలకు వెళ్ళడం, ప్రసాదం ఆరగించడం నామోషీగా భావించడం వల్లే ప్రసాదాలు విషాదాలుగా మారుతున్నాయి.. దేవుడిని ఆదాయ మార్గంగా మారుస్తున్నారు" అన్న మాటలు ప్రతి హిందువును ఆలోచింపజేస్తున్నాయి. మన ధర్మాన్ని మనం సక్రమంగా ఆచరించకుండా ఇతరులను నిందించడం వల్ల ప్రయోజనం లేదని, మనల్ని మనం పటిష్టపరుచుకోవడమే ఏకైక మార్గమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏకైక పరిష్కారం?

రాజకీయ నాయకులకు ఆవాస కేంద్రాలుగా ఆలయాలు, లడ్డూ కల్తీ వంటి అపవిత్ర పనులు పునరావృతం కాకుండా ఉండాలంటే 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' ఏర్పాటు చేయడం, దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడం అత్యవసరమని హిందూ ధర్మ సమ్మేళన సదస్సులో ఇటీవల వేద పండితులు తీర్మానించారు. దేవాలయాల నిర్వహణ రాజకీయ నాయకుల చేతుల్లో కాకుండా, పండితులు, ధర్మ శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో జరగాలని హైందవులు డిమాండ్ చేస్తున్నారు.

### ధర్మ పరిరక్షకుల చేతుల్లోనే ఆలయాలు

హిందూ ధర్మం వర్ధిల్లాలంటే దేవాలయాల నిర్వహణ రాజకీయ నాయకుల చేతుల్లో కాకుండా, వేద పండితులు, పీఠాధిపతులు మరియు హిందూ ధర్మ పరిరక్షకుల ఆధ్వర్యంలో ఉండాలి. అప్పుడే ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. ప్రతి భక్తుడికి ఉచితంగా, గౌరవప్రదంగా దైవ దర్శనం చేసుకునే హక్కు ఉండాలి. దేవాలయాల ఆదాయాన్ని పేదలకు విద్య, వైద్యం, ధర్మ ప్రచారం కోసం వినియోగించాలి.



మేడవరపు రంగనాయకులు
వ్యవస్థాపక అధ్యక్షుడు
తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం
7036602022, 9866444489





## వింటర్ ఒలింపిక్స్ విలేజ్‌లో కండోమ్స్ కొరత..

**మూడు రోజుల్లో 10,000 ప్యాకెట్ల కండోమ్స్ ఖతం**

మిలాన్–కోర్టినా వేదికగా వింటర్ ఒలింపిక్స్ 2026 జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ క్రీడలు జరుగుతున్న అథ్లెటిక్స్ గ్రామంలో ప్రస్తుతం కండోమ్‌లకు కొరత ఏర్పడింది. క్రీడా గ్రామంలో అందించే ఉచిత కండోమ్స్ స్టాక్ అయిపోవడంతో నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. క్రీడాకారులు, ప్రేక్షకులు, సిబ్బందికి కలిపి 10,000 కండోమ్స్ ప్యాకెట్లు ఉచితంగా అందజేయగా.. అవి మూడు రోజుల్లోనే అయిపోయాయి. 2,900 మంది అథ్లెట్ల కోసం వీటిని నిర్వాహకులు అందించారు. అయితే, ఇప్పుడీ స్టాక్ అయిపోవడంతో మళ్లీ కొత్త స్టాక్ తెప్పించేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. 10,000 ప్యాకెట్లు ఇంత త్వరగా అయిపోతాయని నిర్వాహకులు అంచనావేయలేదు. దీంతో కొత్త స్టాక్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, అవి ఎప్పటిలోగా అందుబాటులోకి వస్తాయో చెప్పలేకపోతున్నారు. మిగిలిన క్రీడలు పూర్తయ్యే వరకు అథ్లెట్స్‌కు కండోమ్స్ అందుబాటులో ఉంచుతామని గేమ్స్ నిర్వాహకులు చెప్పారు. గతం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం ఉచిత కండోమ్స్‌ను ఒలింపిక్స్‌లో క్రీడాకారులకు నిర్వాహకులు అందిస్తారు. సాధారణంగా క్రీడాకారులు ఇలాంటి అంతర్జాతీయ ఈవెంట్లలో దగ్గరగా కలిసే ఉంటారు. రోజుల తరబడి, వారాల తరబడి కలిసే ఉండాల్సి ఉంటుంది. దీంతో లైంగిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు నిర్వాహకులు వీటిని ఉచితంగా అందిస్తారు. 2024లో జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్‌లో 2,00,000 మేల్ కండోమ్స్, 20,000 ఫిమేల్ కండోమ్స్‌ను నిర్వాహకులు అందించారు. ఈ ఒలింపిక్స్ క్రీడల్లో 10,500 మంది ప్లేయర్స్ పాల్గొన్నారు. అయితే, 2021 కోవిడ్ సందర్భంలో జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో మాత్రం కోవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని, క్రీడాకారులు కలిసి ఉండటంపై పలు ఆంక్షలు విధించారు.

# తిప్పేసిన హర్మీత్..

**నెదర్లాండ్స్‌ను మట్టికరిపించిన యూఎస్ఏ!**




టీ20 ప్రపంచకప్‌లో అమెరికా తొలి విజయంతో మురిసింది. ఆరంభ పోరులో భారత జట్టుకు గట్టి పోటీనిచ్చిన అమెరికా రెండో మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌కు చుక్కలు చూపించింది. సాయితేజ ముక్కమల్లి(79), శుభం రంజనే(48 నాటౌట్)ల విధ్వంసానికి హర్మీత్ సింగ్(4-21) స్పిన్ మ్యాజిక్ తోడవ్వగా 93 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. షాండ్లీ వాన్ (3-21) సైతం చెలరేగగా 130 పరుగులకే కుప్పకూలింది. అంతర్జాతీయ క్రికెట్‌లో డచ్ జట్టుపై యూఎస్ఏకు ఇదే మొదటి విజయం కావడం విశేషం. నిరుడు స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో సూపర్ 8 చేరిన యూఎస్ఏ పదో సీజన్‌లో బోణీ కొట్టింది. చిదంబరం స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో నెదర్లాండ్స్‌కు చెక్ పెట్టిన అమెరికా పాయింట్ల ఖాతా తెరిచింది. మొదట సాయితేజ ముక్కమల్లి(79), శుభం రంజనే(48 నాటౌట్) మెరుపులతో కొండంత స్కోర్ కొట్టిన అమెరికా.. అనంతరం హర్మీత్ సింగ్(4-21) స్పిన్ ఉచ్చులో విలవిలలాడింది. ఏ ఒక్కరూ క్రీజులో నిలువకపోవడంతో 130కే ఆలౌటైంది.

**ఇలా వచ్చి అలా..**

భారీ ఛేదనలో నెదర్లాండ్స్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ మైఖేల్ లెవిట్(3)ను మొదటి ఓవర్లోనే నోస్తుష్ బౌల్డ్ చేసి షాకిచ్చాడు. అనంతరం మ్యాక్స్ ఓ డౌడ్(13), బాస్ డీ లీడే(23)లు కాసేపు నిలబడినా.. వీరిద్దరిని హర్మీత్ సింగ్(4-21) పెవిలియన్ చేర్చి డచ్ జట్టును కష్టాల్లోకి నెట్టాడు. కాసేపటికే స్కాట్ ఎడ్వర్డ్స్(20)ను సైతం బౌల్డ్ చేసిన హర్మీత్ డచ్‌ను ఓటమి అంచును నిలబెట్టాడు. వెుుప్సాన్(2-19) సైతం రెండు వికెట్లతో చెలరేగగా నెదర్లాండ్స్ 130కే ఆలౌటై.. యూఎస్ఏ చేతిలో వెుుదటిసారి పరాజయం పాలైంది.






# ఉత్కంఠ పోరులో యూఏఈ విజయం

**కెనడాకు రెండో ఓటమి**

టీ20 ప్రపంచకప్‌లో యూఏఈ బోణీ కొట్టింది. ఢిల్లీలో నువ్వానేనా అన్నటు సాగిన ఉత్కంఠ పోరులో కెనడాపై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట జునైద్ సిద్ధిఖీ(5-35) వికెట్ల వేటతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా.. ఓపెనర్ ఆర్యన్ష్ శర్మ(74 నాటౌట్), సొహైబ్ ఖాన్(51)లు అర్ధ శతకంతో జట్టును గెలిపించారు. ఆఖరి ఓవర్లో సొహైబ్ ఔటైనా.. అర్ఫాన్ సింగిల్ తీయడంతో యూఏఈ డగౌట్‌లో సంబురాలు మొదలయ్యాయి. వరుసగా రెండో ఓటమితో కెనడా సూపర్-8 అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది. గ్రూప్ డీలోని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కొద్దిలో ఓటమి తప్పించుకుంది. తొలి పోరులో న్యూజిలాండ్ చేతిలో చిత్తు చిత్తుగా ఓడిన అరబ్ జట్టు.. రెండో మ్యాచ్‌లోనూ అతికష్టమ్మీద గట్టెక్కింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జునైద్ సిద్ధిఖీ(5-35) పంజా విసరగా కెనడాను 150కే కట్టడి చేసిన యూఏఈ.. ఛేదనలో మాత్రం తడబడింది. ఒకదశలో నాలుగు ప్రధాన వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. మరో వికెట్ పడి ఉంటే ఆ జట్టు ఓటమి ఖాయమయ్యేది. కానీ, ఓపెనర్ ఆర్యన్ష్ శర్మ(74 నాటౌట్), సొహైబ్ ఖాన్(51)లు పట్టుదలతో నిలబడి గెలుపునందించారు.

**66కే నాలుగు వికెట్లు**

కెనడా నిర్దేశించిన 151 పరుగుల ఛేదనలో సహచరులు వెనుదిరిగినా ఓపెనర్ ఆర్యన్ష్ శర్మ(74 నాటౌట్) క్రీజునంటుకుపోయాడు. కానీ, సాద్ బిన్ జఫర్(3-14) చెలరేగంతో 66కే నాలుగు వికెట్లు కోల్పోయింది యూఏఈ. ఆ దశలో మరో వికెట్ పడి ఉంటే మ్యాచ్ చేజారేది. అయితే.. సొహైబ్ ఖాన్(51)తో కలిసి ఆర్యన్ష్ ఇన్నింగ్స్ నిర్మించాడు. ప్రత్యర్థి బౌలర్లను విసిగిస్తూ.. బౌండరీలతో స్కోర్‌బోర్డును నడిపించారిద్దరూ. ఐదో వికెట్‌కు ఆఖరి ఓవర్లో సొహైబ్ ఔట్ కావడంతో ఉత్కంఠ నెలకొంది. మూడు బంతుల్లో ఒక పరుగు అవసరమవ్వగా.. అర్ఫాన్ సింగిల్ తీసి గెలిపించాడు. ఐదు వికెట్ల తేడాతో నెగ్గిన యూఏఈ పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. కెరీర్ బెస్ట్ ప్రదర్శనతో జట్టు విజయంలో భాగమైన జునైద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.






# జడేజాకు చుక్కెదురు

**రాజస్థాన్ రాయల్స్ సారథిగా ఆటిట్యూడ్ స్టార్..!**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్(=ఖయిఖర్ష్టుఖఅ =శీఖశ్రీం) కొత్త కెప్టెన్ ఎవరు? అనే ప్రశ్నకు తెరపడింది. సుదీర్ఘ కాలం జట్టుతో కొనసాగుతున్న రియాన్ పరాగ్(=అఖఅ్రాఖతీఖస్త్ర)కే పగ్గాలు అప్పగించింది యాజమాన్యం. దాంతో, పంతొమ్మిదో సీజన్ వేలానికి ముందు ట్రేడ్ పద్ధతిలో సొంత గూటికి చేరిన రవీంద్ర జడేజా (=ఖజఅఅనతీఖ జీఖనవయిఖ) ఐపీఎల్ కెప్టెన్సీ కల చెదిరింది. నిరుడు సంజూ శాంసన్ గైర్హాజరీలో గులాబీ టీమ్‌ను నడిపించిన అతడికే యాజమాన్యం జై కొట్టిందని సమాచారం. ఈ విషయాన్ని శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది రాజస్థాన్ ఫ్రాంచైజీ. పద్దెనిమిదో సీజన్ అనంతరం రాజస్థాన్ జట్టుకు సంజూ శాంసన్(ౕఖఅయిబ ౕఖఎంశీఅ) గుడ్ బై చెప్పడంతో తదుపరి సారథి? అనే చర్చ మొదలైంది. ట్రేడ్ పద్ధతిలో జట్టులోకి వచ్చిన రవీంద్ర జడేజాకు కెప్టెన్సీ ఇస్తారని.. రియాన్ పరాగ్, యశస్వీ జైస్వాల్, ధ్రువ్ జురెల్ కూడా రేసులో ఉన్నారని కథనాలు వచ్చాయి. కానీ, చివరకు జడ్డూను కూడా కాదని పరాగ్ నయా సారథిగా ఎంపికయ్యాడు. పంతొమ్మిదో సీజన్‌లో అతడి నాయకత్వంలోనే రాజస్థాన్ ఆడనుంది.

**వార్న్ కెప్టెన్సీలో**

ఇప్పటివరకూ రాజస్థాన్‌కు ఐదుగురు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఆరంభ సీజన్‌లో దివంగత షేన్ వార్న్ కెప్టెన్సీలో ఆడిన రాజస్థాన్ ట్రోఫీని కొల్లగొట్టింది. 2012, 13వ సీజన్‌లో రాహుల్ ద్రవిడ్. 2014-15లో స్టీవ్ స్మిత్ సారథిగా సేవలందించారు. 2018-19లో అజింక్య రహానే.. అనంతరం మళ్లీ 2019-20 సీజన్లలో స్మిత్ పగ్గాలు స్వీకరించారు. 2021లో రాజస్థాన్ సారథిగా సంజూ శాంసన్ ఎంపికయ్యాడు. శాంసన్ నాయకత్వంలో దుమ్మురేపిన రాజస్థాన్ ఫైనల్ ఆడింది. అయితే.. గత రెండు సీజన్లలో ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. పద్దెనిమిదో సీజన్‌లో సంజూ గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమవ్వగా.. రియాన్ పరాగ్ జట్టును అద్భుతంగా నడిపించాడు. పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ ఓపెనర్‌గా రికార్డు సెంచరీతో మెరవడం.. కెప్టెన్‌గా పరాగ్ రాణించడం శాంసన్కు ప్రతిబంధకంగా మారాయి. కొత్త జట్టుకు ఆడడమే మంచిదని భావించిన అతడు.. పంతొమ్మిదో సీజన్ వేలానికి ముందే ట్రేడ్ పద్ధతిన చెన్నైకి వెళ్లాడు. బదులుగా రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను తీసుకుంది రాజస్థాన్.



# ఆసీస్ కు షాకిచ్చిన జింబాబ్వే

**23 పరుగుల తేడాతో చారిత్రక విజయం**

**కొలంబో, ఫిబ్రవరి 13:** కొలంబో వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లో పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు జింబాబ్వే ఊహించని షాకిచ్చింది. శుక్రవారం జరిగిన పోరులో ఆసీస్ పై 23 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది.తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64) హాఫ్ సెంచరీతో రాణించగా.. మరుమాని (35), ర్యాన్ బర్ల్ (35) ఆకట్టుకున్నారు. అనంతరం 170 పరుగుల లక్ష్య ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. పవర్ ప్లేలోనే 29 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఆసీస్ ను మ్యాట్ రెన్ షా (65), గ్లెన్ మ్యాక్స్ వెల్ (31) ఆదుకునే ప్రయత్నం చేశారు. ఐదో వికెట్ కు 75 పరుగులు జోడించారు. అయితే జింబాబ్వే బౌలర్లు పుంజుకుని ఆఖర్లో వరుస వికెట్లు (చివరి ఆరు వికెట్లు 40 పరుగుల వ్యవధిలోనే) పడగొట్టి విజయాన్ని ఖరారు చేశారు. బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3 వికెట్లు పడగొట్టారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# ఓటీటీ కాదు.. వెండితెరపైనే..

## మార్చి 6న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' థియేట్రికల్ రిలీజ్



సీనియర్ నటుడు శివాజీ హీరోగా, స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో చిత్ర యూనిట్ కీలక నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి నేరుగా 'ఈటీవీ విన్' ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో మనసు మార్చుకుని థియేటర్లలో విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో అనూహ్య స్పందన లభించింది. శివాజీ మార్క్ కామెడీకి తోడు, సీనియర్ నటి లయ సుదీర్ఘ కాలం తర్వాత రీ-ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల నుంచి థియేట్రికల్ రిలీజ్ కావాలనే డిమాండ్ పెరిగింది. ఈ ఆసక్తిని గమనించిన చిత్ర బృందం, ఓటీటీ విడుదలను వాయిదా వేసి, మార్చి 6న భారీ ఎత్తున థియేటర్లలో వెండితెరపై ప్రదర్శించేందుకు సిద్ధమైంది. రిలీజ్ డేట్ మారుస్తూ శివాజీ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. "మీరు చూపించిన ప్రేమే మా నిర్ణయాన్ని మార్చింది.. వచ్చే నెల 6న థియేటర్లలో కలుద్దాం" అంటూ క్లారిటీ ఇచ్చారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. ఈ సినిమాకు రంజిన్ రాజ్ సంగీతాన్ని అందించగా, నటుడు-నిర్మాత బండ్ల గణేష్ ప్రత్యేకంగా రూపొందించిన 'పాయా పాయా' పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది సినిమాపై హైప్‌ను మరింత పెంచింది. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్లడించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.






# తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

## ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్

అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. హల్దీ వేడుకను మిస్ అయినప్పటికీ, త్వరలో జరగబోయే గ్రాండ్ వెడ్డింగ్‌కు మాత్రం అల్లు అర్జున్ తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861